Coming to the 6-point formula which is something like the blind man and the elephant, nobody knows what it is exactly. Everybody is trying to give his own interpretation of it. Some elders are saying that residential qualification for employment will be one year and some others are saying that it will be 10 years. We do not know what exactly is going to be the basis for determining this new philosophy of "local candidates". Whatever it is, if we accept this theory, a resident of Mangalagiri will not get a job in Vijayawada and a man from Vizianagram cannot go to Srikakulam and instead of one, we shall be 22 States and with what moral justification and with what face can the educated men of the State can seek jobs elsewhere-e. g., Maharashtra, Calcutta or Delhi ? And why should the other States tolerate the influx of educated men from Andhra ? If one man from a particular district cannot seek employment in another discrict, that is a point to be seriously considered and day after tomorrow if all the Andhras working in Bombay are driven out of Bombay by Shiv Sena we will not be surprised. Practically this Bill is giving support to the Shiv Sena philosophy which it is dangerous, obnoxious and undesirable to put in through this legislation.

Next, this Administrative Tribunal is supposed to deal with cases of promotion and seniority. I do not know how cases of promotion can be reviewed now because already several committees have gone into this problem; there is a vexatious litigation and if this Administrative Tribunal is effectively to deal with all cases of promotion, I donot know if it is going to put the clock back and ultimately there won't be a remedy for the grievances.

Now the curtailment of the right to seek redress in the court, I feel, is an expression of want of confidence in the highest judicial body of our State, that is the High Court. I do not know how far the Parliament is justified in taking away that particular jurisdiction of the High Court and conferring this power on the Tribunal. Secondly Hyderabad city is becoming a sort of an independent zone according to this 6-point formula and the clarification. Previously we were complaining that we had no rights in Hyderabad and that we were being treated as second-class citizens. To-day both Andhras and Telangana people have become second-class citizens in Hyderabad; it has become the exclusive preserve and monopoly of Hyderabad is alone, i. e., those who have come from other States and those who do not speak Telugu-such people are going to have the exclusive monopoly of the employment potential in Hyderabad. What is it that we have achieved by this agitation and by this 6-point formula? We have deprived our Telangana brethren

from having free access to Hyderabad city while we too did not get it. That is the serious implication. This concept of local candidates applies not only to non-gazetted small jobs but to posts of Junior Engineers, Civil Assistant Surgeons and also Tahsildars. If Civil Assistant Surgeons should be recruited at the local level, for example a person from Chittoor shall not have the opportunity to come to Hyderabad where a lot of modern and sophisticated equipment is available in the hospitals because the existence of a "local candidate" will be confined to that particular local area. Some time back I was hearing that to obviate this difficulty some posts of Deputy Surgeons will be created. I expected this clarification on the 6-point formula, but unfortunately that is not available. So all these things are going to complicate matters, without providing solutions to the problems. I oppose this amending Bill with all the emphasis at my command and I also oppose the 6-point formula which is an immoral and hypocritical formula defeating the very purpose of the integrity of the State; this formula is a sort of self-glorification, politicking and political horse-riding. This is my honest opinion and this is not going to work and this will be got struck down.

శ్రీమతి టి. ఎన్. అనసూయమ్మ (తంబళ్ల పల్లి):—అధ్యక్షా, శ్రీ శ్రీకృష్ణ గారు, శ్రీ శ్రీరాములు గారు లేవదీసిన లీగల్ పాయింట్సుకు కాంగ్రెస్ బెంచీలలోని ఎడ్వకేటుమిత్రులు, ముఖ్యమంత్రి గారు సరైన జవాబులు యిస్తారని ఆశిస్తున్నాను. నేను ఎడ్వకేటును కాను కాబట్టి యీ ఆరు సూత్రాల పథకం మీద జనరల్‌గా రెండు విషయాలు చెబుతున్నాను. ఆంధ్ర దేశంలోని ఆబాల గోపాలం కూడా ఆనందంతో యీ ఆరు సూత్రాలను ఆమోదించారని నేను ధైర్యసాహసాలతో చెబుతున్నాను. అన్నపూర్ణ అయిన ఆంధ్ర ప్రాంతం, రత్న గర్భ అయిన రాయల సీమ, తేనెలొలికించే తెలంగాణం—యీ మూడు ప్రాంతాలనూ కలిపి ముచ్చటగా ముడివేసే మంగళసూత్రం యీ ఆరు సూత్రాలూను. యావద్భారత దేశంలోనూ ఆంధ్ర రాష్ట్రం అన్నిరంగాలలోనూ అభివృద్ధి సాధించి అగ్ర రాష్ట్రంగా రూపొందే పునాదికి యిది శంకుస్థాపనం. ఆంధ్రదేశంలో అన్నీ వున్నాకూడ అభివృద్ధి సున్నాగానే కనిపిస్తున్నది. అంగట్లో అన్నీవున్నా అల్లుని నోట్లో శనివున్నదన్నట్లు మనరాష్ట్రంలో అపారమైన ఖనిజసంపద, ఎంతగానో చెప్పుకోదగ్గ నీటివనరులు —మహానదులు కృష్ణాగోదావరి నదులు, పుష్కలంగా పాడి పంటలు అన్నీ వున్నాకూడా అభివృద్ధి మాత్రం సున్నాగానే ఉన్నది. ఆంధ్రరాష్ట్రం యింత అధోగతిలో వున్నదంటే అది దురదృష్టమే. దీనికితోడు 5సంవత్సరాలలో రెండు మహా విప్లవాలు రాహుకేతువుల వలెమన రాష్ట్రాన్ని పట్టుకు పీడించి అభివృద్ధికి మరింతగా కుంటుపరచాయి. కానీ మహాకవి శ్రీ శ్రీమాటల్లో పుడమి తల్లికి పురిటి నొప్పులు కొత్త సృష్టిని స్ఫురింపించాయి అన్నట్లుగా ఇప్పటితో పురిటి నొప్పుల బాధ అంతా మరచిపోయేటట్లు ఆరు సూత్రాలతో పాటు రాష్ట్రానికి నూతన నాయకత్వంకూడా లభించింది. నూతన నాయకత్వం నీతి నిజాయితీగల ప్రభుత్వాన్నందించి నభూతో నభవిష్యతి అన్నటుగా పరిపాలించి ఆంధ్రరాష్ట్రాన్ని అన్నిరంగాలలోనూ అగ్రరాష్ట్రంగా తీర్చిదిద్దుతారని నేమనందరి గట్టినమ్మకం. మన రాష్ట్ర అభివృద్ధి ద్వారానికి యీ ఆరు సూత్రాలూ పుష్పాలతోరణాలు. ఈ ఆరు సూత్రాలలో మొదటి సూత్రాన్ని అనుసరించి మూడు ప్రాంతాలకూ మూడు ప్లానింగు అండ్ డెవలప్‌మెంటుబోర్డుల నేర్పాటు చేసుకోవడం, ముగ్గురు చైర్మనులను

ఏర్పాటు చేసుకోవడం సంతోషమైన విషయం. కాని. దశరథ మహారాజుకు ముగ్గురు భార్యలున్నా కైకమ్మపైననే మక్కువ ఎక్కువ. ఆపక్షపాత వైఖరే రామరావణ యుద్ధానికి కారణమైంది. మన ముఖ్యమంత్రిగారు మూడు ప్రాంతాలను ఏపక్షపాతమూ లేకుండా సరిసమానంగా చూచుకొని తెలుగు మాట్లాడేవారందరి హృదయమందిరాలలో స్థిరనివాసం ఏర్పరచుకొంటారని ఆశిస్తున్నాను. రెండవ సూత్రం — సాగర మథనం తరువాత మనం సాధించిన అమృత కలశం మాదిరి కేంద్ర విశ్వ విద్యాలయం ఒకటి సాధించుకున్నాం. ఢిల్లీలో ఉండే కేంద్ర యూనివర్శిటీ జవహర్లాల నెహ్రూ యూనివర్సిటీ అని పేరు పెట్టినట్లే ఇక్కడ పెట్టబోయే యూనివర్శిటీకి మన ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ పేరు పెట్టాలని సూచిస్తున్నాను. హైదరాబాదులో అగ్రికల్చరు యూనివర్శిటీ ఉన్నా దానికి అనుబంధం కళాశాలలు బాపట్ల, తిరుపతిలో ఉన్నట్లే. ఆ విధంగానే సెంట్రల్ యూనివర్శిటీకి కూడా ఇక్కడ లేని ఫాకల్టీస్‌తో ఆంధ్ర ప్రాంతంలోను రాయలసీమ ప్రాంతంలోను సెంటర్సు ఓపెన్ చేసే అవకాశం ఉంటుందేమో ముఖ్య మంత్రి గారిని విద్యావేత్తలను పరిశీలించాలని కోరుతున్నాను. I hope, Sir, that this University becomes the topmost educational and cultural centre of International repute. సరస్వతీ దేవాలయంగా విజ్ఞాన దీపాన్ని వెలిగిస్తుందని ఆశిస్తున్నాను. మూడవ సూత్రం—లోకల్ అనే మాటతో చాలా భయాందోళనలకు దారి తీస్తున్నది. మిత్రులు చెప్పినట్లుగానే, లోకల్ అనేది 21 మండలాలుగా రాష్ట్రాన్ని విభజించడానికి దారి తీస్తుందేమోనని చాలా మేధావులయిన డా. చెన్నారెడ్డి వంటి వారు కూడా భయాందోళనలు వెలిబుచ్చారు. ఇటువంటి ఆందోళనలకు, అపోహలకు ఆస్కారం లేదని ప్రజా ప్రతినిధులమైన మనం ప్రజలకు నచ్చచెప్ప వలసిన అవసరం ఉంది. ఇన్‌ఫర్మేషన్ అండ్ పబ్లిసిటీ డిపార్టుమెంటుకు ఏ మంత్రి గారు పెత్తనం వహిస్తున్నారో తెలియదు కాని ఆ డిపార్టుమెంటు నిద్ర పోకుండా చురుగ్గా పని చేయవలసిన అవసరం ఈ సందర్భంలో ఎంతైనా ఉంది. లోకల్ చిత్తూరు వాడు విజయనగరంలో పని చేయడానికి లేదు, విజయనగరం వాడు గుంటూరులో పని చేయడానికి లేదు అనే పరిస్థితి రాకూడదు. ఇండియాలోనే కాకుండా ప్రపంచంలోని అన్ని దేశాలకు మన గ్రాడ్యుయేట్స్ వెళ్లి ఉద్యోగం చేసుకొడానికి అవకాశం ఉండాలి. అటువంటి దానికి ఈ లోకల్ అనేది అడ్డు రాకుండా అపోహలను తొలగించవలసిన అవసరం ఎంతైనా ప్రభుత్వం పైన ప్రజాప్రతినిధులపైన ఉందని మనవిచేస్తున్నాను. ఐదవ ప్రణాళిక కాపీ మాకు కూడ ఇచ్చారు. దానికి హెచ్చుగా నిధులు ఢిల్లీపోయి ముఖ్య మంత్రి గారు తెచ్చినందుకు సంతోషంగా ఉంది. ఈ ఆరు సూత్రాలను అమలుచేయడానికి ఎక్కువగా నిధులు ముఖ్యమంత్రిగారు తెస్తారని వాటిని బాగా నిష్పక్షపాత వైఖరితో అమలుచేస్తారని ఆశిస్తున్నాను. ఆంధ్రదేశం అభ్యుదయ శిఖరం అందుకోడానికి ఇవి ఆదర్శ సూత్రాలని నేను అనుకుంటున్నాను. ఇవి ఆంధ్రుల పాలిటి వారి భావిజీవితానికి ఆశాజ్యోతులుగా నేను భావిస్తున్నాను.

శ్రీమతి బి. కళావతి (మాడుగుల) :—అధ్యక్షా, ఈ ఆరు సూత్రాలపథకాన్ని నేను హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. ఇవి వెంటనే అమలుకావాలని కోరుతున్నాను.

ఇంటిగ్రేషన్ శాశ్వతం కావాలంటే ఇది సరైన పద్ధతిలో అనుకున్న విధంగా అమలుకావాలని మరొకసారి విన్నవిస్తున్నాను. ఈ సందర్భంలో ముఖ్యమంత్రి గారి కన్సిడరేషన్‌కు కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. ఈ ఆరు సూత్రాల పథకంలో భాగంగా కేంద్ర యూనివర్సిటీ హైదరాబాదులో రానున్నది. దీనికి లొకేషన్ హైదరాబాదునే ఎందుకు ఎంచుకున్నారో తెలియదు. ఈ సంస్థకు కొన్ని ఎఫిలియేటెడ్ కోర్సులు ఆంధ్రదేశమంతటా పెట్టాలని నేను కోరుకుంటున్నాను. ఢిల్లీ యూనివర్శిటి పద్ధతిని మనం ఫాలో అయినట్లయితే ఇది సాధ్యమవుతుందని నేను చెబుతున్నాను. అదేవిధంగా కొన్ని ఆఫీసులను ఇక్కడ నుంచి తీసి ఆంధ్రప్రదేశ్ అంతటా లొకేట్ చేసినట్లయితే బాగుంటుందని నేను ముఖ్యమంత్రి గారికి మనవిచేస్తున్నాను. ఈ సెంట్రల్ యూనివర్శిటీలోనికి పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులను మాత్రమే తీసుకున్నారు. గ్రాడ్యుయేట్స్‌కు ఎటువంటి అవకాశం లేదు. హైదరాబాదులో యూనివర్శిటీ పెడుతున్నప్పుడు ఆంధ్రులకు అనుకూలంగా ఉండేందుకు అక్కడ గ్రాడ్యుయేట్ కోర్సులు పెట్టాలని ఆ విషయం ముఖ్యమంత్రి గారు విడమరచి చెప్పాలని కోరుతున్నాను. అదేవిధంగా టెక్నికల్ అండ్ ప్రొఫెషనల్ కోర్సులకు ఇందులో ప్రొవిజన్ ఉన్నట్లులేదు. ఒక రిసెర్చి యూనివర్శిటీగానే కాకుండా ఈ కోర్సులను కూడా ఎఫిలియేట్ చేసి అక్కడక్కడ పెడితే బాగుంటుంది. ఈ యూనివర్శిటీకి ఎఫిలియేటెడ్ కోర్సులు ఆంధ్రప్రాంతంలో ఉండాలనేది ముఖ్యమైన అంశంగా మరొకసారి చెబుతున్నాను. ఉద్యోగ అవకాశాలు హెచ్చుచేయడం మన ప్రధాన సమస్య. ప్రభుత్వ ఉద్యోగాలకు ఎటువంటి అవకాశం లేదు. ప్రాంతీయుల ఎటువంటి హక్కులకు భంగం కలుగకుండా ఇక్కడ ప్రభుత్వ ఉద్యోగాలలో కాకుండా ప్రయివేటు, పబ్లిక్ సెక్టరు పరిశ్రమలకు ప్రాధాన్యం ఇచ్చి అక్కడ ఉద్యోగ అవకాశాలు పెరిగేట్లు చూడాలని కోరుతున్నాను. నిరుద్యోగం పోవాలంటే పరిశ్రమలు అభివృద్ధి కావాలి. పరిశ్రమలను ఒకే చోట లొకేట్ చేయకుండా వనరులను బట్టి అన్ని చోట్ల లొకేట్ చేస్తే బాగుంటుంది. అప్పుడే ఆరు సూత్రాల పథకం అమలు జరిపినట్లు అవుతుందని మనవిచేస్తున్నాను. అదే విధంగా శాసన సభా సమావేశం ఎప్పుడూ ఇక్కడనే కాకుండా, పూర్వం పెట్టుతున్న విధంగా సమ్మర్ సెషన్ విశాఖపట్టణంలో పెట్టినట్లయితే రెండు ప్రాంతాల ప్రజలు కలుసుకోడానికి అవకాశం ఉంటుందని దీనిని కూడా కన్సిడర్ చేయాలని కోరుతున్నాను. ఇప్పుడు అన్ని డైరక్టరేట్లు హైదరాబాదులో ఉన్నాయి. వనరులను బట్టి వీటిని వివిధ ప్రాంతాలలో పెడితే వివిధ ప్రాంతాల ప్రజలు వారి ఆలోచనా విధానం ఒకరికొకరు తెలుపుకున్నట్లు అవుతుందని మనవి చేస్తున్నాను. ఆరు సూత్రాలు పథకం అమలు కావాలని ఇంటిగ్రేషన్ శాశ్వతం కావాలని మనం ఈ రోజు అనుకుంటున్నప్పుడు ఇక మిగిలింది వెనుకబడిన వర్గాల అభివృద్ధి. వివిధ ప్రాంతాల మధ్య అసమానతలు తొలగించి సమానత్వం పెంపొందినప్పుడే మనం అనుకునే ఇంటిగ్రేషన్ కూడా శాశ్వతం అవుతుందని అనుకుంటున్నాను. అందుకు ముఖ్యమంత్రి గారు శాయశక్తులా పని చేయాలని మనం కూడా అందుకు మనస్ఫూర్తిగా వారితో సహకరించాలని కోరుతూ విరమిస్తున్నాను.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి:— సభ ముందున్న కార్యక్రమం మన ఎదుట ఎవరు పెట్టారో తెలియదు కాని ముఖ్యమంత్రి గారు పెట్టారో మరొకరు పెట్టారో తెలియదు కాని పేరు లేకుండా ఇక్కడకు వచ్చింది. ఇదివరలో అష్టసూత్ర పథకాలు పంచ సూత్ర పథకాలు వచ్చాయి. వాటికి పట్టిన గతే ఈ ఆరు సూత్రాల పథకాలకు కూడా పడుతుంది. గవర్నరు గారి ప్రసంగం సందర్భంలో ఈ ఆరు సూత్రాల పథకాన్ని ఇక్కడ నేను తగులబెట్టిన సంగతి అందరికి తెలిసినదే, ఇక్కడ ఏమని వ్రాసారంటే ఇక్కడ నాయకులతో అనేక సార్లు చర్చించామని వారిలో వారు కూడా చర్చించుకున్నారని ఉంది. ఎవరు ఎవరితో చర్చించారో మాకు తెలియదు. సెంట్రల్ లీడర్సుతో ఇక్కడ ఏ పార్టీ వారు మాట్లాడారో మాకు తెలియదు. ఈ రాజ్యం కాంగ్రెసు వాళ్ల అబ్బ సొమ్మా అని అడుగుతున్నాను. కాంగ్రెసు పార్లమెంటు మెంబర్లు, శాసన సభ్యులతో మాట్లాడితే మిగతా వారెవ్వరూ లేరా? వోట్లు కావాలంటే తెలంగాణా వారు కావాలా? కాంగ్రెసు వారు తమలో తాము మాట్లాడుకుంటే సరిపోయిందా అని అడుగుతున్నాను. ఆంధ్ర తెలంగాణా ప్రశ్న వచ్చినప్పుడు తెలంగాణా వారు ఎప్పుడూ ఆంధ్రతో కలియడానికి సిద్ధంగా లేరు. రాయలసీమ వారు కూడా కలియడానికి ఇష్టం లేకపోతే శ్రీ బాగ్ పాక్టు అని పెట్టి వారిని కలుపుకున్నారు ఇక్కడ కూడా ప్రజలకు కలియడానికి ఇష్టం లేకపోయినా వెంకటరంగా రెడ్డి గారు కొన్ని షరతుల పై కలుస్తామని ఒప్పుకున్నారు. వాటిని మేము కూడా ఒప్పుకుంటాము అన్న తరువాతనే ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడింది. నాయకుల మధ్య జరిగిన ఒప్పంధం పెద్ద మనుష్యుల ఒప్పందం ఐనది. ఆ విధంగా 13 సంవత్సరాలు నడచింది. మంత్రి పదవులు కావాలి అనుకున్న వారికి దొరికాయి. శాసన సభ్యులు కాదలచుకున్న వారు ఐనారు. వారు యిక్కడ డబ్బు సంపాదించుకున్నారు, బ్లాకుమార్కెట్టుకోసం పైరవి చేసుకున్నారు. మంత్రులు చాలా సుఖముగా ఉండిపోయినారు. తెలంగాణా వారి బాధలను మరచిపోయినారు. 13 సంవత్సరాలైన తరువాత యాజిటేషను లేవతీసినారంటే లీడర్సు లేవదీయలేదు. విద్యార్ధులు లేవదీసినారు, ఎంప్లాయీస్ లేవదీసినారు, క్లాస్ 4 ఎంప్లాయీస్ లేవదీసినారు. టీచర్సు లేవదీసినారు. వారంతా లేవదీసిన తరువాతనే యిక్కడ లీడర్సు దానిలో పూనుకున్నారు. కాంగ్రెసునుంచి కొంతమంది లీడర్సువచ్చి పవిత్రమైన మూవ్‌మెంటును స్టాబ్ చేసి బ్రిటే ఆరు సూత్రాలు, 7 సూత్రాలు, 8 సూత్రాలు అనుకుని వెళ్లిపోయినారు. సెంటరు కూడా ఫెయిల్ అయినది. చవాన్‌ను పంపించి స్పాట్ ఎంక్వయిరీ చేయమన్నారు. 69 లో ఒక నాడు ఇందిరా గాంధీ గారు ఏ రాత్రి వచ్చిందో వెళ్లిపోయింది. పుల్ ఫిల్ చేయలేకపోయింది. 1972 ఎలక్షన్సు మ్యానిఫెస్టోలో కూడా తెలంగాణా గురించి న్యాయం చేస్తామని ప్రామిస్ చేసి ఫెయిర్ డీల్ టు ది తెలంగాణా అని వరంగల్లులో ఇందిరాగాంధీగారు స్వయంగా తెలంగాణా ప్రజలకు చెప్పినటువంటిది ఎలక్షను కాగానే తెలంగాణాను మరచిపోయినారు. ఆంధ్రలో పెద్ద యాజిటేషను లేవదీసినారు, వెంగళరావుగారు ముఖ్యమంత్రి అయితే గొప్పగొప్ప మాటలు చెప్పినవారే అమాయకులైన బిడ్డల ప్రాణాలు తీయించిన వారే మినిష్టర్సు అయినారు. సెపరేటు ఆంధ్ర కావాలన్నవారు ఈ నాడు మినిస్టర్సు అయినారు. ఇదివరకు సెపరేటు తెలంగాణా కావాలసినివారు మినిష్టర్సు అయినట్లే సెపరేటు ఆంధ్ర కావాలని అనినవారు

మినిష్టర్సు అయినారు. సెపరేషను మంచిది. పంజాబు హర్యానా చిన్న స్టేట్సు అయిన తరువాత చాలా డెవలప్ అయినవి. సముద్రంలాంటి పెద్ద స్టేటుతో కలిసి ఉండడంవల్ల తెలంగాణా డెవలప్ కాదు. తెలంగాణా వెనకబడి ఉంది, మాకు సెపరేటు స్టేటు కావాలని మేము అంటున్నాం. సిక్సుపాయింటు ఫార్ములా మూలంగా తెలంగాణా రీజియనల్ కమిటీ ఖతం అయినది. ముల్కీ రూల్సు ఖతం అయినవి. తెలంగాణా వారి గతి ఏమయినది ? తెలంగాణావారు ఆర్ఫన్సు అయినారు. ఎవరికి చెప్పుకోవాలి ? ఏమి చెప్పుకోవాలి. రీజియనల్ కమిటీ ఉంటే ఎడ్యుకేషన్ సబ్ కమిటీ డెవలప్‌మెంట్ సబ్ కమిటీ అని ఉండడం . .

శ్రీమతి టి. యస్. అనసూయమ్మ :— అధ్యక్షా, తెలంగాణావారు ముఖ్యమంత్రిగా ఉండగా తెలంగాణా అర్ఫన్ అంటారేమిటి ?

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—ఆ విషయం నేను ఏమి చెప్పకపోవడమే మంచిది. అనవసరం.

మిస్టర్ స్పీకర్ :—ఎందుకులెండి.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—తెలంగాణా ఆర్ఫన్ అయిపోయింది. రేపు వచ్చే మునిసిపల్ ఎలక్షన్సులో కూడా నేను అనుకుంటాను ఎవరైతే యిక్కడ సెటిల్ డౌన్ అయిపోయినారో అటువంటి ఆంధ్రులు తెలంగాణా వారికి స్థానం లేకుండా మెజారిటీ సీట్సు వారికే వచ్చేట్లున్నది. అనసూయమ్మగారు సావధానంగా వినాలి. నేను కొన్ని పోస్టుల గురించి ఫిగర్సు చదివి వినిపిస్తాను. అది వింటే తెలంగాణా వారికి ఎంత అన్యాయం జరిగిందో తెలుస్తుంది. పి. డబ్లు. డి. ఆర్. అండ్. బి. చూద్దాం. I want to give figures department-wise. I am only requesting the Chief Minister to hear this.

శ్రీ జె. వెంగళరావు :—1969 నుంచి వింటూనే ఉన్నాము.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—1969 నుంచి చేసిన అన్యాయం చెబుతాను, లోకల్ అంటే ఎవరు ? ఈనాడు ఒక సమయంలో 9 మాసాలు గర్భిణీగా ఉండి యిక్కడ ప్రసవించినట్లయితే లోకల్.

శ్రీ జె. వెంగళరావు :—లోకల్ అని నిర్వచనం చేసేటప్పుడు వారు చెప్పిన మాట కూడా గుర్తుంచుకొని ఆలోచిస్తాం.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—లోకల్ ఎవరు ? జంటిల్‌మెన్ అగ్రిమెంటు ఏమయినది ? ప్రయిం మినిష్టరు ఇందిరాగాంధీగారు ప్రజలతో చెప్పిన మాటలు ప్రయిం మినిష్టరు మీ లీడరు దొంగమాటలు చెప్పినప్పుడు ప్రజలతో యిది చేస్తానని చెప్పి చేయకుండా ఉన్నప్పుడు మంత్రుల మాటలు ఏలానమ్ముతాం ? శాసనసభ్యులు చెప్పిన మాటలు ఎలా నమ్ముతాం ? మాకు నమ్మకం పోయింది.

శ్రీ జె. వెంగళరావు :—నమ్మకం లేనివారికి సుఖం లేదు. ఏమి చేస్తాం ?

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—బీయింగ్ ప్రయిం మినిష్టర్ ఆఫ్ ఇండియా అబద్ధం చెప్పినప్పుడు ఎట్లా నమ్మకం వస్తుంది ? నేను కొన్ని ఫిగర్సు చెబుతాను.

మా ఫిగర్సు తప్పు అంటే చెప్పండి. పి. డబుల్యూ. డి. ఆర్ అండ్ బి లో ఫిగర్సు చదువుతాను. అక్కడ చీఫ్ ఇంజనీర్సు మొత్తం పోస్టులు 2. అందులో ఆంధ్రులు 2, తెలంగాణా నిల్. సూపరింటెండింగ్ ఇంజనీర్సు టోటల్ 21, అందులో 20 మంది ఆంధ్రులు, తెలంగాణా వన్ ఓన్లీ. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్సు మొత్తం పోస్టులు 88. అందులో ఆంధ్రులు 78 తెలంగాణా 10. అసిస్టెంట్ ఇంజనీర్స్ మొత్తం పోస్టులు 358, అందులో ఆంధ్రులు 270, తెలంగాణావారు 88 మంది. అదే విధముగా పి. డబుల్యూ. డి. ఇరిగేషను డిపార్టుమెంటులో చీఫ్ ఇంజనీర్స్ మొత్తం పోస్టులు 5. అందులో ఆంధ్రులు 2, తెలంగాణావారు 3 మంది. సూపరింటెండింగ్ ఇంజనీర్సు మొత్తం 51 పోస్టులంటే అందులో ఆంధ్రులు 42 మంది. తెలంగాణా వారు 9 మంది. అసిస్టెంట్ ఇంజనీర్సు మొత్తం పోస్టులు 1250 ఉంటే దానిలో ఆంధ్రులు 860 మంది, తెలంగాణావారు 390 మంది, పంచాయత్ రాజ్ డిపార్టుమెంటులో చీఫ్ ఇంజనీరు వన్, ఆంధ్రులు లేరు, తెలంగాణా వన్, న్యాయం చెప్పడంలో నిజంగా దీనిలో పొరపాటు చెప్పింది కాదు, న్యాయం కావాలి. సూపరింటెండింగ్ ఇంజనీర్సు 5 మంది ఉంటే ఆంధ్రులు 5 మంది, తెలంగాణావారు నిల్. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్సు మొత్తం పోస్టులు 32 ఉంటే దానిలో ఆంధ్రులు 28 మంది, తెలంగాణావారు 4 మంది. అసిస్టెంట్ ఇంజనీర్సు మొత్తం పోస్టులు 168, అందులో ఆంధ్రులు 132 మంది, తెలంగాణావారు 36 మంది. ఇన్ఫర్మేషన్ అండ్ పబ్లిక్ రిలేషన్స్ అసిస్టెంట్ రేడియో ఇంజనీర్సు మొత్తం పోస్టులు 22, అందులో ఆంధ్రులు 22, తెలంగాణావారు నిల్. జూనియర్ రేడియో ఇంజనీర్సు మొత్తం పోస్టులు 28, అందులో ఆంధ్రులు 28, తెలంగాణావారు నిల్. సూపర్‌వైజర్సు మొత్తం పోస్టులు 115, అందులో 95 మంది, తెలంగాణావారు 20 మంది. ట్రాన్స్‌పోర్టు డెవలప్మెంటు క్రింద మొత్తం పోస్టులు 39 అందులో ఆంధ్రులు 35, తెలంగాణావారు 4 మంది. కో-ఆపరేటివ్ డిపార్టుమెంటు స్పెషల్ కేటగిరి డిప్యూటీ రిజిస్ట్రారు మొత్తం 32 పోస్టులుంటే అందులో ఆంధ్రులు 28 మంది తెలంగాణావారు 4 మంది. డిప్యూటీ రిజిస్ట్రార్సు మొత్తం పోస్టులు 230 మంది ఉంటే అందులో ఆంధ్రులు 195 మంది, తెలంగాణావారు 35 మంది. మెడికల్ అండ్ హెల్తు, సివిల్ సర్జన్స్ మొత్తం పోస్టులు 406 ఉంటే అందులో ఆంధ్రులు 326 మంది, తెలంగాణావారు 80 మంది....

మిస్టర్ స్పీకర్ :— ఆ ఫిగర్సు తెలుసును. ఇదివరకు చెప్పినవే.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :— ఆ ఫిగర్సు యిదివరకు చెప్పలేదు.

మిస్టర్ స్పీకర్ :— మీరింకా ఎంత సేపు మాట్లాడతారు ?

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :— ఇంకా 20 నిమిషాలైనా తీసుకుంటాను. ఫ్యాక్ట్సు అండ్ ఫిగర్సు చెబుతున్నాను. టైము పడుతుంది. కైండ్లీ గివ్ అస్ టైం, సర్.

శ్రీమతి టి. యన్. అనసూయమ్మ :— ఇందిరాగాంధీగారు చెప్పినవి దొంగ మాటలన్నారు. వారు యిప్పుడు చెప్పిన ఫిగర్సు దొంగ ఫిగర్సు అంటున్నాను.

Sri P. Janardhana Reddy :— These are the figures given by the Government. You cannot say they are false figures. Let the Chief Minister contradict this. We are ready to face.

శ్రీ జె. వెంగళరావు :— జనార్ధనరెడ్డిగారు కాంగ్రెసులో చేరబోతున్నారు. వారికి ఈ విషయం ఎందుకు ?

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :— వారు తెలంగాణా వారు ఉన్న ఫిగర్సు సపోర్టు చేశారు. అనసూయమ్మగారి అన్నమాటలను విత్‌డ్రా చేసుకోవాలి. తెలంగాణా ఎలక్షను మానిఫెస్టోలో ఇందిరాగాంధిగారు చెప్పినవి తెలియకుండా అంటే ఎట్లా ?

మిస్టర్ స్పీకర్ :— మీరు యింకొక 5 నిముషాలు తీసుకోండి.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :— మెడికల్ అండ్ హెల్తు చెప్పాను. హైకోర్టు ఆఫ్ ఆంధ్రప్రదేశ్. అడ్వొకేట్ జనరల్ మొత్తం పోస్టు ఒన్, ఆంధ్ర వన్, తెలంగాణా నిల్. గవర్నమెంటు ప్లీడర్స్ పబ్లిక్ ప్రాసిక్యూటర్సు, మొత్తం 11 పోస్టులు ఆంధ్ర 10 ఉంది. తెలంగాణా వారు ఒక్కరు మాత్రమే ఉన్నారు. తెలంగాణాలో చాలమంది క్వాలిఫైడ్ బి. ఏ యి వున్నారు. వారికి అందరికి ఉద్యోగాలు యివ్వాలి. పెద్దమనుష్యుల ఒప్పందము ప్రకారము క్లాస్ 3, 4 ఉద్యోగులు సిటీలో తెలంగాణావారికే యివ్వాలి. ఇక్కడకూడ అన్యాయము జరుగుతోంది. ఇటువంటి అన్యాయాలు జరుగకుండా ప్రభుత్వము ఏమిచేయదలచుకొన్నది ముఖ్యమంత్రిగారు హామీఇవ్వాలి. ఈ ఫార్ములా కాంగ్రెసు పార్టీ ఆర్గనైజేషన్‌ని పెంచుకోడానికి వుందే కాని మరొకటికాదు. ఉత్తరప్రదేశ్‌లో ఇప్పుడు ఏమి అవుతున్నదో మనందరకు తెలుసు ఇందిరాగాంధి నాగపూర్ వెడితే అక్కడ పాదరక్షలు విసరడము జరిగినట్లు పత్రికలలో చూశాము.

శ్రీ జె. వెంగళరావు :—ఇక్కడ 6 సూత్రాల పథకము పైన చర్చ చేయక ఇందిరాగాంధి, ఉత్తరప్రదేశ్ ఎందుకు అధ్యక్షా ?

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—కాంగ్రెసువారు చేస్తున్న అన్యాయాలవల్లనే ఆందోళనలు అన్నీ వస్తున్నవి. 1979 నాటికి గరీబీని వావను తీసుకొనానని ఉత్తరప్రదేశ్‌లో స్లోగన్స్ చేస్తున్నారు. మహారాష్ట్రలో, గుజరాత్‌లో ఏమిఅయినదీ తెలుసు. గుజరాత్‌లో 30 వేల మంది షెడ్యూల్ కులాలవారు ఓటు చేయనందువల్ల కాంగ్రెస్ ఓడిపోయిందని మరచిపోకూడదని మనవిచేస్తున్నాను. ఇక వెంగళరావుగారు ఎక్కడకు వెళ్ళినా చాల హామీలు యిస్తున్నారు. చాల సంతోషము. వారు పెద్దవారు అని ఎప్పుడూ చెప్పను.

మిస్టర్ స్పీకర్ :—ఆ ఒక్క మాటతో అంతా తేలిపోయింది.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి : .. నేను ప్రిన్సిపుల్స్‌పైన మాట్లాడుతున్నాను. కాని పర్సనల్‌గా ఏమీ చెప్పడం లేదు. వెంగళరావుగారు గొప్పమాటలు చెబుతున్నారు. ఒకచోట 30 కోట్లతో స్కీము ప్రారంభిస్తున్నామంటారు. ఇంకొకచోటకు వెళ్ళినపుడు 50 కోట్లతో చేస్తున్నామంటున్నారు.

శ్రీ సి.వి కె. రావు :— వెంగళరావుగారు ఆమెను మెస్మరైజ్ చేసివుంటారు

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—అవేమీ నామీద నడవవు. నేను ఏమీ పర్సనల్‌గా క్రిటిసైజ్ చేయను. ఇందిరాగాంధిని ఇండియా ప్రధానమంత్రిగా క్రిటిసైజ్‌చేస్తున్నాను. ఆమెయందు పర్సనల్‌గా నాకేమీ లేదు. అట్లాగే అనసూయమ్మగారన్నా పర్సనల్‌గా నాకు కోపములేదు. ఆమె చిన్ననాటినుంచి డబ్బులో పెరిగిన ఆమె. వారంతా దొరలు దొరసానులు, పేదవారి కష్టసుఖాలు వారికేమీ తెలుస్తాయి ?

శ్రీ జె. వెంగళరావు :—ఏ కుటుంబములో పుట్టినా అందరూ దొరసానులు అవుతారని ఎక్కడ వుంది ?

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—రాజులు, రాణులు పోవాలంటూ అసెంబ్లీకి డబ్బు వున్నవారినే తీసుకువస్తున్నారు. డబ్బు వున్న వీరు వారి ఇంట్లో పనిచేసేవారికి కూడ తిండి పెట్టని పరిస్థితులుంటాయి. పేదవారిగురించి వారు ఏమిఆలోచిస్తారు ?

శ్రీ జె. వెంగళరావు :—6 సూత్రాల పథకమువైన మాట్లాడక వెంగళరావు గురించి ఎందుకు ?

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—వారు ముఖ్యమంత్రిగా అక్కడ వున్నారు. ఇక్కడ 6 సూత్రాల పథకమును దీనికి ఒక తల్లి, తండ్రి లేకుండా తీసుకువచ్చి పెట్టారు. దీనికి ఎవ్వరు జవాబు యివ్వబోతున్నారనేది ఏమీలేదు వారు వెళ్ళిన చోటల్లా ఇన్ని కోట్లు, అన్ని కోట్లు ఖర్చుచేస్తామని వాగ్దానాలు ఇస్తున్నారు. దీనికంతా డబ్బు ఎక్కడనుంచి వస్తుంది ? బ్యాంక్స్‌కి కట్టవలసిన బాకీలను కట్టకుండా ఉండే పరిస్థితి ఇక్కడ వున్నపుడు యీ డబ్బు అంతా ఎక్కడనుంచి తీసుకువచ్చి ఖర్చు పెడతారు ? ఇంతవరకు ఇక్కడ రీజినల్ కమిటీ వుండేది. దానిక్రింద డెవలప్‌మెంట్ కమిటీ అని, ఎడ్యుకేషన్ కమిటీ అని, ఎలక్ట్రిసిటీ కమిటీ అని వుండేవి. కాని ఇప్పుడు చెబుతున్న డెవలప్‌మెంట్ కమిటీ సంగతి ఏమీ తెలియకుండా వుంది. దానినుంచి ప్రజలకు ఎంతవరకు న్యాయం చేస్తారో తెలియకుండా వుంది. తెలంగాణాలో ఎప్పుడూ సర్‌ప్లస్ బడ్జెట్ వుండేది. ఆంధ్ర కలిసినపుడు డెఫిసిట్ బడ్జెట్ తో వచ్చారు. మా సర్‌ప్లసెస్ అన్నీ ఏమి అయినవి ? ఎంతవరకు ఖర్చు పెట్టారు ? లలిత్ రిపోర్టు ప్రకారం అయినా 107 కోట్లు వుండాలి. ఆ డబ్బు అంతా ఏమి చేశారు ? దాని సంగతి తేల్చాలని అడుగుతున్నాను. విద్యకు సంబంధించి కాలేజిలు పెడతామంటున్నారు. 3 డెవలప్‌మెంట్ బోర్డులను వేశారు. దానికంటె వేర్పాటు చేస్తేనే బాగుంటుందేమో అనుకొంటాను. ఆంధ్ర పిల్లల గురించి కాలేజీలు పెట్టాలనుకొన్నపుడు ఆంధ్రలోనే కట్టండి. పోలీసు డిపార్టుమెంటు మీద గాని, మెడికల్ డిపార్టుమెంటు మీద గాని ఖర్చు అవుతున్నదంతా తెలంగాణా డబ్బు నుంచే ఖర్చు అవుతున్నది. ఆంధ్రప్రాంతంవారు ఎంతమంది వున్నా వారికి హాస్పిటల్స్‌లో మందులు ఉచితముగానే దొరుకుతున్నవి. ఈ డబ్బు అంతా ఎక్కడ నుంచి ఖర్చు పెట్టారో కావాలి. పోలీసు వారు అక్కడ, ఇక్కడ వున్నారు. వారికి కావలసిన షూస్ మంచి అంతా తెలంగాణా నుంచి ఖర్చు అవుతోంది. తెలంగాణా ఉద్యోగులు 20 సం. లు అయినా ఇంతవరకు వారిని రెగ్యులరైజ్ చేయలేదు. ఈ పాయింట్లన్నీ వ్రాసుకొని మాకు సమాధానము ఇవ్వాలి. ఈనాడు యాజిటేషన్ లేదు. అంతా

పోయిందని అనుకోకూడదు. అన్నదమ్ములుగా తెలుగువారు రెండు రాష్ట్రాలుగా వుంటే ఏమి చెడు వచ్చింది? ఆంధ్రోద్యమములో వున్నవారు ఈ నాడు కొంతమంది మంత్రి పదవులలో వున్నారు. ఆందోళన ఇవాళ లేకపోయినా ప్రత్యేక తెలంగాణా వచ్చే వరకు తెలంగాణా ప్రజాసమితి నిద్ర పోదని మనవిచేస్తున్నాను.

శ్రీ యమ్. ఆర్. అప్పారావు (నూజివీడు) :—అధ్యక్షా, షట్సూత్ర పథకము గూర్చి చాలమంది మిత్రులు మాట్లాడినారు. ఆంధ్రలో కాని, తెలంగాణాలో కాని ఆందోళన రావడానికి ముఖ్యకారణము వెనుకపడిన స్థలాలను వెనుకపరచి వుంచడమే. వెనుక పడిన స్థలాల అభివృద్ధికి 3 డెవలప్‌మెంటు బోర్డులను వేశారు. దీనికి ఎంత డబ్బు వస్తుందో తెలియదు. దీనికి తగిన నిధులు సమకూరుస్తామని ప్రధానమంత్రిగారు చెప్పారు. ఒక్కొక్క జిల్లాకు ప్రతి సం. రం 3 కోట్ల చొప్పున 21 జిల్లాలకు మొత్తము 63 కోట్లు వచ్చే 5 సం. లు మొత్తము 315 కోట్లు యిస్తే వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి వీలవుతుంది. తర్వాత, వెనుకబడిన ప్రాంతాలలో ఎక్కడ ప్రాజెక్టులకు అవకాశం వున్నదో వాటిని ప్రారంభించి పూర్తి చేయవలసివున్నది. కృష్ణా జిల్లాలోని వెనుకబడిన ప్రాంతాలు నూజివీడు, తిరువూరు, గన్నవరం మొదలైన చోట్లకు నాగార్జునసాగర్ ఎడమ కాలువ వెంటనే రావలసివుంది. అందువల్ల 4.5 లక్షల ఎకరాలు సాగు అయి ఇతర ప్రాంతాలకు మనం ఎగుమతి చేసే పరిస్థితిలో వుంటాము. కృష్ణా జిల్లాలోని వెనుకబడిన ప్రాంతాలను ఇండస్ట్రియల్‌గా వెనుకబడిన ప్రాంతాలలో చేర్చలేదు. ఈ ప్రాంతాలలో ఇండస్ట్రీస్ డెవలప్ కాలేదు. ఎగ్రికల్చర్‌తో పాటు ఇండస్ట్రీస్ విషయంలో కూడా వెనుకబడిన ప్రాంతాలు వున్నాయి, అక్కడ ఇండస్ట్రీస్‌ను డెవలప్ చేయాలని కోరుతున్నాను.

ఒక యూనివర్శిటి ఇక్కడ ఏర్పాటు చేశారు. గొప్ప విషయం. సెంట్రల్ యూనివర్శిటి సౌత్‌లో ఎక్కడా లేదు. హైదరాబాదులో సెంట్రల్ యూనివర్శిటి ఏర్పాటు చేసినా హెడ్ క్వార్టర్స్ ఇక్కడ వున్నా కాంపస్ ఆంధ్ర ఏరియాలో ఒకటి రాయలసీమ ఏరియాలో ఒకటి పెడితే బాగుంటుందని మనవి చేస్తున్నాను. సిక్స్ పాయింట్ ఫార్ములా అనేది అందరికీ సంతృప్తి కల్గించేది అని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. శ్రీనివాసుల్‌రెడ్డి (గూడూరు) :—అధ్యక్షా, ఈ రాజ్యాంగ సవరణ బిల్లు ప్రాథమిక హక్కులకు భంగం కలిగిస్తుంది అని శ్రీరాములుగారు వెలిబుచ్చిన అభిప్రాయాన్ని న్యాయవాదులకు, మేధావులకు పంపి పరిశీలన చేయిస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను.

సమైక్యంగా వుండాలంటే షరతులు పెట్టకుండా వుంటే బాగుంటుంది. అసలు ఉద్యమం ముల్కీ రద్దుతో ప్రారంభమైనది. ఫ్రెండ్లీ సెపరేషన్ అన్నారుకాని ఒకరిపై ఒకరు ద్వేషం, పగ రెచ్చకొట్టుకోవాలనికాదు. ఆంధ్ర, తెలంగాణావారు తమలో తాము ద్వేషం, పగ రెచ్చగొట్టుకుంటే అది తమ కళ్లను తామే పొడుచుకున్నట్లు అవుతుంది. ఎవరికయినా అన్యాయం జరిగితే మాకు అన్యాయం జరిగిందని చెప్పడంలో తప్పు లేదు. ఒకరిని ఒకరు నిందించుకోవడం, అసహ్యించుకోవడం, ఏహ్య భావంతో చూడడం తప్పు అని మనవిచేస్తున్నాను. ఆంధ్రులు కోరింది షరతులులేని

సమైక్య రాష్ట్రం. లేకపోతే ఫ్రెండ్లీ బైఫర్కేషన్ అనే పదంమీద స్ట్రైన్ వుంది. తెలంగాణావారిని కొట్టమనలేదు, చిత్రహింస చేయమని అనలేదు. తెలుగుజాతి అంతా ఒకటిగా వుంటే ఎవరూ కాదనరు. కాని ఏ ప్రాంతానికి అన్యాయం జరగకూడదు.

జంటిల్మన్ ఎగ్రిమెంటుప్రకారం హైదరాబాదులోని విద్యాసంస్థలలో మూడు పర్సంటు ఆంధ్రులకు ప్రవేశం యివ్వాలి. ఈనాడు ఆ ఎగ్రిమెంటు కన్పించకుండా పోయింది. రీజినల్ కమిటీ రద్దు అయింది. ఇది రాజధాని నగరం కాబట్టి తెలంగాణా వారు, ఆంధ్రులు కలిసి వ్యవహరించవలసిన బాధ్యత వుంది. కనుక మెరిట్పై విద్యాసంస్థలలో ఎడ్మిషన్స్ ఇస్తే అందరూ హర్షిస్తారు. ఈనాడు ఉత్తర హిందుస్థానం వారు, గుజరాత్వారు, మరాఠీవారు ఆక్రమించుకుంటున్నారు. విద్యాసంస్థలలో, ప్రైవేటు సెక్టారులోని ఇండస్ట్రీసులోగాని ఉద్యోగాలలో వారు స్థానం పొందుతున్నారు. మనం మాత్రం ఒకరిపై ఒకరం ద్వేషం పెంచుకొని సర్వనాశనమవుతున్నామని మనవి చేస్తున్నాను.

హైదరాబాదులో ఉస్మానియా హాస్పిటల్ వుంది. అలాగే అనేక వైద్య సంస్థలు వున్నాయి. ఇవి అన్నీ రాష్ట్రం అంతటకూ సంబంధించిన సంస్థలుగా భావించాలి. అలాగే రాజేంద్రనగర్లో వ్యవసాయ యూనివర్సిటీ వుంది. వరంగల్లులో టెక్నలాజికల్ యూనివర్సిటీ వుంది. ఇవన్నీ రాష్ట్రం అంతటకూ సంబంధించిన సంస్థలుగా వుండాలి, వరంగల్లులోని టెక్నలాజికల్ యూనివర్సిటీకి సంబంధించిన యాక్టుకు భిన్నంగా ఆ కార్యాలయం హైదరాబాదులో కొనసాగుతున్నది. ఆ కార్యాలయాన్ని వరంగల్లుకు వెంటనే తరలించవలసి వుంది. దీనిని ఉమ్మడి సంస్థగా అందరి సొత్తుగా భావించాలి. అలాగే కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్, రామగుండం థర్మల్ పవర్ స్టేషన్ వీటిని మొత్తం రాష్ట్రంకు సంబంధించిన సంస్థలుగా భావించాలి. ప్రభుత్వ ముద్రాణా లయం హైదరాబాదులో వుంది. ఒక బ్రాంచి కర్నూలులో వుంది. సర్కారు జిల్లాలలో, గుంటూరులోకాని, విజయవాడలో కాని, రాజమండ్రిలోకాని, ఒక బ్రాంచి పెట్టవలసి వుంది. టెక్స్టుబుక్స్ ప్రింటింగ్ ప్రెస్ హైదరాబాదులో ఒకటి, రాయలసీమలో ఒకటి, సర్కార్సులో ఒకటి, పెట్టగలిగితే బాగుంటుంది. ఎడిషనల్ ఎక్స్పెండిచర్ లేకుండా, వున్న జడ్జీలతో, వున్న స్టాపుతో హైకోర్టు బెంచిని గుంటూరులో పెట్టగలిగితే బాగుంటుంది. అలాగే కర్నూలులోకూడా ఒక బెంచీని పెట్టగలిగితే బాగుంటుంది.

ఇక, సెంట్రల్ యూనివర్సిటీ విషయం వుంది. దేశం అంతటకూ సమాన హక్కు ఏర్పడె అవకాశం వుంది. ఇందులో వైస్ఛాన్సిలర్నుండి చిన్న ఉద్యోగి వరకూ తెలుగువారినే వేయగల్గితే చాల సంతోషం. ఆంధ్రప్రదేశ్కు చెందినవారికి 85 పర్సంటు అయినా సీట్సు యివ్వగల్గితే సంతోషించవలసివుంది. దీనిని జగ్గయ్య పేటలోనో, నాగార్జునసాగర్లోనో, శ్రీశైలంలోనో రెండురీజియన్స్ మధ్య బోర్డర్లో ఏర్పాటు చేస్తే బాగుంటుంది.

ఉద్యోగులకు సంబంధించి ట్రిబ్యునల్సు ప్రారంభిస్తున్నారు. ఇవి డిక్టిటోరియల్గా వుండే ప్రమాదం కన్పిస్తున్నది. ఆ ట్రిబ్యునలు యిచ్చే తీర్పును ఖాతరు చేస్తే చేయవచ్చు, లేకపోతే చేయకపోవచ్చు,

కాని ఉద్యోగులు హైకోర్టుకు పోయే అధికారం లేవని అంటే కష్టం. ఒక ఎల్. డి. సి. కి అన్యాయం జరిగి, సుప్రీంకోర్టుకు వెళ్లాలంటే అది సాధ్యమా అనేది సామ్యవాద సిద్ధాంతంపై నమ్మకం వున్నవారు పరిశీలించాలని కోరుతున్నాను.

ఇక, లోకల్ అన్న పదానికి డెఫినిషన్ ఇప్పుడు ఇవ్వడం మంచిది కాదని అనిపిస్తున్నది. విద్యావేత్తలు, మేధావులు, అన్ని ప్రాంతాలకూ చెందిన వారిని పిలిచి శాసన సభ్యులతో మంత్రులు కలసి అంతా సమావేశమై ఎలాంటి పొరపాటు లేకుండా, ఒకరిపై ఒకరు ద్వేషాలు రెచ్చగొట్టుకోటానికి అవకాశం లేకుండా డెఫినిషన్ ఇవ్వగలిగితే మంచిది.

ట్రిబ్యునల్ ఉద్యోగికి అనుకూలంగా నిర్ణయం చేస్తే దానిని ప్రభుత్వం ఖాతరు చేయలేదనుకోండి. అప్పుడు సుప్రీంకోర్టుకు వెళ్ళే అధికారం అతనికి వుంటుందా అనేది పరిశీలించాలి. ఇక, ప్రెసిడెంటుకు సర్వాధికారాలు ఇవ్వడం జరిగింది. ఎప్పుడయినా సరే ట్రిబ్యునల్‌ను రద్దు చేసే అవకాశం, ట్రిబ్యునల్‌లో పెండింగ్‌గా వున్న కేసులు ఇతర కోర్టులకు డైవర్టు చేసే అధికారం ప్రెసిడెంటుకు వుంది. ఇలా సర్వాధికారాలు ప్రెసిడెంటు చేతుల్లో పెట్టటం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని మనవి చేస్తున్నాను.

తహసిల్దార్లు, జూనియర్ ఇంజనీర్స్, సివిల్ అసిస్టెంట్ సర్జన్స్ ఈ మూడింటిని ప్రాంతీయంగా తీసుకోవడం ఘోరమైన విషయం. స్థానికంగా పరిమితం చేయడం ఘోరమైన విషయం. విస్తృతంగా చేసి రాష్ట్రపరిధిలోకి తీసుకురాగలిగితే బాగుంటుందని మనవి చేస్తున్నాను. 23-9-73 న లీడర్స్ ఢిల్లీ నుండి ఒక ప్రకటన చేశారు. The decisions of the Tribunal should ordinarily be binding on the Government. అన్నారు కాని ప్రభుత్వం ఇంకోవిధంగా మలచుకుని సవరణ తీసుకువచ్చి ట్రిబ్యునల్స్ ఇచ్చిన నిర్ణయాన్ని ఖాతరు చేయవచ్చు, చేయకపోవచ్చునన్నారు. ఇక ఆంధ్ర ప్రదేశ్‌లో వున్నటువంటి మెజారిటి ఆఫ్ సెంట్రల్ యిండస్ట్రీస్‌లో తెలుగు భాష మాట్లాడేవారు అడ్మినిస్ట్రేటివ్ హెడ్స్‌గా లేరనే విషయము స్పష్టంగా తెలుసుకోవలసినటువంటి విషయము. నార్త్ యిండియన్స్ వున్నంతవరకు అక్కడ రిక్రూట్‌మెంటులో నార్త్ యిండియన్స్‌నే ఎక్కువగా తీసుకుంటున్నారు. తెలుగు మాట్లాడేవారికి అవకాశము లేకుండాపోతున్నది. సిటీకి సంబంధించి డెవలప్‌మెంటు ఎక్కువగా వుంటుందని కేంద్రప్రభుత్వ సూచనలు స్పష్టంగా కనబడుతున్నాయి. ఆంధ్ర ప్రదేశ్‌లో వున్న పురపాలక సంఘాలు సిటీతో సమానంగా పారిశుధ్యం అభివృద్ధి విషయములో నోచుకునే అవకాశము కల్పించాలని కోరుతున్నాను. పోతే అడిషనల్ ఛీఫ్ సెక్రటరీ పోస్ట్ ఎందుకు అని ప్రశ్నించవలసిన అవసరము వుంది. సెపరేట్ బడ్జెటు రద్దు అయిపోయింది. రీజినల్ కమిటీ రద్దు అయిపోయింది. ప్రత్యేకంగా తెలంగాణ సర్వీసెస్ కొరకు పెట్టుకున్నటువంటిది యీ అడిషినల్ ఛీఫ్ సెక్రటరీ పోస్టు. అందరము సమానము అనుకున్నప్పుడు ప్రత్యేకంగావున్న అడిషినల్ ఛీఫ్ సెక్రటరీ పోస్టును కూడా రద్దు చేస్తే ఒకరిమీద ఒకరికి వున్నటువంటి అపనమ్మకాలు పోయే అవకాశము వుంది. అందువల్ల వెంటనే ఆలస్యం లేకుండా దానిని రద్దు

చేయాలని కోరుతున్నాను. ముఖ్యమైన విషయము, ఇందులో "The Constitution at the State level of a Planning Board as well as Sub-Committees for different backward areas should be the appropriate instrument for achieving this object." అని లీడర్సు యిచ్చినటువంటి ప్రకటనలో వున్నది. అంటే బ్యాక్‌వర్డు ఏరియాస్‌కు డెవలప్‌మెంటు సబ్‌కమిటీ అన్నారు. రీజియన్స్ సబ్‌కమిటీస్ వేశారు. బ్యాక్‌వర్డు అని నిర్వచించే దానిలో "Backward areas will require to be identified in the light of objective factors and in consulation with Planning Commission". బ్యాక్‌వర్డును పూర్తిగా నిర్వచనం చేయలేదు. రీజియన్స్‌కు సబ్‌కమిటీస్ వేశారు అంటే లీడర్సు చెప్పిన సూత్రానికి వ్యతిరేకంగాను, భిన్నంగాను వున్నది. పోతే 73 సంవత్సరముకు పూర్వము జరిగినటువంటి ఎపాయింటుమెంట్సు, ప్రమోషన్స్, పోస్ట్సు వాలిడేట్ చేస్తూవుంది యీ బిల్లు. ఎన్ని అక్రమాలు జరిగాయో తెలియకుండా వుంది, ఏ ప్రాంతానికి అక్రమము జరిగినది మనకు తెలియదు. ఆ అక్రమాలను సమర్థిస్తూ యిందులో పొందుపరచబడింది. రాబోయే అయిదు సంవత్సరాలలో సెంటరు నుండి మంచి గ్రాంట్సు వస్తాయని ఆశిస్తున్నామన్నారు. ఎందుకంటే తెలుగు జాతి అనేది ఒకటి వుందని ఢిల్లీ కనుక్కోగలిగింది, ఉద్యమానికి కొద్దో గొప్పో ఫలితాలు వున్నవి. సెంట్రల్ యూనివర్సిటీ వస్తూ వుంది. రాబోయే 5 సంవత్సరాలలో అభివృద్ధి పథకాల కొరకు గ్రాంటులు వస్తున్నాయి. అంతేగాకుండా అందరికి సమాన అవకాశాలు ప్రసాదించడానికి, రీజినల్ కమిటీ, ప్రత్యేక బడ్జెటు రద్దు అయి అందరము ఒకటిగా కలిసిమెలసి సమానంగా వుండేదానికి అవకాశము ప్రసాదించింది ఆ వుద్యమము. తెలుగు జాతి జీవించి వుందని తెలిపింది కేంద్రానికి ఆ వుద్యమము. ఎవరైన ఉద్యమానికి ఫలితము లేకుండా పోయింది అంటే అది పొరపాటు. అవి కేవలము రాజకీయ స్వార్థముతో చెప్పే మాటలు అవుతాయి. ఇకపోతే ఏ పరిస్థితులలో కూడా ఒకరి మీద ఒకరు ద్వేషాలు రెచ్చగొట్టే విధంగా వుండకూడదు. ఇక్కడ వుపన్యాసాలు యిచ్చేప్పుడు, ఓపిగ్గా, ఓర్పుతో, నేర్పుతో మాట్లాడాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి (లక్కిరెడ్డిపల్లి) :—అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ సమగ్రతలో అచంచలమైన విశ్వాసము కలిగినటువంటివారిలో నేను ఒకడిని అని తమకు తెలుసు. అందువల్ల ఏ కాంప్రమైజ్ అవసరమైనా మనము ఒప్పుకొని సమగ్రత కావాలనే సూత్రానికి కట్టుబడినవారిలో నేను ఒకడిని. ఈ నాడు యీ సిక్స్‌పాయింటు ఫార్ములాలో అక్కడక్కడ కొన్ని కొన్ని ఏనామిలీస్ వున్నప్పటికి మనము అంగీకరించాము. రాష్ట్ర సమగ్రతను పరిరక్షించేందుకు మనమందరము ఒప్పుకున్నాము. ముఖ్యంగా ఒక విషయము చెప్పదలచుకున్నాను, ఈ వుద్యోగ రక్షణ అనేది It is not an end in itself. కొంత మంది లేవదీసినట్లు ప్రాథమిక సత్వాలకు భంగకరంగా వుంటుందని తెలుసు. 16 సంవత్సరాల తరువాత యింత అభివృద్ధి సాధించిన తరువాత కూడా యిటువంటి రక్షణలు అవసరమా ? అనేది కొంచెము సందేహాముగా కన్పిస్తూ వుంది. ఏమైనా Life is full of compromises కొంత కాలము అయినా మేన్‌టేన్ చేసి బాగు చేసుకోడానికి అవకాశముంటుందనే ఆలోచనతో యీ పవిత్రమైన షట్సూత్ర పథకాన్ని అంగీకరించాము. ఈ పథకము చాలా

ఎవరు, వెనుకబడ్డ ప్రాంతాలు ఎట్లాగ అభివృద్ధి జరుగుతాయి అనేది ఆలోచించాలి. 200 కోట్ల రూపాయల ప్రణాళికలో రాయలసీమకు 15 కోట్లు రూ.లు ఇస్తే అక్కడ ఉన్న కరువు ఎలాగ నిరోధిస్తాచు నాకు తెలియడం లేదు. ముఖ్యమంత్రిగారు యీ విషయం ఆలోచించాలి. మనకు రాష్ట్రం సమగ్రత కావాలి. ఇందులో తగాదాలు వద్దు. మన నిర్ణయాలకు అనుగుణంగా నడుచుకోవాలి. ఇదేమీ సిక్రెట్ డాక్యు మెంటుకాదు. డ్రాస్టిక్‌గా రివయిజు చేయాలి. ఇది రివయిజుచేసి న్యాయం చేకూర్చాలి. ఏ ప్రాంతాలను అభివృద్ధి చేయాలన్నా ముందు నీటి వనరులు అభివృద్ధి చేయాలి. రాయలసీమను అభివృద్ధి చేయాలంటె ముందు కృష్ణానది జలాలను మళ్ళించాలి. ఇది అయిదవ ప్రణాళికలో చేర్చి ప్రకటించాలని కోరుతున్నాను.

తరువాత ఎలక్ట్రిసిటి విషయం ఉంది. మా బోర్డును అభివృద్ధి చేయడానికి 4 కోట్ల రూ.లు ఇచ్చారు. తరువాత రెండు కోట్లు తీశారు. అందులో సగ భాగము డైవర్టు చేశారు. మా ప్రాంతము డాక్‌వర్డు ప్రాంతమని అందరకూ తెలుసు. డ్రాట్ ఉన్నది. అక్కడ అలాట్ చేసింది డైవర్టుచేస్తే అక్కడ పని కుంటుపడుతుంది. పది సంవత్సరాలుగా మైనరు ఇరిగేషను పనులు చేస్తున్నారు. మాకు నీటి వనరులు లేవు. అక్కడక్కడ చెరువులు ఉంటాయి. పది లక్షలు పెట్టి చెరువు తీయడానికి 15 సంవత్సరాలు పట్టింది. చిన్న చిన్న చెరువులు పూర్తి చేస్తే అయిదారు మాస ములలో నీరువచ్చే అవకాశం ఉన్నప్పటికి వాటికికూడ డబ్బు లేదంటున్నారు. ఇప్పుడు 40-50 లక్షలు ఇస్తే జూన్ మాసములో నిలిచిన పనులు పూర్తి చేయవచ్చు, డబ్బు లేదంటున్నారు 20 కోట్ల రూ.లు పన్నులు వేస్తున్నారు. ఇరిగేషను సెక్టారుకు డబ్బు లేదంటె ఎలాగ ?

మిస్టర్ చైర్మన్ :— సిక్స్ పాయింటు ఫార్ములా పయిన మాట్లాడండి. త్వరగా పూర్తి చేయండి.

శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి :— ఈ చర్చ ఆరు సూత్రాల పథకంపయిన అన్న సంగతి అందరకూ తెలుసు. అభివృద్ధి కూడా కావాలికదా. వాస్తవానికి అనుగు ణంగా మనం ప్రవర్తించాలి. ఉద్యోగాలు అనేవి చిన్న విషయాలు. ఏవో పది ఉద్యోగాలు ఇక్కడ ఉంటేనేమి పది ఉద్యోగాలు అక్కడ ఉంటేనేమి? మంచో చెడ్డో జరిగిపోయింది వాటిగురించి ఇప్పుడు తిరగతోడుకోవద్దని కోరుతున్నాను.

తరువాత సెంట్రల్ యూనివర్శిటి గురించి చెప్పాలి. ఇది చాలా ముఖ్యమయి నది. ఈ యూనివర్శిటి అర్బన్ ఏరియాస్‌లో ఉంటే అసర్దాలకు దారితీస్తుంది. పాశ్చాత్యదేశాలలో కూడా యీ యూనివర్శిటీలు రూరల్ ఏరియాస్‌లో ఏర్పాటు చేస్తు న్నారు. అమెరికాలోకూడా రూరల్ సెటింగులో యూనివర్శిటి పెడుతున్నారు. ఇప్పుడు ట్విన్ సిటీస్‌లో యూనివర్శిటి పెట్టడానికి నిర్ణయించారు. ఈనాడు సమగ్రత దృష్ట్యా యీ యూనివర్శిటిని నాగార్జునసాగర్‌లో ఏర్పాటుచేస్తే అభివృద్ధికి దోహదం అవుతుంది కాబట్టి అలాగ నాగార్జునసాగరు ప్రాంతములో యీ యూనివర్శిటి ఏర్పాటు చేయాలని కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ యం. ఓంకార్ (నరసంపేట) :—అధ్యక్షా, సిక్స్ పాయింటు ఫార్ములాను బేస్‌చేసి కాన్‌స్టిట్యూషను అమెండు చేశారు. కనుక సిక్స్ పాయింటు ఫార్ములాపయిన మాట్లాడతాను. ముల్కీ రూల్సు రద్దుచేశారు, రీజనల్ కమిటీ రద్దుచేశారు. సమైక్య రాష్ట్రం కావాలని అన్ని వర్గాలవారు ఒప్పుకున్నారు. కాని మిగిలిన అంశాలు చూస్తే సమైక్య రాష్ట్రం ఉండడానికి హామీగాలేవు. పైగా ప్రమాదంగా ఉండేవిగా ఉన్నాయని చెబుతున్నాను. ఉదాహరణకు చూస్తే ఆంధ్ర తెలంగాణా రెండు ప్రాంతాలలో ఉద్యోగాల విషయంలో ఎన్నో అవకతవకలు జరిగాయి. ఇవి ఇప్పుడు 21 ప్రాంతాలుగా చేశారు. క్లాస్ ఫోర్ ఉద్యోగాల విషయంలో 21 ప్రాంతాలుగానూ, జూనియర్ ఇంజనీరులు, సివిల్ అసిస్టెంటు సర్జనుల విషయంలో కొన్ని డివిజనులుగానూ ఏర్పాటు చేస్తున్నారు. ఒక జిల్లా వారూ మరొక జిల్లావారూ కొట్లాడుకునే దుస్థితి ఏర్పడుతూంది. ఎవరికి మంత్రిపదవి లేకుంటే వారు ప్రజలను రేకెత్తించడానికి మేతగా ఇది ఉన్నది. వెనుకబడ్డ ప్రాంతాలు అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకోవాలి. పేదరికము నిరుద్యోగము రూపుమాపడానికి దోహదం చేసే ప్రయత్నములు చేస్తే సమైక్యంగా ఉండడానికి వీలు కలుగుతుంది. ఈ విధమయిన ఆర్థిక ప్రణాళికలు ఇందులో లేవు. మొత్తం పరిశ్రమలు ఎంతవరకూ స్థాపిస్తారు ఎంతమందికి ఉద్యోగావకాశాలు కల్పిస్తారు అనే విషయాలు ఇక్కడ లేవు. ఈ ప్రాజక్టులకు ఇంత ఖర్చుచేస్తాము ఇంతమందికి ఉద్యోగావకాశాలు కల్పిస్తామనేది ఉండాలి. విద్యాసంస్థలు అదనంగా స్థాపించబోతున్నాము గాబట్టి ఇంతమంది అధ్యాపకులకు ఉద్యోగాలు దొరుకుతాయని గ్యారంటీ ఉందా? ఇన్ని వైద్య సంస్థలను స్థాపించబోతున్నాము కాబట్టి ఇంతమంది డాక్టర్సుకు, నర్సులకు, కాంపౌండర్సుకు ఉద్యోగాలు ఇవ్వబోతున్నామని ఏమైనా ఉందా? ప్రభుత్వంవారు ఈమధ్యన ఉద్యోగాలను భర్తీ చేయరాదని జి.ఓను ఇష్యూ చేసారు. దానివల్ల క్రొత్తగా ఎవరికీ ఉద్యోగాలు లభించవు. దొరికే అవకాశంకూడా లేదు. ఇందులో ఉన్నటువంటి ప్రాంతాల విభజన ద్వారానో ఆరు సూత్రాల పథకాన్ని అమలు పరచడంద్వారానో లక్షలాదిగా ఉన్న నిరుద్యోగ సమస్య పరిష్కారం అయ్యేది ఏమీలేదు. నలుగురు కూర్చొని తీర్మానాలు చేస్తే వెనుకబడ్డ ప్రాంతాలు అభివృద్ధిఅవుతాయా? దానికి కావలసిన ఆర్థిక ప్రాతిపదిక అంటూ ఏమీ లేదని మనవి చేస్తున్నాను. మొత్తం సమస్యను ఉద్యోగాలయొక్క సమస్యగా కుదించారు. ఇందులో క్రొత్త ఉద్యోగాల గురించిలేదు. ఉన్నటువంటి వాటి విషయంలో ముందు ఎవరిని ఏ విధంగా తీసుకోవాలనేదానికి దిగజార్చారు. ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రజలయొక్క స్థితిగతులను గమనించకుండా కేంద్రప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం ప్రక్కదారులు పట్టడానికి చేసినటువంటి గుత్త ప్రయత్నం అని నేను భావిస్తున్నాను. నేను దీనిని ఖండిస్తున్నాను. ఈనాడు ఉన్న పేదరికాన్ని తొలగించడానికి. ఈ నిరుద్యోగ సమస్య పరిష్కారం కావడానికి ఆటంకంగా ఉన్న జమీందారీ పెట్టుబడిదారీ ఆర్థిక విధానాన్ని నిర్మూలించడానికి చర్యలు తీసుకోకుండా పైపైన ఈ రకంగా చేయడంపూర్తిగా అవాస్తవికమైన అంచనాలని మనవి చేస్తున్నాను. ఈ సందర్భంలో అసలు ఈ 6 సూత్రాల పథకం ఎవరిది? దీనిని ఎవరుచేసారు? ఆంధ్ర రాష్ట్ర సమగ్రత కోసం ఈరోజున బ్రహ్మాండంగా మాట్లాడుతున్నారు. ఆంధ్రజాతి ప్రజలంతా ఒకే తెలుగు రాష్ట్రంలో ఉండకుండా, ఒకే విశాలాంధ్రలో ఉండకుండా

సైంధవులలాగ అడ్డు పడ్డది ఈ కాంగ్రెసువారే. ఆంధ్రప్రదేశ్ వచ్చినప్పటినుంచి ఏదో రకంగా చేస్తూనే ఉన్నారు. 1956 లో చేసుకున్న పెద్ద మనుష్యుల ఒడంబడిక దగ్గరనుంచి 1969 లో చేసుకున్న అఖిలపక్ష ఒప్పందం దగ్గరనుంచిఅన్ని పోయాయి. 1972 లో చేసినటువంటి పంచ సూత్ర పథకం పోయింది, అష్ట సూత్ర పథకం పోయింది. 5, 8 నీ కలిపి 13చేసి 6 సూత్రాలకు ఇప్పుడు అర మాత్రం తగ్గించేసారు ఇది ఒక కొత్తసూత్రంచేసారు. జై ఆంధ్ర, జై తెలంగాణా అన్నవాళ్లకు మంత్రిపదవులు దొరుకుతున్నాయి. లేకపోతే దొరకడంలేదు. ఒకనాడు ఇంటిగ్రేషనిస్టు అయితే ఇంకొకనాడు సెపరేటిస్టు. ఒకనాడు సెపరేటిస్టుఅయితే మరొకనాడు ఇంటిగ్రేషనిస్టు. ఇదిఅంతా కాంగ్రెసువారియొక్క ముఠా తగాదాల సమస్య కింద దిగజార్చారు. ఇప్పుడు చేస్తున్న పనులుకూడా ప్రజలయొక్క అవసరాలను దృష్టిలో పెట్టుకోకుండా చేస్తున్నారు. ఇందులో తెలుగు జాతియొక్క సమగ్రతకు హానికరమైన బీజాలు ఉన్నాయని మనవి చేస్తూన్నాను. ఇన్నాళ్లనుంచి వీరు పరిపాలిస్తున్నా తెలుగువాడిననే చైతన్యాన్ని ఈ రోజుకుకూడ కలిగింప లేకపోయారు. ఈ 6 సూత్రాల పథకంలో కానీయండి కాన్‌స్టిట్యూషను అమెండుమెంటు ఉపోద్ఘాతంలో కానీయండి తెలుగు జాతి అంటే దాని చరిత్ర, సంస్కృతి ప్రబోధం ఎక్కడైనా ఉందా అంటేలేదు. కనీసం ఎజిటేషను జరుగుతూఉన్న రోజులలో అయినా ఇన్‌ఫర్మేషన్ అండ్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసువారు తెలుగు జాతియొక్క సంస్కృతిని అంతా కలసి ఉండాలనే విషయంకాని ప్రచురించలేదు. ఆందోళన సందర్భంగా తెలంగాణా సంస్కృతివేరే, ఆంధ్ర సంస్కృతి వేరే, రాయలసీమ సంస్కృతి వేరే అనే మాటలుకూడా వచ్చాయని మనం దృష్టిలో ఉంచుకోవాలి. మన జాతి అనేదానికి ప్రత్యేకమైన నిర్వచనం ఉంది. ఒకే భాష, ఒకేచరిత్ర, ఒకే సంస్కృతి, ఒకే రకమైన ఆచారవ్యవహారాలు, ఒకే రకమైన ఆర్థిక విధానం. ఒకే భూభాగంలో నివశిస్తూ ఉండే ప్రజలు ఒకే జాతిగా పరిగణించబడతారు. ఆ రకమైనటువంటిజాతే ఈ తెలుగుజాతి. కాని దురదృష్టం ఏమంటే— తెలుగు జాతి ఒక రాష్ట్రం కిందకు వచ్చినప్పటినుంచి పరిపాలన సాగిస్తున్నది భూస్వామ్య వర్గాల ప్రతినిధులు కాబట్టి వాళ్ల వర్గ ప్రయోజనాలు తప్ప జాతియొక్క సమైక్యత అనే సమస్యలేదు, కాబట్టే ఈదుస్థితి వస్తున్నది. మాపార్టీ మొదటినుంచి చెబుతూ వస్తున్నది. మొత్తం సోషలిజంఅనేది ఏర్పడిననాడే, భూస్వామ్య విధానం రద్దు అయిననాడే ఈ అవకతవకలు పోతాయి, అందుకే జనాభా నిష్పత్తి ప్రకారం 2: 1 దామాషాలో పైనుంచి కిందివరకు అన్ని రకాల ఉద్యోగాలు, ఆదాయాలు, ఖర్చులు ఇవన్నికూడా ఉన్నప్పుడే సాధ్యం అవుతుంది. ఈ సందర్భంలో మరొక విషయాన్ని మీద్వారా మనవి చేస్తున్నాను, ఈ 6 సూత్రాల పథకాన్నికూడా సరిగ్గా చదివితే మన రాష్ట్రంలో ఉన్నటువంటి సర్వాధికారాలు కేంద్రమే అతి నగ్నంగా చెలాయిస్తున్నది లోకల్ అంటే ఎవరు డిఫైన్ చేయాలి, అదే విధంగా మొత్తం సమస్యలను అన్నింటికి కేంద్రమే అధికారం చెలాయిస్తున్నది. అందుకని కేంద్రం యొక్క గుత్తాధిపత్యానికి వ్యతిరేకంగా బలమైన పోరాటాలు లేనిదే మన రాష్ట్రం అభివృద్ధి కావడం కాని తెలుగు జాతి సమైక్యత కాని ఉండదు. ఈ ఎమెండుమెంటులో ఒకటి మాత్రం ఉన్నది. ఈ ఎడ్మినిస్ట్రేషన్ సర్వీసు కమీషను విషయంలో ఉద్యోగాలకు సంబంధించి నటువంటి సమస్య కాబట్టి రాజకీయ నిర్ణయంచేసేది కాదు కాబట్టి ఏమైనా అన్యాయాలు

జరిగి హైకోర్టుకు పోకుండా చేసేటటువంటి పద్ధతి మాత్రం మంచిదికాదు. మొత్తం మీద తెలుగు జాతి సమైక్యంగా ఉండదానికి విరుద్ధంగా ఈ 6 సూత్రాల పథకం ఉంది కాబట్టి దీనిని మార్చివేసి 2: 1 జనాభా నిష్పత్తి ప్రకారం అన్ని చేసినప్పుడు మాత్రమే సాధ్యమవుతుందని మనవి చేస్తున్నాను.

Sri E. Ayyapu Reddy (Panyam) :— Sir, the six-point formula is a historic event. It is a turning point not only in the history of Andhra Pradesh but in the history of the entire India. The Central Government went to the extent of amending the Constitution also to safeguard the integrity of Andhra Pradesh. If Andhra Pradesh had become divided and if Centre had yielded to the agitations, then it would not have stopped only with Andhra Pradesh: it would have its effects in the neighbouring States Mysore (now Karnataka), Mahrastra, Bihar, Uttar Pradesh. In fact, the forces of parochialism would have triumphed, weakening the internal security of India. That is why, the Centre had to take a firm decision.

Let me take this opportunity to pay our humble tribute to that great brave Lady who stood firmly against divisive forces, who said 'No' to the division of Andhra Pradesh. But for her firmness, probably the entire country would have witnessed Valk-nisation, division, wrangling, intra-fighting and it would have weakened the entire India. Let me also take this opportunity to pay my humble tribute to all those gentlemen, all these people, who stood firmly by integration, who stood for the integration of the State, not on account of political expendiency but out of political conviction as an article of faith. They went through the crucification very silently; most of the integrationists were caricatured, carteoned, pamphleteered, and jeered at. Not only that: their lives were threatened; their properties were threatened and even the ladies at home were not spared. They stood the test of time; they formed the nucleus for the Central Government to come forwarded with the formula.

I am not interested in going into the details of the six point formula. The Central Government found it necessary to evolve the six-point formula not only for the preservation of the integrity of Andhra Pradesh, but for the preservation of the internal security of entire India. That is why they went to the extent of amending the Constitution to provide for the working of the six-point formula.

It is a psychological solution. It is bringing in together all the conflicting forces to a reconciling point. My friend Mr. Sriramulu and even Mr. C. V. K. Rao raised a priliminary objection that this 6-point formula offends the fundamental rights and the equality clause and Article 16. The strangest thing that has been happening is that the fundamental rights are championed by the privileged classes. I need not repeat here the bank nationalisation case and all other cases. The champions of the fundamental rights have been found to be the privileged class. The right of Parliament to amend the Constitution was challenged. This was found to be a retrograde step and the directive principles were given the go-by. That is why in the elections of 1971, the new Congress was given a massive mandate and it went ahead with the amending of the Constitution, and if I remember right, Mr. Sriramulu championed the amending Bill

which amended Art. (c) which empowered the Parliament to amend the fundamental rights. Now this equality clause is there; Art. 16 also is there. If only our friends read the editorial of "Deccan Chronicle".

Sri A. Sriramulu:—Is the amendment to fulfil the directive priciples?

Sri E. Ayyapu Reddy:—The equality clause more often than not is espoused in the courts by the privileged classes to suppress the under privileged classes. If my friend only goes through the editorial of "Deccan Chronicle" to day,

Sri A. Sriramulu:—I have not read. Usually I do not read it.

Sri E. Ayyapu Reddy:—There the Director of Statistics has clearly stated that a large majority of the people of India are under the poverty line and that the richest have become richer and the poor have become poorer during all these 25 years; that is on account of the workink of these fundamental rights and the equality clause Therefore it is rather very unfortunate that he should invoke the equality clause and Article 16. Even with regard to Art. 16 there is a provision made for providing safeguards to the backward classes and communities. Therefore there need not be any doubt in any quarter about the legality and validity of this amending Bill.

Now, various reasons have been suggested for the development of fissiparous tendencies in Andhra, Telangana and Circar districts and the main reason is that the State was not in a position to go in for a self-generating economy on account of the unimaginative policies pursued. The State is not in a position to undertake any socio-economic programme and implement it for the betterment of the people. I do not want to quote at length but I would just quote the Home Minister, Mr. Uma Shankar Dikshit in his reply on the 6-point formula, that is, with regard to allocation of special funds to the State. A point was raised by one of our hon. Members, Sri V. B Raju with regard to the allocation of funds. I request our friends to note what the Home Minister has stated:—"I am not in a position just now to mention or spell out figures. I will be exceeding my brief if I do so. But I would like to make a general assurance that this entire 6-point formula and scheme is based on the assurance from the Government of India that they are going to take special care and make a special effort and make social allocation so that the economic development and social development of this region can be accelerated to the satisfaction so far as possible, of all the backward areas of the State." The words used are these. There are three "specials" Unless the Central Government is going to come forward with adequate funds, it would not be possible for the present State Government to implement the 6-point formula to the satisfaction of one and all.

I would say only one word with regard to the Tribunal. The State Government must think twice before it goes in for a Tribunal. Even now it is open to the State Government to go thoroughly into

questions of these services and if it can adjust the various conflicting claims of the service personnel by giving additional amounts by way of increments, etc. let it do so because instead of incurring expenditure on the Tribunal which would cost not less than Rs. 15,000 to 20,000 per month, let us adjust the conflicting claims of personnel by giving increments, retirement benefits or advantages. But if the Tribunal is to be set up let it be located in the High Court.

శ్రీ కె. రంగదాస్ (కొల్లాపుర్) :—అధ్యక్షా, ఈ కాన్‌స్టిట్యూషన్ 32 వ అమెండ్‌మెంటు ఏదైతే పార్లమెంటుచేత అంగీకరించబడిందో అది నేడు శాసనసభముందుకు వచ్చింది. రాజ్యాంగము రచన తరువాత దాదాపు 23 సంవత్సరాలలో ఇది 32వ అమెండ్‌మెంటు. ఇంకొక అమెండ్‌మెంటు ఏదో తీసుకురాబోతున్నారు. 33వది. ఇందిరాగాంధిగారు ప్రధానమంత్రి అయినతరువాత ఎన్ని అమెండ్‌మెంట్సు తెచ్చారో చరిత్రలో ఏదేశములో కూడ ఇన్ని అమెండ్‌మెంట్సు తెచ్చి వుండరు అని నేను అనుకొంటాను. ఇతర ఫారిన్ కంట్రీసులో రాజ్యాంగానికి ఎంత విలువ వున్నదో దానికి వ్యతిరేకంగా మన రాజ్యాంగాన్ని మార్చడంలో దాని విలువను తగ్గించడంలో అంత ముందంజ వేస్తున్నారు. ఏ రాష్ట్రము చేయనటువంటి సాహసము రాజ్యాంగములో ఒక క్లాజును మనము మార్చడం అనేది శ్రీమతి గౌరవనీయ జయప్రదగారి విషయంలో ఈ శాసనసభ చేయడానికి సాహసించింది. కాబట్టి ఏ చిన్న విషయానికైనా రాజ్యాంగమును మార్చడంలో భారతదేశములో శాసనసభలు వెనుదీయడంలేదు. ఇటువంటి విధానము ప్రపంచంలో ఏదేశము పాలో అవుతున్నది లేకపోతే దీన్నిగురించి ఎవరైనా హర్షిస్తున్నారా అనేది మనము ఆలోచించకపోవడం చాలా విచారకరము. ఇది షట్‌సూత్ర పథకానికి సంబంధించిన అమెండ్‌మెంటు. ఈ షట్ సూత్ర పథకము అవలంబించినవారు మాలో మేము, తరువాత కేంద్రనాయకులతో చర్చించాము అనే యీ విషయాన్ని గురించి ఇంతకుముందు గౌరవసభ్యులు కొన్ని పాయింట్ ఆఫ్ ఆర్డర్సు లేవదీశారు. "మాలోమేము" అన్నప్పుడు, "మాలో మేము" అనేవారు ఈ పథకముద్వారా తెలంగాణకు ఆరు స్థానాలు లభింపజేసుకొన్న మంత్రివర్యులా. మరి ఆంధ్రకు 1:2 ప్రకారం లభింపజేసుకొన్న ఆంధ్రులా వీళ్లు కలసి మాలోమేము అనే నాయకులా లేకపోతే ఇక్కడ ఆంధ్రలోను. తెలంగాణాలోను ఉన్నటువంటి కాంగ్రెసు నాయకులా, ఇక్కడ తెలంగాణ ఏర్పాటుచేస్తామని, అక్కడ ఆంధ్ర ఏర్పాటు చేస్తామని ప్రజలను మోసముచేసిన నాయకులా దీనిని ప్రభుత్వము వివరించ వలసిందిగా కోరుతున్నాను. దురదృష్టవశాత్తు ఒక్క కాకాని దీన్నిగురించి మరణించారు గాని ఈ రోజు చల్లాసుబ్బరాయుడుగారు కడప కాల్పులలో చనిపోయివుంటే ఈరోజు వారికి ఈ మంత్రిపదవి దక్కివుండేదా ? వారు యీరోజు మంత్రిగా ఉండేవారా ? ప్రత్యేక రాష్ట్రం కావాలని పోరాటం చేసిన వీరులు, ఆంధ్రరాష్ట్రం స్థాపించనిదే మళ్ళీ నేను హైదరాబాదుకు రానని బేగ్ అండ్ బేండేజ్ తీసుకువెళ్ళినటువంటి ఉపముఖ్యమంత్రిగారు, ఆంధ్రరాష్ట్రాన్ని తీసుకురానట్లయితే ఆత్మాహూతి చేసుకొంటానని అన్నటువంటి ఉపముఖ్యమంత్రిగారు-పాపం. వారి మంత్రిపదవులు దక్కించుకోగలిగారు. దురదృష్టవంతుడు కాకాని వెంకటరత్నం ఒక్కరే మనలో లేరు. ఈ షట్‌సూత్ర పథకం కేవలం ఆరుగురి తెలంగాణా మంత్రులకు, 12 మంది ఆంధ్రమంత్రులకు లాభం చేకూర్చిందికాని, ఏజానికి

ఏ ప్రాంతానికి లాభం చేకూర్చలేదు. ఇది కేవలం చెత్తబుట్టలో వేయవలసిన కాగితంగానే దీనికి విలువ ఉన్నదని నేను మనవిచేస్తున్నాను. "స్థానిక అభ్యర్థులకు తగిన ప్రాధాన్యత ఇచ్చేందుకు వీలు కల్పిస్తూ.." అని అన్నారు. ఈ స్థానిక అభ్యర్థులు ఎవరో నిర్వచించే శక్తి "మాలో మేము చర్చించుకొన్న" ఆ నాయకులకు ఎందుకు లేకపోయింది ? ఈ స్థానిక అభ్యర్థులు—స్థానికులు—అన్నదానిని నిర్వచించే శక్తి, పరిభాష్యం చెప్పే శక్తి సెంట్రల్ గవర్నమెంట్‌కు లేకపోయిందా ? అని నేను ప్రశ్నిస్తున్నాను. కేవలం గారడీతో తెలంగాణా ప్రజలను మోసం చేయటానికి ఏర్పాటు చేసినటువంటి పథకం ఇది తప్ప వేరే ఇంకొకటి కాదు. ఆనాడు అష్టసూత్ర పథకాన్ని ప్రసాదించి పాములపాటివారికి పట్టాభిషేకం చేసింది. ఈరోజు షట్‌సూత్ర పథకం ప్రసాదించి జలగంవారికి జేజేధ్వనాలు పలుకుతోంది. చతుస్సూత్రపథకం ఎవరికి పలకాలో, ద్విసూత్రపథకం ఎవరికి పలకాలో ఏనాడు రాష్ట్రం విభజించబడాలో తెలియకుండా ఉంది. నిజంగా అటు ఆంధ్రులను ఇటు తెలంగాణా వాసులను అవమానపరచేవిధంగా యీ షట్‌సూత్రపథకం ఉన్నది తప్ప ఇది నిజాయితీగా, హృదయపరివర్తనతో ఏర్పాటుచేసిన పథకం మాత్రం కాదు. 85 మంది ఆంధ్ర శాసనసభ్యులు ఆనాడు ఆంధ్రరాష్ట్రాన్ని తెచ్చితీరతామని రాజీనామాలు కూడ కాంగ్రెస్‌కు ఇచ్చి చివరకు "మాలో మేము" అని తెచ్చిన యీ సూత్రాలు ఎవరికి ఇస్తున్నారు ? నిజంగా మీలో నిజాయితీ ఉన్నట్లయితే కాంగ్రెస్‌వాదులు మాలో మేము అనుకొన్నాము అని కాకుండా ఒక రౌండ్‌టేబుల్ కాన్ఫరెన్స్ ఏర్పాటుచేసి ఇతర పార్టీలకు కూడ అవకాశం ఇచ్చి, వారి అభిప్రాయాలు తెలుసుకొని ఆ ప్రకారం షట్ సూత్రపథకమో, అష్టసూత్ర పథకమో 11 దినాల పథకమో—అదేదో చేసినా బాగుండేది, అదేమీలేదు. మీ అంతట మీరు చేసుకొంటున్నారు. సెంట్రల్ గవర్నమెంట్‌లో కాంగ్రెస్ మెజారిటీ ఉంది. ఆ మెజారిటీతో మీరు చేసుకొంటున్నారు. ఈ షట్‌సూత్రం పథకంద్వారా ప్రశాంతత ఏర్పాడుతుందని యీ రోజు చాలా నీతులు పలుకుతున్నారు. రేపు మార్చి బడ్జెట్ సెషన్‌లోపల అనుకొన్నవారికి మంత్రి పదవులు ఇవ్వని మరునాడు వారే ఉద్యమం లేవదీస్తారు. ఆనాడు ప్రజలు అర్థం చేసుకోవాలి. వారి నాయకత్వం క్రింద మనం లాభపడతామా, లేదా, అన్నది అర్థం చేసుకోవాలి. ప్రజలు యీ షట్‌సూత్ర పథకాన్ని ఆమోదించటం లేదు. ఈ షట్‌సూత్రపథకాన్ని దేశంలో అన్ని వర్గాలవారు, విద్యార్థులు లాయర్స్, అందరు ఒప్పుకొన్నారు, ఆమోదించారు అన్నారు వారందరు ఆమోదించిన పథకం అది అని అన్నారు. మీతో పైరవీలు చేసుకొని, మీతో లాభపడే ఏ పదిమందో చెప్పినంతమాత్రమున అందరూ ఒప్పుకున్నారని చెప్పటం సక్రమమైనది కాదు. ఈ షట్‌సూత్రపథకం వచ్చిన మరు రోజే హైదరాబాద్ గోడలనిండా నక్సలైట్ వ్రాతలు కనబడ్డాయి. ఈ రోజు ఉస్మానియా యూనివర్శిటిలో నక్సలైట్స్‌కు ఉన్నటువంటి స్థానం ఇంకొకరికి లేకుండా పోయింది. పరిస్థితిని క్రమేణా మీ చేతులనుండి జారవిడుస్తూ అటు సెంట్రల్ గవర్నమెంట్ చేతులనుండి జారవిడుస్తూ చిట్టచివరకు రాష్ట్రాన్ని నక్సలైట్స్ పాలు చేయ బోతున్నారనేది స్పష్టము. ముల్కీ రూల్సును, రీజినల్ కమిటీని అమ్ముకొని మావాళ్లు మంత్రి పదవులు తెచ్చుకొన్నారు. 13 నవంబరు 1972 చిట్టచివరసారి ఇక్కడ తెలంగాణా రీజినల్ కమిటీ సమావేశమైనప్పుడు అటు కాంగ్రెసువారు, ఇటు

ప్రతిపక్షంవారు అందరు కలిసి ఏకగ్రీవంగా ఒక తీర్మానం చేశారు. ఆ తీర్మానం కొరకు ఒక కమిటీని వేసి ఢిల్లీ వెళ్ళి ప్రయత్నం చేయదలచినది. అక్కడకు వెళ్ళి ప్రయత్నం చేసే రోజుననే—దానికి చైర్‌మన్ అయిన రాజుగారు మద్రాసులో దానికి విరుద్ధంగా ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. మొత్తంమీద వారి ప్రయత్నం సఫలం అయింది. ఈరోజు వారు ఇక్కడ మంత్రిగా ఉంటున్నారు. ఈ రకంగా ప్రజలను శాబొటేజ్ చేస్తున్నటువంటి యీ లీడర్స్—వారిలో మేము సంప్రదించుకొని మేము సంతకాలు చేసి యీ షట్‌సూత్ర పథకాన్ని ఇచ్చాము అని అంటే—దీనికి ఎంత విలువ ఉన్నదో అర్థం చేసుకోలేక పోతున్నాను. రాజ్యాంగరీత్యా ఏర్పడిన రీజినల్ కమిటీ ఏకగ్రీవంగా చేసినటువంటి తీర్మానాన్ని బుట్టదాఖలు చేసిన వీరు 'మాలో మేము' చేసుకొన్నామని సగర్వంగా చెప్పుకొనే అర్హత లేదని మనవిచేస్తున్నాను. తెలంగాణా ప్రాంతం ఎంత బాక్‌వర్డుయో మేము పదేపదే చెప్పవలసిన అవసరం లేదు. నల్లభూములు ఉన్న ప్రతిచోటా గుంటూరువాళ్ళు తయారు. ప్రాజెక్టులు ఉన్న ప్రతిచోటా కృష్ణాజిల్లావాళ్ళు తయారు. 2, 3వందల సంవత్సరాలనుంచి తెలంగాణాలోని జిల్లాలు, తాలూకాలు అక్కడి ప్రజలు ఏమీ డెవలప్ కాకుండా, ఎందుకు ఏమాత్రం ఆస్కారం లేకుండా, అక్కడి ప్రజల రక్తమాంసాలతో యీ హైదరాబాద్ సిటీని డెవలప్ చేశారు, తీర్చిదిద్దారు. ఆంధ్రులు 1956 లో జంటిల్‌మెన్ అగ్రిమెంట్ చేసుకొని వచ్చారు. అప్పుడు యీ పట్టణానికి ఏదైనా విలువ కట్టి ఆ డబ్బును తెలంగాణా అభివృద్ధికి వాపసు ఇచ్చారా అని ప్రశ్నిస్తున్నాను. అది లేదు. రాష్ట్రంలో ముఖ్య పట్టణమైనటువంటి హైదరాబాద్‌లో మాకు సమానప్రతిపత్తి లేదా అని ఆగాదాపెట్టారు. ఏ ప్రజలైతే తమ రక్తం నుంచి భాగం పంచి యీ హైదరాబాద్ పట్టణాన్ని తీర్చిదిద్ది డెవలప్ చేశారో, దానియొక్క విలువ మీరు తెలంగాణా ప్రజలకు వాపసు ఇచ్చారా ? అది లేదు. తయారుచేసిన నైవేద్యం తినడానికి తయారై మీరు యీ రోజు మూడు సిద్ధాంతాలు వల్లిస్తున్నారు. మీరు యీ షట్‌సూత్రపథకాన్ని బాగా అమలు చేసే వారుకదా, యీ ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటులో 15 ఉద్యోగాలు వస్తే ఆ 15 ఉద్యోగాలు మీ ప్రాంతానికి ఎందుకు తీసుకొన్నారు ? ఇది కేవలం మసిపూసి మారేడుకాయ చేసే విధానము. ఇక్కడ కూర్చున్న శాసనసభ్యులందరు దీనిని ఆమోదించి యీ షట్‌సూత్రపథకానికి లోబడి ఉంటారని మీరు భావించవద్దు. అది ఉత్తకల్ల. రేపు బడ్జెట్ సెషన్ తరువాత మళ్లీ నినాదాలు యీ అసెంబ్లీలో బయలుదేరతాయి. ఈనాడు ప్రజలు సంతోషంగా లేరు. ప్రజలు పడుతున్న బాధలు, ఇంతకుముందు పడిన బాధలు మరువలేరు. నిజంగా మమ్మల్ని మీలో కలుపదలచుకొంటే. మా వాళ్ళకు సౌకర్యాలు ఎందుకు యివ్వటంలేదు ? రాజ్యాంగంలో రచించిన ప్రకారం తాబేదారు ఉద్యోగాలు—సబార్డినేట్ సర్వీసెస్‌కు మాత్రమే ఇక్కడివారికి రక్షణ ఉంటుందంటు న్నారు. అంటే తాబేదారు ఉద్యోగాలు తెలంగాణవారికి, హోదాదార్ ఉద్యోగాలు ఆంధ్రులకు—ఇదెక్కడి న్యాయం ? ఆంధ్రరాష్ట్రం కొరకు పోరాడిన మహావీరులలో మన రాజుగారు ఒకరు. వారు ఇక్కడ కూర్చున్నారు. వారు ప్రజలకు ఏదైతే వాగ్దానం చేశారో, ప్రత్యేక రాష్ట్రం సిద్ధించేవరకు నిద్రపోమని అన్నారో అది సాధించి తమ జీవితాన్ని సార్థకం చేసుకోవలసిందిగా కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

(Smt. D. Indira in the Chair)

Sri M. Narayana Reddy (Bhodhan) :—Madam Chairman, I would like to commend the Bill for the Consideration of the House. Before I submit on the merits of the Bill, I would like to mention that this Bill has come here for ratification under special circumstances, not in the normal course. Though the Bill does not need any ratification of this Assembly or for that matter, any Assembly, except for the matter relating to the establishment of a Central University, it involves amendment of term 63 in Seventh Schedule, which is in the Union List-Education-being the State subject. A central university is being established. For that limited purpose, this ratification is necessary and separate Bill will be introduced in the Parliament very shortly and that Act will come into force without any further reference to our Assembly for the establishment of the Central University, in our State.

This, as you know, Madam Chairman, in pursuance of clause 5 or point five of the Six Point formula, this Bill is being enacted. In this I would draw your kind attention to this. The purpose of the enactment is in order that, for the implementation of measures based on the principle, it does not give rise to litigation and consequent uncertainity, the Constitution should be suitably amended to the extent necessary conferring on the President an enabling provision in this behalf enabling legislation under Article 371 empowering the President to issue directives by way of orders containing all the details which are necessary for the effective implementation of the formula. So I whould only highlight some of the aspects of the formula which need little more elucidation or changes, if necessary. Before that, I would like to point out that every new formula proclaims the failure of past formula. It is the failure of faithful implementation of the past formula right from the beginning of gentlemen's agreement to the five point formula that has resulted in the formulation of the present formula. Therefore, it is very much necessary that this formula in form as well as in substance. is faithfully implemented and the responsibility for the implementation depends upon not only the political executives, but much more so in the day to day administrative appartus i. e., bureaucracy as well. Unless the bureaucracy co operates with the process of implementation, it would be very. difficult for implementation of any formula whatsoever. I would like to bring to your kind notice how we can avoid uncertainty and litigation in the implementation of the formula. With respect to the Development Board and Committees, I would like to submit in art. 371 when this was enacted for the purpose of constituting regional committees in Andhra Pradesh as well as Punjab art. 371 (2) relates to the Constitution of Development boards for the States of Gujarat and Maharashtra. Development Boards is not something new concept meant only for Andhra Pradesh. Development Boards for various States have been envisaged in the Constitution itself under the same art. and also recently by legislative enactment in Bihar and Bengal, Madhya Pradesh and other States also. So, in October itself I had taken up this matter with the then Home Minister Sri K. C. Pant, Minister of State for Home affairs that instead of bringing in . . . .

Sri S. Jaipal Reddy (Kalvakurthi): —Point of order, Madam. There is not a single Minister in the House.

Sri D. Venkatesam :—On behalf of the Government who is representing ?

మిస్టర్ చైర్మన్ :—సాగి సూర్యనారాయణరాజుగారు వస్తున్నారు.

శ్రీ సాగి సూర్యనారాయణరాజు :—చీఫ్ మినిష్టర్ గారు జవాబు చెప్పేటప్పుడు వారి పాయింట్స్ అన్నిటికి జవాబు చెప్పిస్తాము. కంగారు పడనక్కర లేదు.

Sri M. Narayana Reddy :—Madam Chairman, this Bill does away with Clause (1) of the article 371, while adding some clause in clause (2) of art. 371 when one goes, along with it goes the regional committee. In (2) you will kindly see:

" Notwithstanding anything in this Constitution, the President may by order made with respect to (the State of Maharashtra or Gujarat) provide for any special responsibility of the Governor for—

(a) the establishment of separate development boards for Vidarbha, Marathwada (and the rest of Maharashtra, as the case may be,) Saurashtra, Kutch and the rest of Gujarat with the provision that a report on the working of each of these boards will be . . . .''

What I suggested was to add the word 'Andhra Pradesh' in art. 371 (2) clause (a). Had a small word 'Andhra Pradesh' had been added by way of an amendment to clause (a) to 371 (2) there would not have been any necessity for the issue of G. O. or enactment or any legislation here for the functioning or composition of Development authority. Unfortunately this has not been done. This amounts to a sort of discriminatory legislation in the sense that a better statutory base and legal cover could have been provided as well to the Development Committees as was done already in these States and other States. That is one point.

Secondly, the Andhra Pradesh Urban Areas Development authority Bill has recently been introduced and referred to the Select Committee. This Six Point Formula envisages three Boards for three regions and City Development authority.

When we are constituting or proposing to constitute a Development Authority for the city by a statute, nothing prevented the State Government to bring these Committees as well as Board within the ambit of the statute passed by the Legislature. It would have been better if that had been done now. Even now there is enough time for enacting this legislation either by way of amendment or addition of word "Andhra Pradesh" in the constitutional clause or in the State.

The second about composition that has already been made. You will kindly see 21 Members have been nominated for each Board whereas the proportion of the representatives in various areas is something different. I may point out that in Coastal Andhra there are 135 Members, Rayalaseema 52 and Telangana 100. These are the Members of the State Legislative Assembly. The representation among these committees should have been or could have been in accordance with this principle instead of being uniform 21 in all the Committees, to provide adequate and effective representation bacause the formula is based on the element of non-discrimination or elimination of discrimination. Therefore, this kind of built-in discrimination however innocuously it might have been put there,

could be avoided. In the G. O. where the term of the Cemmittee is fixed it is said 2 years. That again makes it uncertain as to whether it would continue beyond 2 years or not. No term should be provided or mentioned in the G. O. or in the enactment. As long as the other provisions would continue these committees should also continue.

The other legal point I would like to draw your attention is to clauses 3,5 and 7 of the Bill. These three clauses put to-gether envisage the ousting of jurisdiction of the High Court on the one hand and on the other hand some sort of interference with the decisions of the tribunal. I can understand the ousting of the jurisdiction of the High Court under art. 226 but there does not seem to be any justification for the interference of the Government with the decisions of the tribunal because what is mentioned in the six-point formula does not envisage that. Here it is clearly mentioned in point no.4 of the six-point formula that the decisions of the tribunal shall ordinarily be binding on the State Government. Here there is no mention that the State Government can change the decisions of the tribunal even for any special reasons. We are governed by the doctrine of separation of powers under the constitution-judiciary, executive and legislature. And the parties before the tribunal are none else than the Government servent and the Government on the other side. So, it would be conferring powers to a party to the proceedings to interfere with the judgement which may not appear to be sound and it may be opposed to natural justice. and also to the basic principles of the Constitution. Therefore; that provision should not be there since we are ousting the jurisdiction of the High Court. On this point an objection was also raised in the Parliament. I have seen the proceedings of the Parliament and several Members have raised objection on this point. Besides this, the Bar associations and many advocates in our State are also very much agitated over this point.

About the regionalisation, I would say that regionalisation of services is much more important than any other measure, with respect to recruitment or any other matter, so far as services are concerned. 32 departments have already been approved by the Central Government long ago· The implementation of regionalisation was long over due· There is no mention either in the formula or in the book since it has already been approved which should have been implementted which will give more benefits to services and remove heart-burning. At the end, recruitment on one, we say that there is hardly any scope for fresh recruitment in the Government services. I entirely agree with that proposition. Therefore, we need not be very meticulous about mode of recruitment unless we ensure proper justice to all the sections. We have public undertakings, Electricity Board, R.T.C. etc, which have very large establishments, This should also be brought within the ambit of the Bill. The entire act has got Constitutional cover and it cannot be questioned by court. Therefore, it is very necessary to include the public undertakings also.

Then, how to ensure the implementation? Many emotional speeches were made on either side. Simple remedy is there in a very rational manner. Integration does not lie in any form; it lies in our mind and

as long as the bureaucratic thinking in regional problems is there, no formula can be helpful. If problems of services, promotions, backward regions are approached in an objective manner on the basis of justice and merit, I do not think there would be any grievence on any region so long as we think any regional problem without considerations of Andhra official, or Telangana official or Rayalaseema official or with respect to political offices or Chairmanship to different regions, etc. Therefore, I would also say that these political reservations either in the Cabinet or elsewhere region-wise should not be there. This kind of thinking we must discard if we really want success of the formula. Thanking you.

శ్రీ సి. వి. కె. రావు :—అధ్యక్షా, ఇప్పుడు యీ షట్సూత్ర పథకంపై చర్చ అని చెప్పి—నిజానికి, యిది ఒక మోసమని, మనకు మనం చేసుకోవడం. ప్రజలను చేయడానికి ప్రయత్నం చేస్తున్నామే మోసమని మొట్టమొదట నేను చెప్పవలసి ఉంటుంది. నా మిత్రులు సూర్యనారాయణరాజుగారు నావైపు దీర్ఘంగా చూస్తున్నారు. నాకు తెలుసు—ఎటువంటి పాత్ర తమ పార్టీ నిర్వర్తించిందో. అందుగురించే, ఎంతో సిగ్గుతో వారు నావైపు ఆ విధంగా చూస్తున్నారని భావిస్తున్నాను. నాకు తెలుసు—యీనాడు ఆంధ్రప్రజలు తమకు న్యాయం జరగలేదని, యిక పోతే, తెలుగు ప్రజలు తమను బానిసలుగా యీ పాలకులు చూశారని తీవ్ర ఆందోళనకు గురియైనప్పుడు—వాస్తవంగా ఈ ఆందోళనకు కారకులు ఎవరు? ఆందోళనమంచి ఏమి ఉద్భవించినది? దానిపైన సమాధానం చూడవలసి ఉంటుంది. తెలుగు ప్రజలు యీనాడు అనుభవిస్తున్న పేదరికానికి, కష్టాలకు కారకులు యీ పాలించే మంత్రులు కాదా? అని నేను అడుగుతున్నాను. తెలుగు ప్రజల కష్టాలకు కారకులు యీ పాలకవర్గం వెనుకవున్న తాబేదారులు కాదా? అని నేను అడుగుతున్నాను. ఈ లజ్జాకరమైన, సిగ్గుపడవలసిన విషయాన్ని చర్చించడానికి తాహతులేక, మాయదారి పద్ధతిలో—సమైక్యత సాధించాము, సమైక్యత సాధించాము అని అంటున్నారు. ఎక్కడ సాధించారు సమైక్యత? కలిగినవారి సమైక్యత కాదా? పదవులు ఆశించేవారి సమైక్యత కాదా? మోసపు రాజకీయాల సమైక్యత కాదా? సమైక్యత సాధించడమంటే—అన్నమో రామచంద్రా అని అరిచే బీద ప్రజలను రక్షించాలి. ఈ షట్సూత్ర పథకం కడుపుమాడే తెలుగువాడికి రక్షణ యిస్తుందా? కడుపుమాడే తెలుగువారిని రక్షించినప్పుడే సమైక్యత అనే మాటకు అర్థం వస్తుంది. సర్వీసులో వున్న అనేక మంది వ్యక్తులను విభజించి మాయదారి పద్ధతులతో ట్రిబ్యునల్స్ సృష్టించి, వారిని అణగద్రొక్కి, వారిపై పెత్తనం చేసే ముఠానాయకులు, మంత్రివరేణ్యులు యీ రాష్ట్రంలో బయలుదేరి, సమైక్యత అంటున్నారు. నేను చాలా మానసిక వేదనతో యీ విషయం చెప్పవలసి ఉంటుంది. వాస్తవంగా, ఏ ఉద్యమమైతే బయలుదేరినదో ఏ ఉద్యమములోనయితే మేము పాల్గొన్నామో, ఆ ఉద్యమమే యీనాడు దీనిపై సమావేశం కావడానికి కారణమని మనవిచేస్తున్నాను. ఈనాడు ఆంధ్ర శాసనసభ జరగడానికి వీలులేదు అని, ఏ నాయకుడు, ఏ పార్టీ వచ్చి—ఫాసిస్టు శక్తులు బయలు దేరినప్పుడు ఏ పార్టీ వచ్చి అడిగిందని అడుగుతున్నాను. ప్రజలను మోసగించడానికి, మేము ఉద్ధరిస్తామని 80 మంది కాంగ్రెసు నాయకులు తయారయినారు. అవునా, కాదా, అని నేను అడుగుతున్నాను. ఆంధ్ర ప్రజలు

కోరుతున్నది రాష్ట్రాన్ని చిన్నాభిన్నం చేయాలని కాదు. అయితే, నా మిత్రులు కొందరు ఎవరో ధనవంతులు వెళ్లిపోయి, దానిని చిన్నాభిన్నం చేయడానికి పూనుకున్నారని, యివి విచ్ఛిన్నకరమైన ఉద్యమం, ఉద్యమంలో అంతా కూడా పని పాటలు లేనివారు చేరారు అని కొంతమంది మిత్రులు—శాసన సభలోని మిత్రులు అంటున్నారు. అయితే యిది వాస్తవాన్ని తెలుసుకుని మాట్లాడడం కాదని నేను హెచ్చరించవలసి ఉంటుంది. ఎందుకంటే 1956 లో ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన నాటినుంచి-మా నాయకత్వంలో,పదవుల గురించి కీచులాడుకోవడం, పదవులను కొనుక్కొనడానికి, అమ్మడానికీ లాభసాటి వ్యాపారం సాగించేటప్పుడు సామాన్య ప్రజలను మరచిపోయి ప్రజలను మోసగించడం వలననే తెలంగాణాలో ఉద్యమం బయలుదేరింది; ఆంధ్రలో ఉద్యమం బయలుదేరింది. ఒక దశలో విడిపోదాం అన్నారు. పార్టీలు విడిపోవడం లేదా ? మీరు నలుగురు కలిసి కూర్చోలేని పరిస్థితులులేవా ? కాంగ్రెసుపార్టీ విడిపోయింది ; కమ్యూనిస్టుపార్టీ విడిపోయింది ; ఇప్పుడు వారు విడిపోదామన్నది ఎందుకు ? ఈ నాడు సామాన్యుడి పేరుతో మధ్యపెట్టే విధానం పనికిరాదు. నా ఇంట్లో నేను బ్రతుకుతాను అని అనడంలో తప్పేమిటి ? అసలు అట్లా ఎందుకు అనవలసివచ్చింది ?

శ్రీ వి. శ్రీకృష్ణ :—అక్కడ 400 మంది చనిపోయారు : ఇక్కడ కూర్చుని ఈయన రు.350 పుచ్చుకుంటున్నారు.......

శ్రీ సి. వి. కె. రావు :— మీకు మూడు లక్షలు వచ్చాయి. మహానుభావుడు పి. వి. నరసింహారావుగారిని పాతేశారు ; మూడు లక్షలు ఖర్చు పెట్టారు. స్పెషల్ సి. ఐ. డి. నన్ను ఎవరయితే అరెస్టు చేశారో ఆ సి. ఐ. డి. వారు చెప్పారు వారు మూడు లక్షలు పుచ్చుకున్నారని.

(సి. పి. ఐ. బ్లాకు నుండి పెక్కుమంది సభ్యులు ఒకేసారి మాట్లాడడానికి ప్రయత్నించారు.)

శ్రీ సి. వి. కె. రావు :-ట్రెజరీ బెంచెస్‌వైపు చూపిస్తూ, సి.పి.ఐ. సభ్యులతో మీరు వెళ్లి అక్కడ కూర్చుని వారిని సమర్ధించండి. వారికి లేని సిగ్గు మీకు ఎందుకు ఉండాలి ? దయచేసి.......

(రిపీటెడ్ ఇంటరప్షన్)

శ్రీ సి. వి. కె. రావు :— నా కామ్రేడ్స్‌ను నన్ను రెచ్చగొట్టవద్దని చెబుతున్నాను. వారి భాగవతం నాకు తెలుసు, నా భాగవతం వారికి తెలుసు... ...

శ్రీ వి. సత్యనారాయణ (పెనుగొండ) :—సి. వి. కె. రావుగారు మొన్నటి వరకూ వాళ్లతో—సుబ్బారెడ్డిగారు వాళ్లతో కలిసి చేసిన పనే కదా యిది.

శ్రీ సి. వి. కె. రావు :—ఇందిరాగాంధి శిష్యులమని చెప్పుకోడానికి సిగ్గులేదా ? సిగ్గులేదా అని అడుగుతున్నాను. దేశాన్ని నాశనం చేశారు. కార్మిక వర్గాన్ని నాశనం చేశారు. ఈ నాడు ఆంధ్ర దేశానికి సి. ఆర్. పి. వారిని పంపించింది ఇందిరా గాంధి కాదా అని అడుగుతున్నాను. (శ్రీ వి. శ్రీకృష్ణ, శ్రీ పి. సత్యనారాయణ, శ్రీ బి. ఎల్లా రెడ్డి తమతమ స్థానాలలో లేచిరి) నా కామ్రేడ్స్‌ను నా మాట విని కూర్చోమని చెబుతున్నాను.

శ్రీ వి. శ్రీకృష్ణ :—ఉక్కు ఫ్యాక్టరీ యాజిటేషను సందర్భంలో మేమంతా రాజీనామా చేశాము. మేము ధైర్యంగా చేశాము. ఏమీ లేకుండా, నెలకు 350 రూపాయల జీతం తీసుకొని కూర్చున్న మనిషి మాకు చెబుతారేమిటి? ... ... ....

శ్రీ సి. వి. కె. రావు :—నేను వారిని బాధ పెట్టదలచుకోలేదు. వారిని కూర్చో మనండి. 5 పాయింట్ ఫార్ములా తెచ్చినప్పుడు ఏమైపోయారు ? వీరేమైపోయారు ? వెంగళరావుగారేమైపోయారు, రాజుగారేమైపోయారు ? నాయకులేమైపోయారు ? కమ్యూనిస్టు పార్టీ ఏమైపోయింది ; సి. ఆర్. పి. ని పంపిస్తారా ? (శ్రీ ఓ. పుల్లారెడ్డిగారి నుంచి ఇంటరప్షన్ )

శ్రీ జె. వెంగళరావు :—వారూ వారూ పోట్లాడుకుంటున్నారు అసలు ఏమిటి ?

శ్రీ సి. వి. కె. రావు :—ముఖ్యమంత్రిగారు అక్కడ నవ్వుతూకూర్చుంటే ఇక్కడ వీరు నన్ను రెచ్చగొట్టారు ... ... ...

శ్రీ వి. శ్రీకృష్ణ :—ఇందులో ముఖ్యమంత్రిగారికి కూడా బాధ్యత ఉన్నది. విద్యార్థులంతా—వారితో భజన చేసి రాజీనామా చేయమంటే ... ...

శ్రీ సి. వి. కె. రావు :—మర్యాద, మంచి పాటించాలి. నేను మాట్లాడే టప్పుడు అడ్డు పడకూడదు.

శ్రీ పి. సత్యనారాయణ :—మర్యాద, మంచి మీదగ్గరనుంచి... ... ... ...

శ్రీ జె. వెంగళరావు :—నేను తమ ద్వారా శ్రీకృష్ణగారికి మనవి చేస్తున్నాను. రావుగారిని మాట్లాడనీయండి, ఎన్ని చెప్పినా వారు చివరకు మమ్ములనే సపోర్టు చేస్తారు.

శ్రీ సి. వి. కె. రావు :—ఎంత నమ్మకం వారికి ? అట్లా కబుర్లు చెప్పే పదవులు సంపాదించారు. కానీ వారి మాటలు నాముందు చెల్లవు. నేను ఫస్టు వార్నింగు, సెకెండు వార్నింగు, థర్డు వార్నింగు యివ్వదలచుకోలేదు. కానీ నేను ముఖ్యమంత్రిగారికి కూడా లోకువేనా. ఇక్కడ మావాళ్లకు లోకువ అయితే సరే. ఆయనకు కూడా లోకువ అయితే — నా టైము అయిపోతోంది.

శ్రీమతి టి. ఎన్. అనుసూయమ్మ :....ఇప్పటికే వారి టైము అయిపోయింది.

శ్రీ సి. వి. కె. రావు :—ఇక నేను ఆడవారితో దెబ్బలాడాలి కాబోలు..

( నవ్వులు )

6 పాయింట్సు ఫార్ములా వెంగళరావుగారిని ఆధిపత్యంలో పెట్టడానికి వచ్చింది. నేను చూచాను గతంలో. గతంలో వచ్చిన దానికి బ్రహ్మానందరెడ్డిగారి హయాములో ఆయన చాలా ఇరకాటంలో పడిపోయారు.........

శ్రీ జె. వెంగళరావు :—వారు నన్ను గురించి మాట్లాడడం కంటె 6 పాయింట్ ఫార్ములా గురించి మాట్లాడితే బాగుంటుంది.

శ్రీ సి. వి. కె. రావు:—6 పాయింట్ ఫార్ములా అంటే వెంగళరావుగారు, వెంగళరావుగారంటే 6 పాయింట్ ఫార్ములా. జంటిల్‌మన్సు ఎగ్రిమెంటు ఒకప్పుడు

పుట్టింది, అది సంజీవరెడ్డిగారి గురించి పుట్టింది. లీడర్సు ఎగ్రిమెంటు బ్రహ్మానంద గారి గురించి పుట్టింది. 8 పాయింటు ఫార్ములా పి. వి. నరసింహారావుగారిని గురించి పుట్టింది. ఇప్పుడు 6 పాయింట్ ఫార్ములా వెంగళరావు గారిని గురించి బయలుదేరింది. దీనిని పరిశీలించడమంటే—ఇది 32 వ ఎమెండుమెంటు స్వరూపంలో వచ్చింది. అది చెప్పకుండా ఎందుకు మమ్మలను ఏడిపించడం, యీ దేశాన్ని మోసగించడం, వారిని మోసగించుకోవడం? ఈ స్టేటుమెంటు దేనిని గురించి? 6 పాయింట్ ఫార్ములా ఒకటి, క్లారిఫికేషన్ ఆన్ 6 పాయింట్ ఫార్ములా ఒకటి. ఇందులో ఆరు పాయింట్సు ఉన్నాయి. ఒక పాయింటు అన్‌డెవలప్డు ఏరియాను డెవలప్ చేస్తామని. ఈ పాయింటు యిందులో లేకపోతే డెవలప్‌మెంటు చేయరా అని నేను అడుగుతున్నాను. కనుక వారి ఉద్దేశం అంతా—మోసమన్నమాట. ఇంతకు ముందు చేయలేదన్నమాట. రెండవది, విద్యార్థులకు స్కూల్సులో స్థానం ఉండేటట్లు—సెంట్రల్ యూనివర్శిటీ స్థాపిస్తామన్నారు. ఇది వరమా? ఇది లేకపోతే చేయరా? ఇదంతా మమ్మలను మోసగించడం, వారిని మోసగించుకోవడం అన్నమాట. ఏదో మంత్రులు అయిపోయారు......ఉద్యోగాల విషయంలో లోకల్ క్యాండిడేట్ అన్నారు. ముల్కీ అంటే కూడా లోకల్ క్యాండిడేట్ కదా. ముల్కీ, లోకల్ క్యాండిడేట్ అనేది ఒక పదానికొకటి సబ్‌స్టిట్యూట్. అంతకంటే ఏమిలేదు. హైపవర్ ట్రిబ్యునల్ అన్నారు విద్యార్థులను అట్లా మాయచేయడానికి, ఉద్యోగులను యిట్లా మాయ చేయడానికీ పూనుకున్నారు. ట్రిబ్యునలు పెట్టారు. Fundamental principle of collective bargaining is being affected. Your tribunal is a weapon in order to wreak vengeance against the Govenment employees. You are successful there. That is a point. You know pretty well that in the entire State it is the working man, the working people that have taken up the cause of justice and fairplay. That cannot be done. We will have our own Government, That is the rule. That was their principle. The above approach would render the continuation of Mulki Rules and Regional Committee unnecessary. 6 పాయింట్ ఫార్ములా ఉన్నది. ముల్కీ రూల్సు అన్‌నెససరీ కనుక—ఇందులోనే ఉన్నది. 5 పాయింట్సులోనూ ఉన్నది కాబట్టి—ఇంతకంటే మోసం ఏమైనా ఉన్నదా? ముల్కీ రూల్సు, రీజినలు కమిటీ—యీ ఎప్రోచ్ అన్‌నెససరీ అంటే 5 పాయింట్సు మామూలుగా పెట్టారన్నమాట. ఇందుకోసం—అక్కడ 400 మందిని చంపించారన్నమాట. ఆ సంఖ్య గురించి ఇప్పుడు నేను చెప్పదలచుకోలేదు. దానికి ధనవంతులు కారణమా. ఎవరు కారణం? శాసనసభ్యులు, నాయకులుగా వున్నవారు ప్రజల మధ్యకు వెళ్లి నచ్చచెప్పవచ్చుకదా. అది చేయలేదు. దీనినుంచి యివాల్వు అయింది యీ అమెండుమెంటు. వాస్తవంగా చూచినట్లయితే యీ ఎమెండుమెంటు మాయదారి ఎమెండుమెంటు. సిగ్గుతో తలవంచుకొని, పదవులలో వుంటూ అప్పుడప్పుడు ప్రజలను పీడిపించకండి, ప్రజలను మాడ్చకండి, యిది ధర్మం కాదు అని చెబుతున్నాను. శాసనసభ పని చేసేటప్పుడు నిజాయితీతో, ధర్మంతో, న్యాయంగా ప్రవర్తించవలసి వుంటుందని హెచ్చరిస్తూ, యీ మాయదారి మాటలనుగురించి మాట్లాడవద్దని అవతలిప్రక్కవారికి హెచ్చరిక చేస్తున్నాను.

శ్రీ జె. వెంగళరావు :—మాయదారి మాటలు మాటలాడవద్దంటారా?

శ్రీ సి. వి. కె. రావు ;—అవి మాయదారి మాటలు, మాయదారి పత్రాలు.

శ్రీ విజయ శిఖామణి (తిరుపతి) :—అధ్యక్షా, ఆంధ్రరాష్ట్రం అవతరించినప్పటినుంచి యీనాటివరకూ విప్లవాలతోనూ, ఘోరమైన రక్తపాతంతోనూ ఉంటున్న యీ రాష్ట్రాన్ని సుస్థిరంగా సమైక్య రాష్ట్రంగా రూపొందించడానికి, భారత దేశ చరిత్రలోనే యీ రాష్ట్రాన్ని ఉన్నత రాష్ట్రంగా రూపొందించడానికి, రాష్ట్రంలో ఏర్పడిన కలతలను పోగొట్టి, చక్కని ప్రణాళికాబద్ధమైన పురోభివృద్ధి సాధించడానికి నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించడానికీ, వెనుకబడిన ప్రాంతాలనభివృద్ధి చేయడానికి ఉద్దేశించబడి ఈ ఆరు సూత్రాల పథకం రూపొందించడం జరిగింది. ఈ ఆరు సూత్రాల పథకాన్ని నేను హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను రాజకీయంగా మన రాష్ట్రానికి పటిష్టతను చేకూర్చడమే కాక, మన రాష్ట్రాభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ప్రణాళిక, అభివృద్ధి బోర్డులను వేయడంకూడా ఎంతో సమంజసంగా ఉంది. ఈ సందర్భంలో నేనొక చిన్న సలహా ఇస్తున్నాను. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికై బోర్డులను వేసారు. ఫైనాన్సు కమిషన్ అనేది దేశం మొత్తంమీద వేస్తున్నారు తప్ప రాష్ట్రాలకు ఫైనాన్సు కమిషన్స్ అంటూ లేవు. మిని స్టీలు ప్లాంటు మాదిరిగానే మిని ఫైనాన్సు కమిషన్ రాష్ట్రానికి కూడా ఉంటే బాగుంటుంది. రాష్ట్ర ఆర్థిక వనరుల గురించి ఆరు సూత్రాల పథకం అమలు గురించి పరిశీలించి ఆర్థిక వనరులు సమీకరించి సూచనలు చేయడానికి ఉపయోగపడుతుంది. రాష్ట్ర పురోభివృద్ధికికాని వెనుకబడిన ప్రాంతాల పురోభివృద్ధికి కాని ఇటువంటి మిని ఫైనాన్సు కమిషను చాలా అవసరమని నేను భావిస్తున్నాను. సమైక్యత సాధించడానికి కేంద్ర విశ్వవిద్యాలయాలు నెలకొల్పడానికి నాయకులు పూనుకోడం, దానిని కాంగ్రెసు నాయకులే కాక ప్రతిపక్ష సభ్యులు తమ కక్షలను మాని సహకారం ఇవ్వడానికి పూనుకున్నందుకు నేను అభినందిస్తున్నాను. అది శుభసూచకమని నేను భావిస్తున్నాను. నిరుద్యోగులైన విద్యార్థులు రోడ్లవెంబడి తిరుగుతున్నారు. పరిశ్రమలను నెలకొల్పు తామనే నినాదంతో ఆరు సూత్రాల పథకాన్ని తయారుచేసారు. హైదరాబాదులో సెంట్రల్ యూనివర్శిటీ పెడతామని అన్నారు. దానికి మీడియం ఆఫ్ ఇన్‌స్ట్రక్షన్ ఏమిటి అనే విషయం ఉంది. ముఖ్యమంత్రిగారు ఇంగ్లీషు మీడియం యూనివర్శిటీ అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో ఇంగ్లీషు, దేశ స్థాయిలో హిందీ, రాష్ట్రస్థాయిలో తెలుగు మనం ప్రవేశపెట్టబోతున్నాం. త్రిభాషా సిద్ధాంతాన్ని మనం దేశవ్యాప్తంగా అంగీకరించినప్పుడు ఈ కేంద్ర యూనివర్శిటీలో త్రిభాషా సిద్ధాంతానికి అనుగుణంగా ఏర్పాటుచేయాలని నేను కోరుతున్నాను. ఈ యూనివర్శిటీ మనకు ప్రసాదించబడిందంటే అందుకు ముఖ్య కారణం ప్రధాని ఇందిరాగాంధీ. దానికి మన నాయకులు దోహదం చేసారు. ఈ యూనివర్శిటీకి ఇందిరాగాంధి పేరు పెట్టడం ఎంతయినా సమంజసంగా ఉంటుందని నేను భావిస్తున్నాను. నా సూచనను ముఖ్యమంత్రిగారు తదితర పార్టీ సభ్యులు ప్రతిపక్ష సభ్యులు దృష్టిలో పెట్టుకుని ఆమోదించాలని కోరుతున్నాను. పొట్టి శ్రీరాములుగారి ఆత్మార్పణ ఫలితంగా ఆంధ్ర రాష్ట్రం ఏర్పడి ఎన్నో విప్లవాలు వచ్చినా ఆంధ్రప్రదేశ్ సమైక్యంగా ఉండే అవకాశం నిలబెట్టుకున్నాం కనుక ఆంధ్ర ప్రదేశ్ పేరు కూడా విశాలాంధ్ర అని మారిస్తే మూడు ప్రాంతాల ప్రజలలోను విశాల భావాలు కలగడానికి విశాలమైన ఆలోచనలు చేయడానికి విశాలదృష్టి అలవర్చుకోడానికి వీలుగా ఉంటుంది. కనుక ఆ విధంగా పేరును మార్చాలని కోరుతున్నాను. మనం మహోన్నతమైన విప్లవాలను సృష్టించుకున్నాం. వాటివల్ల మన పురోభివృద్ధి కుంటుపడకూడదు.

నిర్మాణాత్మకమైన పద్ధతిలో ఏ విప్లవాన్ని ఐనా చేయాలి. పరిశ్రమలు పెట్టడం విషయంలో నేను ఒకటి చెప్పవలసి ఉంది. పరిశ్రమలు పెట్టేప్పుడు సాధారణంగా పట్టణ ప్రాంతాలలో పెడుతున్నాం. రూరల్ ఏరియాస్‌ను కూడా దృష్టిలో పెట్టుకోవాలని కోరుతున్నాను. నాలుగున్నర కోట్ల ప్రజలు ఏ పరిస్థితిలో ఉన్నారో దృష్టియందుంచుకుని ముఠా తత్వాలకు రాజకీయ కక్షలకు అతీతంగా వ్యవహరించి ఆరు సూత్రాల పథకాన్ని అమలు చేయడానికి అందరం కలిసికట్టుగా పని చేయవలసిన అవసరం ఉంది. ఈ నాడు అందరూ సమైక్యత గురించే చెబుతున్నారు. ఆ నాడు వీధుల వెంబడి తిరిగిన వారు ఈ నాడు సమైక్యత అంటున్నారు. మంచిదే కాని ప్రజా సమితులు ఇంకా రద్దు కాలేదు. తెలంగాణా ఫోరం కాని ఆంధ్ర ఫ్రంటు కాని ఈ నాటికీ రద్దు కాలేదు. అవి రద్దు కాకుండా సమైక్యత అంటె ఎట్లా వస్తుంది? వానిని రద్దు చేయడం అవసరం. ఆరు సూత్రాల పథకం పేరున ప్రమాణాలు చేస్తూ ఆ ఫ్రంటులు, ఫోరం అట్లాగే ఉంటే ఎట్లా జరుగుతుంది? ముఠా తత్వాలకు కుల తత్వాలకు అతీతంగా పని చేయాలంటే ఇటువంటి ఫ్రంటులు పోవాలి. వెనుకబడిన వర్గాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. వారి పురోభివృద్ధి సాధిస్తున్నాం అన్నంత మాత్రంచేత చాలదు. విశాల దృక్పథంతో ముందడుగు వేసినప్పుడే ఇది అమలు అవుతుంది. ప్రతిపక్షంలోని కమ్యూనిస్టులు కూడా దీనిని బలపరుస్తున్నారు. అందరి సానుభూతి సహకారాలతో మీ నాయకత్వం క్రింద దీనిని సాధించగలమని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. జనార్దనరెడ్డి (కమలాపూర్) :—అధ్యక్షా, కొంత థియరిటికల్ బేసెస్‌మీద మాట్లాడాలి అనుకుంటున్నాను. ప్రాక్టికల్ సైడ్ ముఖ్యమంత్రిగారే చూసుకుంటారు.

శ్రీ జె. వెంగళరావు :—రంగదాసుగారు, జనార్దనరెడ్డిగారు సందిగ్ధావస్థలో పడ్డారు.

శ్రీ కె. రంగదాసు :—లేదు, స్పష్టంగానే చెబుతాం.

శ్రీ సి. వి. కె. రావు :—ఆ సందిగ్ధావస్థ కూడా వెంగళరావుగారి మహిమే.

శ్రీ పి. జనార్దనరెడ్డి :—మార్క్స్ చెప్పినట్లు ఉన్నవారు, లేనివారిమధ్య అగాధం-హేవ్స్ అండ్ హేవ్ నాట్స్—వస్తున్నది. అది సత్యం. కులాల ప్రాతిపదికమీద తగాదా వస్తున్నది. రీజినల్ బేసిస్‌మీద తగాదా వస్తున్నది. వీటిని చరిత్ర కూడా రుజువు చేస్తున్నది. కాదనలేము. యుద్ధాలు జరిగాయి అందుకే. కొట్లాటలు జరిగాయి అందుకే. ప్రత్యేక తెలంగాణా మహాసభ వరంగల్లులో డిసెంబరు 1973 న జరిగింది. దాని సావనీరు నుంచి చదువుతున్నాను. దాని అధ్యక్షులు శాసనసభ్యులు శ్రీ టి. పురుషోత్తమరావుగారు. జె. రామేశ్వరరావుగారు పార్లమెంటు మెంబరు, పెద్ద ఇంటలెక్చువల్. ఆయన సేవ దేశానికి చాలా అవసరం. వారు మాట్లాడుతూ The people of Telangana, for some reason which I do not know and I cannot explain, feel the need to assert and to demand the recognition of their separate identity. It is for sociologists and social scientists to give or find an explanation. ఇది చాలా ముఖ్యమైన విషయం. For 20 years they have been asking for a separate State in the Union of India. Telangana is not a new area. It is an old area and the

people are ancient people. They have had linguistic and cultural links with the people of surrounding area. One hears of Telangana even in Ashoka edicts. Trilinga Desa is modren Telangana. Andhra Pradesh is something different. అందుకే శివసేన్ దేశస్థుడు మనం అందరం కలవాలి, కలుస్తాం. ఇమోషనల్ ఇంటిగ్రేషన్. లాంగ్వేజి బేసిస్ అనేవి కుప్ప అబద్ధమని చరిత్ర రుజువు చేస్తున్నది. ఒక మాట మాత్రం సత్యం. It was only and very briefly under the 'Nizamate' between 1760 and 1800. ఈ 40 సంవత్సరాలు మాత్రమే చరిత్రలో రాయలసీమ, సర్కారులు, తెలంగాణా కలిసి ఉన్నవి. ఆ ప్రాంతం వారికి ఈ ప్రాంతం వారికి అగాధమైన భేదం ఉందని మనవిచేస్తున్నాను. ప్రత్యేక తెలంగాణా, ప్రత్యేక ఆంధ్ర ఉద్యమాలు సంగతి మనకు తెలుసు. ప్రత్యేక ఆంధ్ర నాయకుడు సుబ్బారెడ్డిగారు ఢిల్లీకి వెళ్లినప్పుడు జరిగిన ఉదంతం Indian Express ప్రొద్దుటూరు నుంచి రిపోర్టు ఈ విధంగా ఉంది. Mr. Subba Reddy said that though as "a leading criminal lawyer for over 20 years" he did his best in arguing the case for bifurcation. When he met Mrs. Indira Gandhi, he had 'lost the case all for a smile". ఇంత పెద్ద ఉద్యమాలు నడిపి ఇంత దక్ష సౌలభ్యం తో తడిసిన తరువాత దీక్షతో కూడిన పనులను చిరునవ్వుకు వదులుకుంటే ఈ దేశం గతి ఎట్లా ఉంటుందో విచారించవలసి ఉంది. She had assured all-out assistance for the development of the backward areas in the State. Thus the case was lost all for a smile, he added.

ఎంత ఎంఫాటిక్‌గా ఎంత సంతోషంగా చెబుతున్నారో చూడండి. ఇందిరా గాంధిగారి నవ్వులో ఏమి మహిమ ఉందో అర్థం కాకుండా ఉంది. ఇందిరాగాంధీగారు 1969 లో, 1970 లో ఎన్నో ప్రామిసెస్ చేశారు. అట్లానే డొమిసైల్ నాన్-డొమిసైల్ వర్సన్సు Regarding Domicile conditions etc.. it was said, "All non-domiciles who have been appointed either directly or by promotion or by transfer to posts reserved under A. P. Public Employment Act, there have been some complaints that employment has been obtained on the basis of false domicile certificates. The Government will arrange to enquire into such complaints. అధ్యక్షా, మీరు ఉద్యోగాల విషయం మాట్లాడకూడదు అది చిన్న విషయమని. మీరే చూస్తున్నారు. పెద్ద పెద్ద డామ్సు కన్‌స్ట్రక్షనులో ప్రాజెక్టు కన్‌స్ట్రక్షనులో కరప్షను రిపోర్టు అసెంబ్లీలో వస్తున్నాయి, పోతున్నాయి. నిన్న నేను షేక్ అబ్దుల్లాగారితో రెండు నిముషాలు మాట్లాడటం జరిగింది. Election is the biggest source for corruption ఆంధ్రులు తెలంగాణా పాలించిన పామినేటు చేస్తున్నారంటే ఆంధ్ర ఆఫీసర్సు గౌరవ సభ్యులు చదివినట్లు 90 ఐ. ఏ. యస్. ఆఫీసర్సు. శెక్రటరీలు, జాయింట్ శెక్రటరీలు అంతా వారే నిండిపోయినారు. దానిలో నిన్న నాగార్జునసాగర్ కెనాల్ రిపోర్టు పెట్టినారు. దానిలో ఆంధ్ర నాయకులు ఆంధ్ర ఆఫీసర్సు కలిసి డబ్బు సంపాదించి తెలంగాణాలో పీడనం ఉంది కనుక వారిమీద పెత్తనం చేయడానికి ఉపయోగించడానికి పనికి వస్తుంది. అది కాదనే విషయం కాదు. 18 సంవత్సరాల చరిత్ర రుజువు చేస్తున్నది. అట్లానే నైంటీన్త్ అకార్డు ఎందుకని ఒప్పుకొన్నారు; దానిని కూడా వారు సీల్డు కార్చారు. It was added; "a number of measures to accelerate the pace of development and expansion of employment opportunity in Telangana are being taken."

అయితే 1970 లో ఇందిరాగాంధీగారు పార్లమెంటులో ఉపన్యాసం చేశారు. మినిస్ట్రీ ఆఫ్ హోం అఫెయిర్స్ ఒక సర్క్యులర్ యిస్యూ చేసినది. The Ministry of Home Affairs said, "positive measures are being taken for the accelarating the pace of development in Telangana." అని. అయితే 1970 నుంచి 3 సంవత్సరాలలో తెలంగాణా అభివృద్ధి అయినదని ఇందిరాగాంధీగారు అనుకుంటే చాలా శోచనీయం అయిన విషయం, అవాస్తవమైన విషయం. తెలంగాణా రీజియనల్ కమిటీ తీసివేశారు. ముల్కీ రూల్సు తీసివేశారు. మాకు ఎన్నో అన్యాయాలు జరిగాయి.

శ్రీ సి.వి.కె. రావు :—తీసివేయలేదు. ప్రత్యేకంగా యింకో రెండు అదనంగా యిచ్చారు అంతే.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :— మంత్రిపదవులను 6 : 4 రేషియోలో పంచారు. రాయలసీమకు పోతే సర్కారు జిల్లాలకుపోతే యింక తెలంగాణాకు మిగిలింది ఒకటే. అక్కడ కూడా అన్యాయం జరిగింది. ఆంధ్రులలో ఇంటిలిజంటు ఉన్నవారు ఎక్కువ, మెనోవరింగు ఎక్కువ చేస్తారు. తెలంగాణావారికి అది సాధ్యం కాదు. శ్రీకృష్ణ గారు చెప్పినట్లు కమిటీలలో స్కీమ్సు ప్రిపరేషనులో ముఖ్యమంత్రిగారు ప్రజానాయకులను అపోజిషను వారిని పెడతాం అన్నారు. ఇప్పటికిప్పుడే ప్రజాప్రతినిధులను పిలవలేదు. ఎలక్ట్రిసిటీ బోర్డులో 12 ఉద్యోగాలు ఆంధ్రావారికే అయిపోయాయి. ప్రజాప్రతినిధులను పిలవకుండానే సిక్స్ పాయింట్ ఫార్ములా చర్చించారనడం, ఉద్యోగాల విషయం ఖాతరు చేయకపోవడం ఈ రెండు విషయాలు శోచనీయంగా ఉంది. ఈ విషయంలో తెలంగాణా ఎన్.జీ.ఓల నాయకుడు రామకృష్ణారెడ్డిగారు స్టేటుమెంటు చేస్తూ సిక్స్—పాయింటు—ఫార్ములా ఒప్పుకొనేదిలేదు, బైఫర్కేషనుకు సిద్ధముగా ఉన్నాం, బైఫర్కేషను అయి తీరుతుంది తెలంగాణా ఎన్.జి.జీ.ఓస్, విద్యార్థుల ప్రతినిధులు, తెలంగాణా కార్మికులందరు ఏకమయ్యే అవకాశం మళ్లా ఉందని చేసిన హెచ్చరికను సభ దృష్టికి తెస్తున్నాను. ఇక్కడ కూర్చొన్న నాయకులందరు దానిని స్టడీ చేసి మాత్రం మాట్లాడాలని చెబుతున్నాను. ఏదో ఎవరికో భయపడి ఈ ఫార్ములాను ఒప్పుకోకూడదని బైఫర్కేషను తప్పదని మనవిచేస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ టి.పురుషోత్తమరావు:—అధ్యక్షా, ఈ షట్సూత్ర పథకాన్ని ఆంధ్రప్రదేశ ప్రజల యొక్క అటు ఆంధ్రప్రాంతంగాని ఇటు తెలంగాణా ప్రాంతంగాని అక్కడ ఉండే ప్రజల యొక్క సమస్యల పరిష్కారానికి ఈ 6 సూత్రాలు సరిపోతాయని వాటి ప్రతిని మన ముందుఉంచి చర్చ జరుగుతున్నది. దీనిని జాతీయ దృక్పధంలోగాని చారిత్రిక రాజకీయ దృక్కోణాలనుంచి పరిశీలించినప్పుడు యిటు తెలంగాణా ప్రజలకు గాని అటు ఆంధ్ర ప్రాంత ప్రజలకు గాని ఈ షట్సూత్ర పథకం సమస్యలను పరిష్కరించే విధముగా ఉందా అని అడుగుతున్నాను. ఈనాడు జాతీయ దృక్పధంతో ఆలోచించినా యింతకు ముందు ఓంకార్‌గారు మాట్లాడిన భావనలతో ఏ విధముగాను ఏకీభవించలేను. ఇప్పటి వరకు భారతజాతి గుర్తించలేని విషయం మనం జాతి యొక్క చరిత్రను అవగాహన చేసుకుంటే విభిన్న భాషలు, విభిన్న మతాలు, విభిన్న సంస్కృతులు ఆచారాల కూడలి అని విభిన్నత్వంలో ఏకత్వం స్పందించిన జాతిఅని గుర్తించకుండా కేవలం రాజకీయ తొందరలో పొలిటికల్ ఎక్స్‌పీడియన్సీలో ఈ ఆరు సూత్రాల పథకాన్ని మనం

పరిష్కారమార్గం అనుకుంటే ఇది మాత్రం సరిపోదని తమ ద్వారా సభకు మనవిచేస్తున్నాను. అంతేకాదు ఈనాడు ఏదయితే 1969 నుంచి 1973 వరకు నడచిన పవిత్రమైన రెండు ఉద్యమాలే కాకుండా 1956 నుంచి ఇవ్వాల్టిరోజువరకు ఆంధ్ర ప్రదేశ్ యొక్క ప్రజల యొక్క తెలంగాణా ఆంధ్ర ప్రజల అనుభవాన్ని దృష్టిలో ఉంచుకున్నా అనుభవ పూర్వకంగా ఈ సమస్యను ఈనాడు ఈ ప్రాంతాలలో వ్యక్తుల యొక్క హ్యూమన్ సెంటిమెంటును అర్థం చేసుకోవాలన్నా సరియైన అవగాహన ఉన్న రిపోర్టు ఏదయినా ఉందాఅని అడుగుతున్నాను. 1956 కు పూర్వం ఎస్. ఆర్. సి. అక్టు ఫజుల్ అలీ కమీషను ద్వారా ఆనాడు మంచి మేధావులు కమీషనులో క్షుణ్ణంగా ఆలోచించి తెలంగాణాలో ఆంధ్రలో జిల్లాలలో ప్రజలతో వివిధ రంగాల ప్రజలతో మాట్లాడి తెలంగాణా ప్రాంతం ఆంధ్ర ప్రాంతంతో కలవడం తెలంగాణా ప్రాంత ప్రజలు సమ్మతంగా లేరు, తెలంగాణా ప్రజలకు ఎక్స్‌ప్లాయిటేషనుగా ఉంటుందని చెప్పినట్టి ఎక్స్‌పర్టు ఒపీనియన్ ఉంది ఈ నాడు అటువంటి ఎక్స్‌పర్టు స్టడీ గాని ఎక్స్‌పర్ట్ ఒపినియన్ గాని ఏదయినా ఉందా అని అడుగుతున్నాను. మొన్న సిక్స్ పాయింటు ఫార్ములా మీద ఆంధ్రా నాయకులను తెలంగాణా నాయకులను కలిసి మాట్లాడుకున్నాం. అనేటటువంటి ఈ మాటలకు బేస్ ఏమిటని అడుగుతున్నాను. అటువంటి స్టడీ జరిగిందా? కనీసం అటువంటి అప్రోచ్ ఉందా? వారనుకున్న పరివర్తన మానసికంగా వచ్చిందా అనేది చూశారా? 1956 నుంచి తెలుగు భాష మాట్లాడేవారు తెలుగు ప్రజల మధ్య వైషమ్యాలు పెంచుకోవడం మంచిది కాదని చెప్పడంవల్ల ఏ విధంగా సరిపోతుంది. శ్రీ కృష్ణగారు నైంటీన్ జంటిల్‌మన్స్ అగ్రిమెంటు మరచి పోనందుకు వారిని అభినందిస్తున్నాను 1956లో జంటిల్‌మన్స్ అగ్రిమెంటు ఎందుకు సృష్టించుకోవలసి వచ్చింది? పబ్లికు ఎంప్లాయిమెంటు ఆక్టు ఎందుకు వచ్చింది? ఆ నాడు వైషమ్యాల వల్ల అనుమానాలకు అపోహాలకు అస్కారం ఉన్నందున జంటిల్మెన్స్ అగ్రిమెంటు గాని పబ్లికు ఎంప్లాయిమెంటు గాని చరిత్ర వచ్చింది గాని కేవలం ఎమోషనల్ యిటిగ్రేషనుతో కలిసి నట్టుగా ఉందామని కానేది ప్రప్రథమంగా జ్ఞాపకం ఉంచుకోవలసినదిగా కోరుతున్నాను.

19 జనవరి అగ్రిమెంటు గురించి వారు చెప్పారు. సంతకాలు చేసినవారిలో వారి పార్టి సభ్యులు వై. వి. కృష్ణారావుగారు, సి. హెచ్. రాజేశ్వరరావుగారు వున్నారు. వారిపేర్లు వీరు మరచిపోయారు, బ్రహ్మానందరెడ్డిగారి అధ్యక్షత క్రింద విభిన్న పక్షాలకు చెందిన 45 మంది శాసనసభ్యులు ఒప్పుకొన్నది ఏమిటి? Though it has been the settled policy of Andhra Pradesh Government to faithfully implement the terms of the gentlemen's agreement, lapses have arisen in the implemention of the policy. అంతకుముందు లాప్సెస్ జరిగినవి అన్నమాట వాస్తవమా కాదా? All non-domicile persons who have been appointed either directly, by premotion or by transfar to the posts reserved under the Andhra Pradesh Public Employment Act Rules 1959 for domiciles of the region of Telangana will immediately be relieved from service. కారణాలుఏమైనా చెప్పారా అని అడుగు

తున్నాను. There have been some complaints that employments have been obtained on the basis of false domicile certificates. Government will arrange to enquire into any such complaints· ఇది జరిగినదా అని అడుగుతున్నాను. అవాళ పార్టీ అయి సంతకాలు పెట్టినవారు ఇనీషియేటివ్ తీసుకున్నారా అని అడుగుతున్నాను. ఏదో కొంతమంది నాయకులు కలిసి ఆలోచించామంటే ఆషామాషిగా సరిపోదు, లోతుగా ఆలోచించవలసిన అవసరము వున్నది. ముల్కీ, నాన్‌ముల్కీ, భాష, కొంతమంది వ్యక్తులకు, ఒక ప్రాంతానికి సంకుచితముగా వచ్చిన ఉద్యమ భావనగా చెప్పడము మంచిదికాదు. ఒక రీసెర్చి స్కాలర్ తెలంగాణా కేసు స్టడీచేసి వ్రాసిన అభిప్రాయాన్ని ఈ సందర్భములో వారి దృష్టికి తీసుకువస్తాను.

"The Mulki movement began in Hyderabad State in 1930. Those were days of acute unemployment in Hyderabad State. The services were essentially in the hands of muslims, a good number of whom came from outside the State. Contracts, agencies and licences were in the hands of many non-mulkies, non-Hyderabadies. The main plank of the mulki movement was that the people of Hyderabad irrespective of class and creed, should rally round the Asafjahi Banner and claim their birth-right of enunciating their services, the glory of their sovereign and the prosperity of their State. It postulated that the privilage of serving the State, profiting by its economic resources, laying down its administrative policy, deciding what was or was not good for the State should belong to the natives of the State. An All-Hyderabad Mulki organization believing in a Deccan nationalism and known as the Nizam's Subjects was organized. Prominent among its organizers were Miss. Padmaja Naidu, B. Ramakrishna Rao, Abdul Hasan, Syed Abid Hussain. There was hardly any civil and political liberty in the State and so there was little scope for agitation over the issue. Consequently the movement did not gain any momentum.

Representations demanding stoppage of influx of non-mulkis into Nizam's Dominisions were made to the Reforms Enquiry Committee headed by Aravamuda Ayyangar. The Committee recommended as follows:

> 'The Committee is of opinion that, consistent with the sovereign right of the Ruler, it is essential for the internal and external security of the State that the people should have an effective association with the Government. In order that such an association of the people might be secured and their needs and disires properly ascertained, it is necessary that public services should be manned by persons who have a lasting attachment to the State.'

The last sentance is more important—

> 'it is necessary that public services should be manned by persons who have a lasting attachment to the State'.

ఈ ఉద్యమమును కొంత మంది రైస్ మిల్లర్స్ చేస్తే వచ్చినది కాదు, పదవులులేని వారు చేస్తే వచ్చిందికాదు. ఏ పదవిలేనివారు చేస్తే ఇంత పెద్ద ఉద్యమము వస్తే

వారికి ఏ పద్మవిభూషణ్ బిరుదును యిచ్చి సత్కరిస్తారో అర్థము కావడంలేదు. రైస్ మిల్లర్స్ వల్లనే వస్తే ప్రభుత్వము దగ్గర వున్న మిసా అక్టును, డిఫెన్స్ ఆఫ్ ఇండియా రూల్స్‌ని ఉపయోగించి అరెస్టు చేస్తే చాలు. 350 మందిని ఎందుకు చంపవలసివచ్చింది ? యాక్సిలరేటెడ్ డెవలప్‌మెంటు అన్నారు. ఇవాళ కొత్తగా అన్న మాట కాదు. తెలంగాణా ఆంధ్రతో కలిసిననాటి నుంచి వచ్చిన మాటే. నాడు ఆంధ్ర శాసన సభ చేసిన వాగ్దానాలు వున్నవి. తెలంగాణా ప్రాంతము వెనుకపడి వుంది. దీనిని అభివృద్ధి చేయడం వారి బాధ్యత అని, వారి డబ్బును మిగిల్చి ఈ ప్రాంతమును అభివృద్ధి చేస్తామని చెప్పారు. యాక్సిలరేటెడ్ డెవలప్‌మెంటు అనే పదము ఇప్పుడు రాజ్యాంగపు 32వ సవరణలో మరచిపోయారు. మహారాష్ట్రలో, గుజరాతులో యిచ్చినవి కూడ ఇక్కడ యివ్వలేదు.

Art. 371 (2) reads as under :

Not with standing anything in this Constitution the President may by order made with respect to the State of Maharastra or Gujrat provide for any special responsibility of the Governor for–

(a) the establishment of separate development Boards for Vidharbna, Marathwada and the rest of Maharashtra or as the case may be Saurashtra, Kutch and the rest of Gujrat with the provision that a report on the working of each of there Boards will be placed each year before the State Legislative Assembly ;

(b) the equitable allocation of funds for developmental expenditure over the said areas. subject to the requirements of the State as a whole

ఈక్విటబుల్ ఫండ్స్ యివ్వడములో గాని, డిస్పారిటీని తొలగించడములో గాని డెవలప్‌మెంటు బోర్డు ఫంక్షనింగ్ పైన శాసన సభముందు పెట్టాలని గాని, గవర్నరుగారు బాధ్యతగా చెప్పాలని గాని ఈ రాజ్యాంగపు సవరణలో విస్మరించారు. అంటే దీని గుర్తింపును తెలియచేస్తున్నది. ఆంధ్ర ప్రాంతముతో పోలిస్తే తెలంగాణాలో 65 శాతము ప్రాంతము వెనుకబడిన ప్రాంతముగా కవర్ అయి వుందని ప్లానింగ్ కమీషన్ గుర్తించిన మాట. జనాభా 36 శాతము, ఏరియా 47 శాతము, రెవెన్యూ 43 శాతము వున్నపుడు ప్లాన్ కేటాయింపుల్లో ఈ ప్రాంతానికి ఎంత యిస్తారో స్పష్టముగా చెప్పవలసిన అవసరము వుంది. ప్లాను అలకేషన్స్‌లో వచ్చే 127 కోట్లు కాకుండా ఈ సం.రం పెంచుతున్న అధిక పన్నుల ద్వారాను మొత్తము 500 కోట్ల వరకు పెరుగుతున్నపుడు దీనిలో తెలంగాణాలో ఎంత ఖర్చు పెట్టబోతున్నారో లెక్క వేసే ఏజన్సీ ఏమిటి ? రీజినల్ కమిటీ వుండి సెపరేట్ అకౌంట్స్ మెయిన్‌టెయిన్ చేస్తున్నపుడు మాకు అనుభవము వుండేది. ఇప్పుడు ఏ విధంగా న్యాయము జరుగుతుందో చెప్పవలసి వుంటుంది. విద్య విషయము. ఈ పథకములో కొత్త పదమును యూనిఫైడ్ పేటరన్. అరెంజిమెంట్ అని జోడించారు. అంటే అక్కడ ఎన్ని కాలేజీలు పెడితే తెలంగాణాలో అన్ని కాలేజీలు పెడతామూ ? కేవలము కంపార్టుమెంటల్‌గా ఆలోచించే విధానముగా

వుండి తప్ప ప్రోగ్రెసివ్ పాలసీగా ఆలోచించేటట్లు లేదు. లిటరసీ ఆంధ్రలో 27.89 శాతము వుంటే తెలంగాణాలో 16.58 శాతము వుంది. దీనిని 27.89 శాతానికి తీసుకుపోవడానికి చేస్తున్న ప్రత్యేకమైన ఆలోచన ఏమిటి? ఎన్‌రోల్‌మెంట్ ఆంధ్రలో 88 శాతము, తెలంగాణాలో 49 శాతము వుంది. ఏ విధంగా డెవలప్‌మెంటులో వున్న తేడాలను తగ్గిస్తారో చెప్పాలి. ఫెయిర్ షేర్ అని నిన్నటి వరకు చెప్పిన మాటలు ఈనాడు ఎక్కడకు పోయినవి. సర్వీసెస్‌కి సంబంధించి లోకల్ కాండిడేట్స్ విషయము మాట్లాడవలసిన పని లేదని ముఖ్యమంత్రిగారన్నారు. వారి గురించి మాట్లాడితే ఏమి అర్థము వుందో? ట్రిబ్యునల్ నిర్ణయముపైన హైకోర్టుకు పోకూడదు. డైరెక్టుగా సుప్రీమ్ కోర్టుకు పోవలసి వుంటుంది. అంటే ఇది పూర్తిగా ఆంధ్ర పక్షపాతముతోనే పెట్టారని చెబుతాను. దీనిలో ఎంత లిటిగేషను వుందో మనకు తెలుసు. ఆంధ్రలో సుప్రీమ్ కోర్టుకు పోవడానికి డబ్బును పెట్టుకొనగలుగుతారనే ద్వేష బుద్ధితో చేసినవని తప్ప మరొక మాటగా చెప్పవలసిన పనిలేదు. హై పవరు కమిటీ యిచ్చిన అభిప్రాయాలను ప్రభుత్వము యొక్క ఇష్టమయితే అమలు చేయవచ్చు. లేకపోతే చేయనక్కరలేదు. అటువంట పుడుహై పవరు కమిటీ పిలుపు ఏమిటి? సర్వీసెస్ విషయములో ఈ కమిటీల రికమెండేషన్స్‌ని ఎంతవరకు ప్రభుత్వము అమలు చేసినది, ఎంతవరకు అమలు చేయలేదో ఇక్కడ పెట్టాలని కోరుతున్నాను.

అంతేగాకుండా ఎంప్లాయిమెంట్ పొటెన్షియాలిటి విషయంవుంది. నేను గవర్నమెంటు ఇచ్చిన లెక్కలు చెబుతాను. ఆంధ్రప్రాంతంలో 57 పర్సంట్ ఎంప్లాయ్‌మెంట్ పొటెన్షియాలిటి వుంది. తెలంగాణాలో 22 పర్సంట్, హైదరాబాదు సిటిలో 20 పర్సంటు వుంది. ఇవాళా సిటిని ఫ్రీజోన్ చేయాలని అంటున్నారు అంటే 22 పర్సంటుమాత్రమే తెలంగాణా అంతకూ ఎంప్లాయ్‌మెంటు పొటెన్షియాలిటి చూపిస్తున్నారన్నమాట. రిపోర్టులోని మాటలు చదివి వినిపిస్తాను.

The fact is that the employment in Central Offices, public sector undertaking and the private sector is monopolised by Andhra on account of their political pull and official influences. This is proved in a survey conducted by the Labour Department and was found 60 ఇండస్ట్రీలలో తెలంగాణావారు 2,8389 మంది వుంటే ఆంధ్రలు 18,580 మంది వున్నారు. ఈ 60 ఇండస్ట్రీలలో ఆంధ్రప్రదేశ ఏర్పడక పూర్వం వున్నవే. అంటే 20 ఇండస్ట్రీస్‌లో 40 ఆంధ్రులు 18,580 మంది వున్నారంటే ఆ విషయం ఆలోచించండి. రిక్రూట్‌మెంట్ ఏవిధంగా వున్నదో చూడండి.

"In Visakhapatnam district alone' the Andhras are able to get employment to the extent of 92,286 jabs in all sectors and within the next 3 years they are assured of more then Rs.32,000 jobs for Andhras with more than Rs. 500 crores in steel plant alone for which Telangana people have made equal sacrifices".

ఆంధ్రలో ఎంప్లాయ్‌మెంటు పొటెన్షియాలిటి అలా వుంటే హైదరాబాదు అపర్‌ప్యూ నుండి తీసివేశారు వచ్చిన ఉద్యమాన్ని దృష్టిలో పెట్టుకొని, ఈనాడు వచ్చిన వేడిని దృష్టిలో పెట్టుకొని పునరాలోచించవలసియుంది, మనం చరిత్రకు తీవ్రమైన అన్యాయం చేసినవారం అవుతామని మనవి చేస్తున్నాను ఈ నాడు మనం తీసుకొనే నిర్ణయాలు కేవలం రాజకీయ వేడిలో తీసికోకుండా, కేవలం మన కళ్ళముందు

వున్నవే కాకుండా భవిష్యత్తులో ఏదో 5. 10 సంవత్సరాలు కాకుండా 50, 60 సంవత్సరాలు అయినా ఆలోచించి మనకు చేత కాకపోతే ఎక్స్‌పర్ట్సుతోనైనా ఆలోచించి ఈ సమస్యను పరిష్కరింప చేయాలి. జనార్ధనరెడ్డిగారు చెప్పినట్లు చాళుక్యుల కాలంలోకాని, శాతవాహనుల కాలంలోకాని, ఇక్ష్వాకుల కాలంలోకాని, కాకతీయుల కాలంలో కాని, విజయనగరంనాటి కాలంలోకాని తెలుగుజాతి అనేమాట ఎక్కడా లేనిది ఇవాళ చరిత్రలో ఒక కొత్త మాటను సృష్టించి చరిత్రను మార్చడంలో సిద్ధహస్తులైన వ్యక్తులు ఈనాడు ప్రజా ఉద్యమం పేరుతో, ప్రజా నాయకులం అని చెబుతూ ఏవో మాట్లాడుతూ వుంటే చరిత్ర క్షమించదు అని చెబుతున్నాను పదవుల ఆరాటంతో కాకుండా మరొకసారి ఆలోచించండి. షట్‌సూత్ర పథకం ఏవిధంగానూ ప్రజల సమస్యలను పరిష్కరించదు. అందువల్ల ఈ షట్‌సూత్ర పథకాన్ని ఉప సంహరించుకొని ప్రజలయొక్క ఆలోచన ఏమిటో మేము చెప్పిన మాటలు కాకుండా అవసరమైతే ఫజలాలి కమీషన్‌వంటి కమీషన్ ఒకటి వేసి ప్రజలతో సంప్రదించి, వారి అభిప్రాయాలు తీసుకుంటే రాష్ట్ర విభజన తప్ప మరొక మార్గం లేదని వారికి తెలుస్తుందని చెబుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వి. శ్రీకృష్ణ :—ఆల్ పార్టీ ఎగ్రిమెంటుమీద మా సంతకాలు వున్నాయి. దానికి కట్టుబడి వున్నాము నేను చదవకుండా సంతకం పెట్టానని వారి పార్టీ నాయకుని విషయంలో అందుకే మెన్షన్ చేశాను. డబ్బు విషయంలో, ఉద్యోగాల విషయంలో తెలంగాణా వారికి అన్యాయం జరిగిందని పురుషోత్తమరావుగారు చెబుతున్నారు. అలాగే ఆంధ్రులకు అన్యాయం జరిగిందని అక్కడ అచ్చన్నగారు చెబుతున్నారు. వీరిద్దరూ కలసి ఒక పార్టీ అయ్యారు. ఇప్పుడేం చెబుతారో మాకు అర్థం కావడం లేదు.

శ్రీ వసంత నాగేశ్వరరావు:—అధ్యక్షా, 73–74 లో వచ్చిన ఆంధ్రోద్యమములో 85 మంది శాసనసభ్యులు పాల్గొన్నాము. అది మంచిది కాదని చెప్పేవారు కొందరున్నారు. మధ్యలో జారిపోయారని చెప్పేవారున్నారు. ఎందుకు ఈ ఉద్యమంలో చేరామో చెప్పే బాధ్యత మా మీద వుంది. మూడింట రెండు వంతులు ఆంధ్రులున్న ఈ ప్రాంతంలో ఆంధ్రులకు అన్యాయాలు, ఇబ్బందులు కల్గాయి. 1956 లో ఆంధ్రప్రదేశ్ ఏర్పడినప్పుడు పది సంవత్సరాలు మాత్రమే తెలంగాణావారికి రక్షణలు ఇచ్చినమాట వాస్తవమే. ఆ రక్షణలు, సుప్రీంకోర్టు తీర్పులు చూసిన తరువాత ముల్కీని 1980 వరకూ వుంచాలనే ఆలోచన జరిగినప్పుడు కొంతమంది ఆంధ్రులకు ముల్కీ నిబంధనలు రద్దు కావాలనే కోర్కె పుట్టటం సహజమని మీ ద్వారా మనవి చేస్తున్నాను. ఆంధ్రలోని 12 జిల్లాలవారు ఆంధ్ర రాజధానిలో మూడు పర్సెంటు మాత్రమే చదువుకోవాలనే ఆంక్షలు విధించడం, పంచసూత్ర పథకం ప్రకారం అక్కడ ఉద్యోగాలలో జనరల్, తెలంగాణా, జనరల్ అని పెట్టటంవల్ల ప్రతి రెండో ఉద్యోగం తెలంగాణా వారికి ఏర్పాటు చేయడం జరిగింది. కాని మొదటి దానిక, మూడవదానికి గ్యారెంటి చూపడం జరగలేదు. ఇక తహసిల్దార్లు, జూనియర్ ఇంజనీర్లు, అసిస్టెంట్ సివిల్ సర్జనులు హైదరాబాదు నగరంలో ఆంధ్రప్రాంతవాసులకు సంబంధం లేకుండా తెలంగాణా వారికే కేటాయించడంవల్ల కూడా ఆందోళన వచ్చిన మాట వాస్తవమే. ఏ షరతులులేని సమైక్య రాష్ట్రం కావాలని కాంగ్రెసు శాసనసభ్యులు

కోరినమాట వాస్తవమే, ఆంధ్రులకు అన్యాయం జరిగిందనేది నిర్వివాదాంశమని మనవి చేస్తున్నాను. నేటికి తెలంగాణాలోని మునిసిపాలిటీలలో వున్న వుపాధ్యాయులను ప్రభుత్వం పూర్తిగా భరిస్తున్నది కాని ఆంధ్రలో మునిసిపాలిటీలే భరించవలసి వస్తున్నది. కనుక కొందరు తెలంగాణా సోదరులు చెబుతున్నట్లు ప్రభుత్వం ఆంధ్రప్రాంతానికి మేలు చేసిందన్నవాదం సరైనది కాదని మనవి చేస్తున్నాను.

ఆంధ్రలో సారా, కల్లు పాటలు పాడి లక్షలకొలది డబ్బు సంపాదించి హైదరాబాదు నగరాన్ని అభివృద్ధి పరచటానికి ఆ నిధులను ఖర్చు పెట్టారన్నది మర్చిపోలేని విషయం. రీజినల్ కమిటీకి అయిన మొత్తం ఖర్చు ఆంధ్రప్రదేశ్ బడ్జెటులోదేనని. అందులో ఆంధ్రప్రాంతం నుండి వచ్చిన డబ్బును కూడ వినియోగించుకొనడం వాస్తవం కాదా అని తెలంగాణా వారిని నేను అడుగుతున్నాను. మేము ఆంధ్రప్రదేశ్‌గా వుండాలని చెప్పినప్పుడు షరతులులేని సమైక్య రాష్ట్రంగా వుండాలనే మేము ఉద్యమం ప్రారంభించలేదు. 80 వరకూ ముల్కీ నిబంధనలు వుండాలి. అయితే రాష్ట్ర రాజధానిలో ఆంధ్రులకు అవకాశాలు వుండాలి అని కోరాము. కేంద్ర నాయకులు, రాష్ట్రనాయకులు చొరవతో తీసుకున్న ఆరు పాయింట్ల పథకాన్ని పరిశీలించినప్పుడు ఏ షరతులు లేని సమైక్య రాష్ట్రంగా ఏర్పాటు చేస్తామన్నారు. అది రీజినల్ కమిటి రద్దు కావటానికి దారి తీసింది. ఈనాడు ఆంధ్రప్రాంత వాసులు తెలంగాణావారు మాపై అధికారం చెలాయిస్తున్నారని, తెలంగాణా వారు ఆంధ్రులు మాపై అధికారం చెలాయిస్తున్నారని అనుకోకుండా వుండటానికే మొత్తం రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాలన్నిటిని అభివృద్ధి చేయవలసియున్నది. మా నియోజక వర్గంలో చాలా వెనుకబడిన ప్రాంతాలు వున్నాయి. నాగార్జునసాగర్ నుండి కృష్ణా జిల్లాకు నందిగామ, జగ్గయ్యపేట, తిరువూరు, నూజివీడు తాలూకాలకు నీరు వస్తుందని అనుకున్నాము. కాని ఇంతవరకూ రాలేదు. కనీసం మా తాలూకాలో ఒక గ్రామం నుండి మరొక గ్రామానికి వెళ్ళటానికి సరైన రోడ్లు కూడా లేవు. నాకు ఈనాడు అందిన వార్త ప్రకారం మా తాలూకాలో త్రాగటానికి మంచి నీరు లేక మైళ్ళకు మైళ్ల నడిచి కృష్ణానది నుండి నీళ్ల తెచ్చుకొనే పరిస్థితులు వున్నాయి. ఫిబ్రవరి మాసంలోనే ఇటువంటి పరిస్థితి వుంటే ఇకముందు పరిస్థితి ఎలా వుంటుందో ఆలోచించండి. ఆంధ్రలో వెనుకబడిన ప్రాంతాలుగా వున్నవాటిని అభివృద్ధి చెందిన ప్రాంతాలుగా చిత్రీకరించడం, తెలంగాణాలో కొన్ని అభివృద్ధి చెందిన ప్రాంతాలను వెనుకబడిన ప్రాంతాలుగా చిత్రీకరించడం జరిగింది. అది లేకుండా, ఏ షరతులు లేకుండా వున్న సమైక్య రాష్ట్రం కొనసాగించటానికి ఆరు సూత్రాల పథకం వచ్చింది కనుక నేను కొన్ని సూచనలు ఇవ్వదలచుకున్నాను. ఎక్కడ ఏ ప్రాంతములో ఏ డిపార్టుమెంటు అవసరముంటుందో దానిని అక్కడికి తరలించాలి. ఫిషరీస్‌ను వెంటనే కాకినాడకో మచిలీపట్నముకో తరలించవలసిన అవసరము వుంది. జియాలాజికల్ డిపార్టుమెంటును ప్రకాశం జిల్లాకు, రాయలసీమకు తరలించవలసిన అవసరము వుంది. అగ్రికల్చర్ డిపార్టుమెంటును యింకొక ప్రాంతానికి తరలించి, యీ విధంగా ఆంధ్రప్రదేశ్‌లో అన్ని ప్రాంతాలవారికి సమాన అవకాశాలు కల్పించేట్లుగా వుండాలి. ఉద్యమము సందర్భములో ప్రభుత్వమువారు

అవలంభించిన తీరును చూడండి. జస్టిస్ మాధవరెడ్డిగారి రిపోర్టు వచ్చింది కడపలో ఘోర సంఘటన జరిగినప్పుడు ఉపముఖ్యమంత్రి సుబ్బారెడ్డిగారు ఆనాడు బలి అయి వుండేవారు, ఆ సంఘటనలో కక్ష తీర్చుకోవాలని ఆర్. ఎ. ఓ. గంగులు చేసినటువంటి పని ఘోరమైనటువంటిది. కక్ష తీర్చుకోవాలనే పరిస్థితులు వుండినవి ఆనాడు అనేకమంది ప్రాణాలు పోయాయి. ఈ ఆరు సూత్రాల పథకము ఆమోదించాలనుకున్నప్పుడు ఆనాడు జరిగినటువంటి అన్యాయాలను పరిశీలించవలసిన అవసరము వుంది. కడపలో ఆ సంఘటనకు బాధ్యులైన వారిని శిక్షించాలి. అలాగే తెనాలి, ఒంగోలులో కాల్పులకు బాధ్యులైనవారిని శిక్షించవలసి వుంటుంది. ఆంధ్ర వుద్యమములో అసువులు బాసినవారికి వికలాంగులు అయినవారికి సహాయము చేయవలసిన అవసరము వుందని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి:— అధ్యక్షా, ఆంధ్ర ప్రదేశ్ విభజన అనే సమస్య గత 5 సంవత్సరాలలో రెండుసార్లు తీవ్ర రూపము దాల్చి మన ఎదుటకు వచ్చింది. అయితే మన ఆంధ్ర దేశములోనే అశేష ప్రజానీకము యీ విభజనకు వ్యతిరేకంగా నిలబడ్డారు. తత్ఫలితంగా రాష్ట్రి సమగ్రత కాపాడగలిగాము. అక్కడ అయితేనేమి, యిక్కడ అయితేనేమి ఏ కారణాల వల్ల అపోహలు కలిగాయో, కల్పించబడ్డాయో వాటిని తొలగించవలసిన అవసరము వుంది గాబట్టి ఆ ఉద్దేశముతో రాష్ట్రములోని అనేక మంది పెద్దలు కలసి ఆరు సూత్రాల పథకాన్ని రూపొందించారు. మిత్రులు అంటున్నారు. ఆరు సూత్రాల పథకముపై నుండి రుద్దబడింది అని— అట్లా అనుకుంటే పొరపాటు. రాష్ట్రములో పుట్టినటువంటి నాయకులు, సమస్యలను అర్థము చేసుకున్న నాయకులు బాగా ఆలోచించి ప్రతిపక్షాలతో, వుద్యోగ సంఘాలతో, విద్యార్థుల సంఘాలతో. యువజన సంఘాలతో మాట్లాడి రూపొందించినటువంటిది యీ ఆరు సూత్రాల పథకము. కాబట్టి దీనిని అందరు ఏకగ్రీవంగా ఆమోదించవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను. ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడింది అంటే కొంత మంది పెద్దమనుష్యులు ఆలోచించి తీసుకున్న నిర్ణయముగాదు. స్వాతంత్ర్య వుద్యమము యొక్క ప్రధాన లక్ష్యాలలో యిది ఒకటి. తెలుగు భాష మాట్లాడేవారు ఒకే పరిపాలనలో ఒకే రాష్ట్రములో వుండాలని అనేక సంవత్సరాలుగా వచ్చినటువంటి వుద్యమముయొక్క ఫలితంగా యిది ఏర్పడింది. ఈ తెలుగు ప్రజలు అందరు ఒకటిగా వుండాలని అనేక సంవత్సరాలుగా వున్న కోరికకు ఆనాడు కొంతమంది పెద్ద మనుష్యులు కూర్చుని ఒక జంటిల్ మెన్ అగ్రిమెంటు అని చేశారు. నిజము చెప్పాలంటే ఆ అగ్రిమెంటు తెలుగు ప్రజల మధ్యన ఒక గోడలాగా నిలబడిందని నా వ్యక్తిగత అభిప్రాయం. షట్సూత్ర పథకము పంచసూత్ర పథకము అనే గోడలను పూర్తిగా నిర్మూలించలేకపోయారు అని బాధపడుతున్నవారిలో నేను ఒకడిని. ఏది ఏట్లా వున్నా యీనాడు మన రాష్ట్రములో వున్న పరిస్థితులదృష్ట్యా పెద్దలు నిర్ణయించిన ఆరు సూత్రాల పథకము ప్రజానీకము యొక్క ఆమోదము పొందింది గాబట్టి దీనిని సంపూర్ణంగా బలపరచవలసిన అవసరము వుంది. ఈ వుద్యమాల వల్ల చాలా లాభాలు కలిగాయి అంటున్నారు, కాని యీ లాభాల కొరకు ఎన్నో నష్టాలు కలిగించు కోవలసిన దుర్గతి ఎందుకు పట్టింది? ఆ నష్టాలు లేకుండా యీ లాభాలు తెచ్చుకునే అవకాశము వుండినది. పోతే యీ ఆరు సూత్రాల పథకములో మొదటి సూత్రము వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి గురించి వున్నది. తెలంగాణాలోను, ఆంధ్రలోను

వెనుకబడిన ప్రాంతాలు వున్నవి. తెలంగాణా రీజనల్ కమిటీలో వున్నవారు జిల్లాల వారీగా పంచుకొని బాగా అభివృద్ధి అయిన వాటికి అభివృద్ధి కాని వాటి క్రింద లెక్క కట్టి డబ్బు తీసుకున్నారు. వెనుకబడిన జిల్లాల పేర యిది జరుగుతున్నది. ఆంధ్ర ప్రాంతములో అనేక రకాలుగా వెనుకబడిన ప్రాంతాలు కొన్ని వుంటే వాటికి ఏమి యివ్వకుండా చాలా అన్యాయము చేయడం జరిగింది. ఆరు సూత్రాల పథకము ప్రకారముగా ఆంధ్ర తెలంగాణ భేదము లేకుండా నిజముగా ఏ ప్రాంతము వెనుకబడి వుందో దానిని మిగతా అభివృద్ధి చెందిన ప్రాంతాలతో సమానము చేయడానికి ఒక మంచి అవకాశము దొరికింది. ప్రణాళికా మండలిని సబ్‌కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది. పోతే హైదరాబాదులో సెంట్రల్ యూనివర్శిటి రాబోతున్నది. అనేక విధాలుగా తెలుగుజాతి సోదరులకు అవకాశము దొరుకుతుంది. ఉద్యోగాల గురించి నిర్దిష్టమైన పరిమితి అన్నారు 60, 70, 80 పర్సెంటు అన్నారు. నిర్దిష్టమైన పరిమితి యింత పర్సెంటేజ్ అనే బదులు వీలు అయినంతవరకు సెంట్ పర్సెంట్ తాత్కాలిక తగాదాలు పోవడానికి ఆంధ్ర వారికే వుద్యోగాలు యిస్తే బాగుంటుంది. తెలంగాణా వారిని రాయలసీమకు ఆంధ్రకు, ఆంధ్ర వారిని రాయలసీమ వారిని తెలంగాణాకు ఒక ప్రాంతము నుండి ఒక ప్రాంతానికి ట్రాన్స్‌ఫర్ చేసి ఒకరినొకరు అర్థము చేసుకొని నిజమైన భావసమైక్యతను సాధించడానికి యిప్పటి నుండే కార్యక్రమము వుండాలి. మన రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వము వుదార వైఖరితో ఆర్థిక సహాయం చేస్తుందని ముఖ్యమంత్రిగారు అన్నారు. ఈ అవకాశాన్ని వుపయోగించుకొని 300 కోట్లకు తక్కువగాకుండా తెచ్చుకోవాలి. ఏది ఎట్లా వున్నా సమర్థవంతంగా ఖచ్చితంగా అమలు చేయడములో విచ్ఛిన్నకర శక్తులు కొన్ని అడ్డము వచ్చినా వాటిని ఎదుర్కొని ముందుకుపోవాలి. ఆ విచ్ఛిన్నకర శక్తులకు సమాధి కట్టి దీనిని అమలు పరచాలని కోరుతున్నాను. ఒక గౌరవ సభ్యుడు చెప్పాడు—ఎలక్షన్ ఈజ్ ది బేసిస్ ఆఫ్ కరప్షన్ అని షేక్‌అబ్దుల్లాలాంటి పెద్ద మనిషి, షేరే కాశ్మీర్, యిక్కడ అన్నారని వారిని కోట్ చేశారు, వారు ఆమాటను ఎప్పుడోఒకసారి అంటే వినివుండవచ్చు. నిజమే అన్నారు. ప్రొద్దుటినుండి సాయంత్రందాకా యింకొక మాటకూడా అంటున్నారు. దానిని దృష్టిలో పెట్టుకోవాలని అంటున్నాను. విచ్ఛిన్నకర శక్తులను, అవి మతము పేర, ప్రాంతము పేర—ప్రాంతము అని నొక్కి చెబుతున్నాను. భాష పేర పని చేసే ఆ శక్తులను ఎదుర్కోవాలని, అందరు ఐక్యంగా వుండాలని, ఆదిలోనే అట్లాంటి విచ్ఛిన్నకర శక్తులకు సమాధి కట్టాలని కూడా వారు చెప్పారు. దానిని కూడా దృష్టిలో పెట్టుకోవాలని చెబుతూ సెలవు తీసుకుంటున్నాను.

డాక్టరు వి. చక్రధరరావు (నిజామాబాద్) :—అధ్యక్షా, ఈరోజు ప్రవేశపెట్టిన ఈ ఆరు సూత్రాల పథకము ఆంధ్ర రాష్ట్ర సమైక్యత కొరకు అని అనుకుంటున్నాము. సభలో అందరు కూడా తిరిగి ప్రాంతీయ విషయాలు మాట్లాడుతున్నారు. అట్లా మాట్లాడినప్పుడు ఐక్యత ఏ విధంగా వుంటుందో అర్థముగాకుండా వుంది. రాయలసీమ కోస్టల్ ఆంధ్ర, తెలంగాణ అని మరచిపోకుంటే సమైక్యత వుండదు. వాటి గురించి వూరికే మాట్లాడితే అది రాష్ట్ర విభజనకు దారితీస్తుంది. సెంట్రల్ యూనివర్శిటీ వస్తున్నది. 18 లక్షల సిటీలో వుండే జనాభాను దృష్టిలో పెట్టుకొని యిక్కడ

విద్యార్థులు చదువుకోడానికి యిక్కడ పెట్టాలని నిర్ణయించారు. దానిని రాయలసీమలో కోస్తల్ ఆంధ్రలో పెట్టాలని చెప్పడం చాలా అన్యాయము. నేను నిజామాబాదులో పెట్టాలని చెబుతాను. పోతే సంతోషకరమైన విషయము, ముఖ్యమంత్రిగారు నిజామాబాదు వచ్చి నిజాంసాగరు విషయములో కొంత చర్య తీసుకొని దాని అభివృద్ధి కొరకు మూడు కోట్లు కేటాయించారు. సింగుసూరు ప్రాజెక్టును కోడూరు ప్రాజెక్టును అయిదవ ప్లానులో తీసుకురాకపోతే నిజామాబాదు జిల్లా నిలబడదు. అక్కడి ప్రజలు వేరే ప్రాంతాలకు పోయే పరిస్థితి ఏర్పడుతుంది. ఈ విషయము ముఖ్యమంత్రిగారు ఆలోచించాలి. పోతే ఆంధ్ర ప్రాంతములో వున్న డీనోటిఫైడ్ ట్రైబ్స్, లంబాడి, ఎరుకుల, వడ్డర వారిని షెడ్యూల్డ్ ట్రైబ్స్‌లో చేర్చారు. తెలంగాణ ప్రాంతములో వున్న లంబాడీలను, ఎరుకులను, వడ్డరలకు షెడ్యూల్డ్ ట్రైబ్స్‌లో చేర్చకపోవడం విచారకరమైన విషయము. దాని గురించి ముఖ్యమంత్రి గారు ఆలోచించాలని కోరుతున్నాను. మూడు ప్రాంతాలకు డెవలప్‌మెంటు కమిటీస్‌ను వేశారు, ఒక్కొక్క జిల్లానుండి యిద్దరు లెజిస్లేటర్సును యింక్లూడ్ చేశారు. ముఖ్యమంత్రిగారు అన్ని వెనుకబడ్డ ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి కృషిచేయాలి. తరువాత ఆంధ్ర రాష్ట్రంలో మెడికల్ ప్రాక్టిషనర్సు అసోసియేషను ఉంది. నేను దానికి అధ్యక్షుడిని. వారు చాలామంది ఉన్నారు. యు. పి. లో పంజాబులో రిజిష్టర్డు మెడికల్ ప్రాక్టిషనర్సు బిల్లు కూడా ఉంది. ముఖ్యమంత్రిగారు యీ విషయం ఆలోచించాలి. వారికి సరయిన అవకాశాలు కల్పించాలి. కేరళలోకూడ మెడికల్ ప్రాక్టిషనర్సుకు బిల్లు ప్రవేశపెట్టారు. ఆంధ్ర రాష్ట్రంలో ప్రభుత్వం ఆలోచించడం లేదు. దానికి మెడికల్ డిపార్టుమెంటు అడ్డువస్తున్నట్లుగా ఉంది. ప్రభుత్వం యీ విషయంలో ఆలోచించాలని కోరుతున్నాను.

(Mr. Speaker in the Chair)

శ్రీ వంకా సత్యనారాయణ :—అధ్యక్ష మహాశయా, యీ సిక్స్‌పాయింట్ ఫార్ములాను మా పార్టీ బలపరుస్తున్నది. ఇప్పట్లో ప్రభుత్వ బాధ్యత ఫెయిల్ అయినప్పటికి ఇంప్లిమెంటేషను విషయంలో బాధ్యత రెస్పాన్సిబిలిటీ ఉన్నవారు వహిస్తారు అన్నారు. అప్పట్లో ఒక వాదన తెచ్చారు. ఇది ఫండమెంటల్ రైట్స్‌కు భిన్నంగా ఉందన్నారు. కాన్‌స్టిట్యూషన్ ఆర్టికల్ వాదనకు తెచ్చారు. ఇది ఫండమెంటల్ రైట్స్‌కు భిన్నంగా ఉందన్నారు. మన కాన్‌స్టిట్యూషన్ లిమిటెడ్ ఫ్రాంచెయిడ్‌తో ఎన్నుకోబడ్డవారు తయారుచేసిన రాజ్యాంగము. పార్లమెంట్ ప్రజాభిప్రాయాన్ని ప్రతిబింబిస్తూంది కనుక ఇప్పుడున్న పార్లమెంటుకు అది మార్చే అధికారం ఉంది. ప్రజల పురోగతి దృష్ట్యా రాజ్యాంగాన్ని మార్చే హక్కు పార్లమెంటుకు ఉంది. ఫండమెంటల్ రైట్స్ కావాలనేవారు ఆంధ్రలో ఉన్నారు, తెలంగాణాలో ఉన్నారు. అర్థాకలితోనూ, అర్ధనగ్నంగానూ ఉన్నవారు ఆంధ్రలోనూ ఉన్నారు, తెలంగాణాలోనూ ఉన్నారు. పేదవారికి ఉపయోగపడడానికి ఫండమెంటల్ రైట్స్ కావాలి. ఉద్యోగాలకు ఫండమెంటల్ రైట్ కావాలని అడగడంలేదు. పని చేయడముకొరకు ఫండమెండల్ రైట్ కావాలని అడగడం లేదు. యీ రెండూ ఉంటే ఫండమెంటల్ రైట్‌కు అర్థం ఉంది కాని లేకపోతే అర్థంలేదు. ఫండమెంటల్ రైట్స్ మార్చడమంటే సమాజంలో అట్టడుగున ఉన్నవారికోసం

మార్చడం కాదు. కాన్‌స్టిట్యూషనులో ఉన్న ఫండమెంటల్ రైట్స్ శాశ్వతం అనుకున్నారు. యీ రోజు పార్లమెంటుకు మార్చే హక్కు ఉంది. కాన్‌స్టిట్యూషన్ ప్రజలకంటె గొప్పది కాదు, ప్రజలకంటె నాయకులు కూడ గొప్ప కాదు. కాన్‌స్టిట్యూషను రిస్ట్రిక్టెడ్ ఫ్రాంచైజ్‌తో చేశారు కాబట్టి అది మార్చే హక్కు పార్లమెంటుకు వుంది యీ రోజు. ప్రజలకు రైట్ వుంది. ఫండమెంటల్ రైట్ బాగా వున్నవారికోసమూ, బాగా సంపాదించుకునే వారి కోసమూ, బాగా ఉద్యోగాలు సంపాదించుకున్నవారి కోసము కాదు. బ్రతకడానికి ఫండమెంటల్ రైట్ కావాలి, ఉద్యోగాలకు ఫండమెంటల్ రైట్ కావాలి, పనిచేయడానికి కావాలి. ఈనాడు డిఫరెన్‌సెస్ వచ్చాయి అంటె దానికి పాలకులదే బాధ్యత. ఏ ఉద్యమం చూచినా మొన్నటి రెండు ఉద్యమాలలోనూ ప్రభుత్వ పాలకులదే బాధ్యత. రేపు తిరిగి యిలాంటివి జరుగకుండా వుండాలంటే యీ 6 సూత్రాల ప్రణాళిక సమగ్రంగా వుంది. పక్షపాతంలేకుండా ప్లాన్ ప్రకారంగా అమలు జరగాలి లేకపోతే ఎప్పుడూకూడ ప్రమాదం వుంది. ఇప్పుడు ఆంధ్ర తెలంగాణా సమస్యకంటె ముందు కాంపొజిట్ మద్రాసు రాష్ట్రంలో మనం వున్నప్పుడు వెనుకబడ్డ ప్రాంతాల అభివృద్ధికి రాయలసీమ అభివృద్ధికి వెనుకబడ్డ ప్రాంతాల అభివృద్ధికి శ్రీ బాగ్ ఒడంబడిక చేసుకున్నారు. అది ఒక రాయలసీమకేకాదు. వెనుకబడ్డ ప్రాంతాల అభివృద్ధికి కృషి చేయాలి కాని వున్నవారు అడ్వాంటేజ్ తీసుకోడానికి కాదు. రాయలసీమ తెలంగాణకంటె కూడా వెనుకబడ్డ ప్రాంతంగా వుంది. అలాగే సర్కార్స్‌లో కొన్ని అప్ లాండ్స్ ఉన్నాయి. అవికూడా తెలంగాణాకంటె కూడా వెనుకబడ్డ ప్రాంతాలుగా ఉన్నాయి. ఉన్నవారు అడ్వాంటేజ్ తీసుకోకుండా జాతి అభివృద్ధికి త్యాగాలుచేయాలి. ఉద్యోగాలకంటే కూడా ముఖ్యమయిన సమస్య ఆర్థిక వనరులు మనకు కావాలి. ఇరిగేషను ఎలక్ట్రిసిటి పరిశ్రమలు అభివృద్ధి కావాలి. అంతవరకు ఈ సమస్య పరిష్కారంకాదు. అందుకని తేడాగాని తారతమ్యాలుగాని లేకుండా వెనుకబడ్డ ప్రాంతాలన్ని సమానంగా అభివృద్ధి చేయాలి. అప్పుడే విశాల దృక్పథం ఏర్పడుతుంది వెనుకబడ్డ ప్రాంతాల అభివృద్ధికోసం మండలాలు ఏర్పాటు చేశారు. అవి సమగ్రంగా పనిచేసేట్లు చూడవలసిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉంది. ముఖ్యంగా మన రాష్ట్ర వనరులు పయిన దృష్టి కేంద్రీకరించాలి. కేంద్రంపయిన వత్తిడితెచ్చి కేంద్రం ప్రాజెక్టులు అభివృద్ధి అయేట్లుగా చూడాలి. ఆంధ్రలోనూ రాయలసీమలోనూ కృషిచేసి కేంద్ర వనరులు హెచ్చుగా తెచ్చి కేంద్ర ప్రాజక్టులు అభివృద్ధిచేసి వనరులు హెచ్చుగా తెచ్చినప్పుడే నిరుద్యోగ సమస్య తీరుతుంది. ప్రధానంగా కేంద్రంనుంచి ఎక్కువ ప్రాజెక్టులు తేవాలి. మనకు యీనాడు అన్యాయం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంనుంచి గ్రాంట్సు తెప్పించాలి. పరిశ్రమల విషయంలో మనరాష్ట్రం వెనుకబడి ఉంది. దానిపయిన ప్రెజరు తేవాలి. కేంద్ర ప్రాజక్టు ఇరిగేషను కాని ఎలక్ట్రిసిటీ కాని పరిశ్రమలు కాని అయిదవ ప్రణాళికలో చేర్చడానికి ప్రెజరు కేంద్రంపయిన తేవాలి. అంతవరకూ యీ అసమానత పరిష్కారం కాదు. ఉద్యమాలలో ప్రజలు ఉన్నారు, నిరుద్యోగులు ఉన్నారు రాజకీయ నిరుద్యోగులూ వున్నారు. విద్యార్థులున్నారు. సమయిక్యత ఉండాలంటే కాంగ్రెసులోనూ ప్రతిపక్షంలోనూ ముందు సమయిక్యత ఉంటెగాని భవిష్యత్తు లేదు అంటున్నారు ఉద్యోగులు.

ఇదివరకు సెపరేషను కోరి మళ్లీ ఇప్పుడు సమైక్యత కావాలని అంటున్నారే

వారి విషయంలో కూడా మాకు అభ్యంతరం లేదు అభినందనలు ఇవ్వడానికి, అయితే మీరు చేసిన వాగ్దానాలను, మీరు వేయబోతున్న బోర్డులను, మీరు తీసుకొనిరాబోతున్న పరిశ్రమలను చిత్తశుద్ధితో అమలుపరచాలని కోరుతున్నాను. మళ్లీ వీరికి ఉద్యోగాలు పోయినప్పుడు మళ్ళీ సెపరేటు ఉద్యమం తీసుకొని రావడం జాతికి హానికరం. భవిష్యత్తులో మాత్రం జాతి క్షమించదని మనవిచేస్తున్నాను. ఈ 6 సూత్రాలను ఎఫెక్టివ్‌గా అమలు పరచడం కోసం ఎఫెక్టివ్ మెషినరిని ఏర్పాటు చేస్తారని ఆశిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ జె. వెంగళరావు :—అధ్యక్షా, గౌరవ సభ్యులు ఈ రోజంతా కూడ యీ కాన్‌స్టిట్యూషను అమెండుమెంటుమీద, సిక్సు పాయింట్సు ఫార్ములామీద అభిప్రాయాలు చెప్పారు. ఈ అసెంబ్లీ ప్రారంభమైన దగ్గరనుంచి అనేక సందర్భాలలో వారి అభిప్రాయాలను వెలిబుచ్చడం నేను, ఇతర మంత్రులు దానికి సమాధానం చెప్పడం జరిగింది. ఇక్కడ చాలా ఉద్రేకంగా, కన్‌స్ట్రక్టివ్‌గా మాట్లాడిన సభ్యులందరకూ ఒకటే మనవిచేస్తున్నాను. ఇప్పుడు యీ ఉద్రేకాలతో లాభం లేదు. మనం పాత విషయాలన్నీ మరచిపోవాలి. ఎవరు ఎంత జోరుగా సెపరేషను గురించి మాట్లాడారు, ఎవరు ఎంత జోరుగా సమైక్యత కోసం మాట్లాడారు అనే విషయాలన్నీ మనం యీనాడు మరచిపోవాలి. ఈనాడు మనందరిమీద గురుతర బాధ్యత ఉంది. రాష్ట్రాన్ని సమైక్యతగా తీసుకొని వెళ్లవలసిన అవసరం ఉన్నది. 4½ కోట్ల తెలుగు జాతిని, దాని గౌరవ ప్రతిష్ఠలు కాపాడే బాధ్యత మనమీద ఉన్నది. దానికోసం ఒక నూతన అధ్యాయాన్ని సృష్టించాలి. దానికోసం పనిచేయవలసిందిగా నేను తమద్వారా గౌరవసభ్యులు శ్రీ సి. వి. కె. రావుగారి దగ్గరనుంచి, శ్రీ టి. పురుషోత్తమరావు గారి దగ్గరనుంచి అందరినీకూడ కోరుతున్నాను. మీరు ఎంత గట్టిగా మాట్లాడినా ఈ రాష్ట్రం విడిపోయే సమస్య లేదని మనవి చేస్తున్నాను. ఇది సమైక్యంగా ఉండి తీరుతుంది. దీనిని కాపాడడానికి మేము సర్వశక్తులా కృషిచేస్తాము. దీనిని నిలబెడతామని మనవి చేస్తున్నాను. నాకు పరిపూర్ణమైన విశ్వాసంఉంది. ఏదో సిద్ధాంతాల కోసం మనం ఈమాటలు చెబుతున్నామని కాకుండా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకొని వెళ్లడానికి ఏమి చేస్తే బాగుంటుందో ఆలోచించి గవర్నమెంటుకు సలహా ఇవ్వండి. ప్రభుత్వం అది పాటిస్తుందని మనవి చేస్తున్నాను. ఈ 4,5 సంవత్సరాలు మన శక్తి, తెలివి తేటలు అంతాకూడ ఈరాష్ట్రాన్ని అభివృద్ధిపథంలోకి వెళ్లకుండాపాడు చేయడానికి మాత్రమే పనికివచ్చాయని మనవిచేస్తున్నాను. ఎంత నష్టపడ్డామో చెప్పడానికివీలులేదు. మన కార్యక్రమాలన్నీ కుంటు పడిపోయాయి. అభివృద్ధి కార్యక్రమాలన్నీకూడ మరచిపోయి ఈ ఉద్రేకాలతో రాష్ట్రంయొక్క పరిస్థితిని మనం పాడు చేసుకున్నాము. తెలంగాణా, ఆంధ్ర అనే వాటిగురించి మనం పెద్ద చాంపియన్సుగా మాట్లాడడం మంచిది కాదని మనవి చేస్తున్నాను. కామన్ మాన్‌కు ఎక్కడ లాభం కలిగింది? ఈ అమెండుమెంటును ఒక మంచి ఉద్దేశంతో తీసుకొని వస్తున్నాము, రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రాంతాలలో సమానమైన హక్కులు అందరికీ కలగాలి, అందరికీ న్యాయం కలగాలి, అందరికీ సమానంగా చదువుకొనే అవకాశాలు కలగాలి, సమానంగా ఉద్యోగాలు దొరికే అవకాశాలు కలగాలనే మనం ఇది తీసుకొని వస్తున్నాము. కాన్‌స్టిట్యూషనల్‌గా

మంచి రిఫరెన్సు బుక్సు చదివి చెప్పినవారు ఉన్నారు. అసలు ఈ అమెండుమెంటే తప్పు అని, ఆ మాట చెప్పడానికి అసలు అధికారమే లేదని చెప్పారు. ఆ బిల్లును మనం రాటిఫై చేసే అధికారంతప్ప అది ఇల్లీగలా, అన్ కాన్‌స్టిట్యూషనలా అని చెప్పే అవకాశం మనకు లేదు. దానికోసం మన శక్తిని పాడు చేయకుండా కామన్ మాన్‌కు పనికి వచ్చేటట్లు చేయడం మంచిది. మన వాదోపవాదాలవల్ల లాభం లేదు. పాతవన్నీ మరిచి పోయి రాష్ట్రంలో ఒక నూతనఅధ్యాయాన్ని సృష్టించగలిగితే వాళ్లకు మేలుచేసిన వాళ్లం అవుతాము.

కొంతమంది ఉద్యోగస్థుల విషయం చాలా గట్టిగా చెప్పారు. నా అభిప్రాయాలు మీకు తెలుసు. గౌరవ సభ్యులు అందరికి తెలుసు. ఈ కొద్ది ఉద్యోగాలకోసం తలకాయలు పగలుకొట్టుకుంటే పరిష్కారంకాదు అని నా వాదన. ఈనాటికి కూడ అదే వాదన. నిజంగా ఎన్.జి.ఓలకు కాని ఇతర ఉద్యోగస్తులకు కాని నష్టాలు కలుగవచ్చు. మనకు సానుభూతిఉంది. వాళ్లకు న్యాయం కలుగజేయాలి. తెలంగాణా ఉద్యోగస్థులకు సంబంధించి చెప్పేటటువంటి, ఆంధ్ర ఉద్యోగులకు సంబంధించి చెప్పేటటువంటి అందరికి సమానమైన న్యాయం కలగాలి. వారి హక్కులు వారికి ఉండాలి. వారి ప్రమోషన్సు సక్రమంగా జరగాలనే వాదనతో నేను ఎప్పుడూ అంగీకరిస్తాను. కాని వాళ్లకు అన్యాయం జరిగిందని చెప్పి వాళ్లే ఈ స్టేట్ విడిపోవాలంటే మాత్రం నేను ఆ వాదనను ఎప్పుడూ ఒప్పుకోనని మనవిచేస్తున్నాను. 4½ కోట్ల జనాభాలో 1% ఉన్నటువంటివాళ్లు ఈ రాష్ట్రంయొక్క భవిష్యత్తును గురించి డిక్టేట్‌చేసే అధికారం లేదు. మేము ఎప్పుడూ దానికి తల ఒగ్గబోమని మనవిచేస్తున్నాను. వాళ్ల హక్కులు కావాలంటె పోరాడమనండి, న్యాయంగా రిక్రూట్‌మెంటులో కావాలని అంటే పోరాడమనండి లేకపోతే వాళ్ల ప్రమోషన్సులో అన్యాయం జరిగిందంటె చెప్పమనండి. తప్పకుండా నూటికి నూరుపాళ్లు ఆ బాధ్యత తీసుకొని ప్రభుత్వం నెరవేరుస్తుందని నేను మనవి చేస్తున్నాను. కాని 1% కు చెందినటువంటివాళ్లు ఈ రాష్ట్ర భవిష్యత్తును గురించి స్టేట్‌మెంటు ఇస్తే గవర్నమెంటు తలపంచదని మనవిచేస్తున్నాను. ఆంధ్ర జాతిని డిక్టేట్ చేస్తాము, మావల్ల ఈ రాష్ట్రం ఉండాలి, ఊడిపోవాలి అని ఎవరైనా అంటె అది పొరపాటు. అది జరుగదు. జరగడానికి వీలులేదని నేను మనవి చేస్తున్నాను.

మిగతా విషయాలు తమకు తెలియనివికావు. ఇది పరిష్కారం కావాలంటె ఒకటే మార్గం. మన రాష్ట్రం అభివృద్ధిలోకి వెళ్లాలి. పారిశ్రామికంగా ముందుకు వెళ్లాలి. నేను గవర్నరుగారి ప్రసంగంమీద జరిగిన చర్యకు సమాధానం చెబుతూ కూడ చెప్పాను. ఎన్నో పెద్ద ప్రోజక్టులకు లక్షలకొలది, కోట్లకొలది రూపాయలు పెట్టుబడిపెట్టి అవి పూర్తిచేయకుండా ఉన్నాము. అవన్నీ పూర్తి చేయాలి. ఎంప్లాయిమెంటు పొటన్షియాలిటీ పెంచాలి. అనాడే ఇది పరిష్కారం కావాలికాని ఒట్టి ఉపన్యాసాలవల్ల పరిష్కారం కాదు. ఒక్క సింగరేణి కాలరీసు ఈనాడు 5 మిలియనుల టన్నుల కోలు ప్రొడక్షను చేస్తున్నది. అది 30 వేల మందిని ఎంప్లాయి చేస్తున్నది. 5వ ప్రణాళికలో 10 మిలియనుల టన్నును ఉత్పత్తి చేయబోతున్నాము 60 కోట్ల రూపాయలు పెట్టుబడి పెడుతున్నాము. ఇంకా అదనంగా 50 వేల

మందికి ఉద్యోగాలు లభిస్తాయి. ఇట్లాంటి పెద్దపెద్ద ఇండస్ట్రీసు తీసుకొనివచ్చి హైదరాబాద్, విశాఖపట్టణాలలోనే కాకుండా బ్యాక్‌వర్డు ఏరియాసుకు తీసుకొనివచ్చి చేస్తే రాష్ట్రం బాగుపడుతుంది. ఆనాడు తృప్తి కలుగుతుంది కాని దంపుడు ఉపన్యాసాలవల్ల లాభం లేదు.

ఈ సిక్సు పాయింట్సు ఫార్ములా విషయంలో కూడా మనవి చేస్తున్నాను. ఏదైనా సరే అది మనం న్యాయంగా, నిష్పక్షపాతంగా అమలు చేస్తాము. అమలు చేయగలుగుతారు అని ప్రజలలో విశ్వాసం కలిగితే ప్రజలు తప్పకుండా ఆమోదిస్తారు. ఆ విశ్వాసాన్ని కలిగించడానికి ప్రభుత్వం కృషిచేస్తుంది. చేసి తీరుతుంది. అది అమలు చేస్తుందని మనవి చేస్తున్నాను. నేను ఆంధ్ర ప్రాంతంలోను, తెలంగాణా ప్రాంతంలోను అనేక జిల్లాలకు వెళ్ళి వచ్చాను. అప్పుడు అన్ని రంగాలలో ఉన్న వారు చెప్పారు. ఈ సిక్సు పాయింట్సు ఫార్ములాను అమలు పరచడమే కాకుండా అభివృద్ధి కార్యక్రమాలు చేసి పెద్దపెద్ద పరిశ్రమలు పెడితే ఈ రాష్ట్రం బాగు పడుతుంది. నిరుద్యోగులకు ఉద్యోగాలు దొరుకుతాయి ఆ పని చేయండి- మేము సంపూర్ణమైన సహకారం ఇస్తామని అందరూ నాకు హామీ ఇచ్చారు. ఆ రకంగా నాకు విశ్వాసం ఉంది. దానిని అమలు చేయ గలుగుతాము. మాకు అన్యాయం జరిగింది. మాకు ఇట్లా జరిగిందని వాళ్ళు అనుకోకుండా దానిని అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఇదివరకు మనవి చేసాను. మళ్లీ ఇప్పుడు మనవి చేస్తున్నాను. ఈ సిక్సు పాయింట్సు ఫార్ములాలో మొదటిది తమకు తెలుసు. ప్లానింగు అండ్ డెవలప్‌మెంట్ బోర్డ్సు స్టేట్ లెవల్‌లో వేయడం—3 రిజినల్ బోర్డ్సు వేసి వాటితో బాగా పని చెయించాలి. స్టాట్యూటరీ పవర్సు ఉండే రీజనల్ కమిటీ పోయిందని కొంతమంది చెప్పారు. అధికారం ఒకరు ఇస్తే వచ్చేది కాదు. చేత కాని వాళ్లకు అధికారం ఇచ్చినా ఉపయోగించుకోలేనటువంటి వాళ్లు ఉన్నారు. ఇంతకుముందు రాయలసీమ బోర్డు ఉంది. రాయలసీమకు 50 సంవత్సరాలకు సరిపడి మాస్టర్ ప్లానును వాళ్లు తయారు చేసుకొని కూర్చున్నారు. పని చేసుకొనడంలో శ్రద్ధ వహించడంలో ఉంది. ఈ వేళ ఏర్పాటు చేసినవి స్టాట్యూటరీ బోర్డులు కాక పోయినా సంపూర్ణంగా వాటికి అవకాశం ఇచ్చి ఆ రీజియనుకు సరిపోయే కార్యక్రమాలు రూపొందించడమే కాకుండా ఆ చైర్మెనును స్టేట్ ప్లానింగు బోర్డులో ఎక్స్ అఫీషియో మెంబర్సుగా చేర్చడం జరిగింది. కొన్ని ప్రాంతాలను వెనుకబడిన ప్రాంతాలుగా డిక్లేర్ చేయలేదని అన్నారు. దానిలో అది కూడా వ్రాసాము. ఈ కమిటీవారు కూర్చొని ఆ ప్రాంతంలో వెనుకబడినటువంటి ప్రాంతం ఏదో నిర్ణయించుకునే అధికారం వారికి ఇవ్వబడింది. వాళ్లు రికమెండు చేస్తే ఒప్పుకుంటారు. అందు వల్ల ఈనాడు ఆ బాధ్యత వాళ్లకు అప్పగించడం జరిగింది. వాళ్ల ప్లాను ప్రొవిజను ఎంత వస్తుందో దానిలో రెగ్యులర్‌గా ఎంత వస్తుందో, బ్యాక్‌వర్డు రీజియన్‌గా ఎంత వస్తుందో, ఆ డబ్బును ఎట్లా ఖర్చు పెట్టుకోవాలో, ఏఏ స్కీమ్సుమీద ఖర్చు పెట్టుకోవాలో, ఏఏ పరిశ్రమలు తీసుకొని రావాలో, ఎక్కడెక్కడ ఇరిగేషను ప్రోజక్టు తీసుకొని రావాలో చెప్పే అధికారం, ప్రణాళికను రూపొందించుకొనే అధికారం కూడా ఆ బోర్డ్సుకు ఇవ్వడం జరిగింది. అందువల్ల అందులో అధికారాలు ఇవ్వలేదనే సమస్య లేదు. అవి తప్పకుండా పని చేస్తాయని నాకు ఉంది. ఈ అసెంబ్లీ

హడావిడిలో ఉండడంవల్ల ఫంక్షను కాలేదు. ఈ అసెంబ్లీ అయిన వెంటనే వాటి బాధ్యతను అవి తీసుకొంటాయి. అందులో ఫస్టు డ్యూటీ ఏమిటంటె,- ఆ రీజియన్ లో అ ప్లానింగు కమిషనువాళ్లు నిర్ణయించిన యార్డు స్టిక్ ప్రకారం ఏ ప్రాంతం, ఏ పంచాయతి సమితి. ఏ ఏరియా బ్యాక్ వర్డు ఏరియా అనే నిర్ణయం చేస్తాయి. అవి న్యాయంగా,జరుగుతాయి. రిక్రూట్ మెంట్ గురించి లేకపోతే ఎడ్యుకేషను ఫెసిలిటీసు గురించి ఇదివరకు తెలంగాణాలో ముల్కీ రూల్సు ఉన్నాయి కాబట్టి ఇక్కడ జరుగుతున్నది, మిగతావాళ్లకు జరగడం లేదనే వాదన ఏదైతే ఉందో దానిని తీసివేసి అన్ని జిల్లాలలో అన్ని ప్రాంతాలలోకూడా అక్కడ స్థానికులకు లాభం కలగాలనే ఉద్దేశంతోనే ఇది తీసుకొని రాబడింది. ఈ అమెండుమెంటు యొక్క ముఖ్యోద్దేశం, సిక్సు పాయింట్సు ఫారమ్యులా ముఖ్యోద్దేశం ఇదే. శ్రీరాములుగారు చెప్పారు, ఇదంతా చాలా సంకుచితమైనటువంటిది, ఎవరో మన కాన్‌స్టిట్యూషనల్ అమెండ్ మెంటు గురించి, ఫండమెంటల్ రైట్సు గురించిమాట్లాడారని వారు కోట్ చేశారు. నేను ఒకటే మనవిచేస్తున్నాను. కాన్‌స్టిట్యూషన్‌లో వున్నా లేకపోయినా, మనము స్థానికుల సౌకర్యముకొరకు కొన్ని అడ్మినిస్ట్రేటివ్ అరేంజ్‌మెంట్సు చేసుకోవాలి. లోకల్ పీపుల్‌ను సాటిస్‌ఫై చేయాలి అనేటటువంటి అభిప్రాయము గవర్నమెంటుకు వున్నది.

శ్రీ ఎ. శ్రీరాములు :—అలా చేయండి, దానికి కాన్‌స్టిట్యూషనల్ అమెండ్-మెంటు ఎందుకు ?

శ్రీ జె. వెంగళరావు :—ఉదాహరణకు, సెంట్రల్ సెక్టార్ ప్రాజెక్ట్సు మన స్టేటులో కూడ ఉన్నాయి. ఆ పెద్దపెద్ద ప్రాజెక్ట్సులో కేరళ మొదలైన ఇతర స్టేట్సు నుంచి వచ్చి చిన్నచిన్న ఉద్యోగాలలో కూడ పనిచేస్తున్నారు. అవి స్థానికులకే దొరికేటట్లుగా అన్ని రాష్ట్రాలకు సంబంధించి ఈ వాదన నేషనల్ ఇంటిగ్రేషన్ కౌన్సిల్‌లో వచ్చింది. ప్రధానమంత్రి దీనికి ఎగెనెస్టుగా చెప్పినప్పటికి వారు ఒక మాట ఏమి చెప్పారంటే, రూ. 500 లకు తక్కువ ఉన్నటువంటి ఉద్యోగాలు అన్నీ లోకల్ పీపుల్‌కే ఇవ్వాలి అనేదానిని ప్రధానమంత్రి ఒప్పుకొన్నారు. దానిని అమలు చేయడానికి మనముకూడ ప్రయత్నం చేస్తున్నాము. కనుక ఇందులో జాతీయ సంకుచితత్వము లేక కాన్‌స్టిట్యూషనల్ రైట్సును పగలగొట్టడం అనే మాట ఎక్కడా లేదు. ఏమైనా పెద్దపెద్ద ఎగ్జిక్యూటివ్ పోస్టులలో ఎక్కడైనా చేయవచ్చుగాని చిన్నచిన్న ఉద్యోగాలలో స్థానికంగా అవకాశాలు కల్పించాలి అనే విషయంలో సెంట్రల్ సెక్టార్ ప్రాజెక్టులలోకూడ ఈ విధంగా నేషనల్ ఇంటిగ్రేషన్ కౌన్సిల్‌లో ఒప్పుకొన్నారు. ఇది అన్ని రాష్ట్రాలు అమలుజరపాలి అనేటటువంటి పద్ధతిలో ఉన్నది. మనము కూడ చేస్తున్నాము. ఎక్కడెక్కడ చిన్న ఉద్యోగాలు విషయంలో ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్‌వాళ్ల తప్పువల్ల గాని, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసరుపొరపాటువల్లగాని ఎంతమంది అవుట్ సైడర్సును వేస్తున్నారు అనేటటువంటిది కూడ వాచ్ చేస్తున్నాము. దానివలన సంకుచిత్వము అనిగాని రాష్ట్ర దురభిమానము అనిగాని అంటే నేను ఒప్పుకోను. న్యాయంగా రాష్ట్రంలో వున్నవాళ్ళకు లాభము కలగాలి అనేటటువంటిది దీనియొక్క ఉద్దేశము. 1969 లో తెలంగాణా ఉద్యమం రాకపూర్వం, హైకోర్టు ఈ ముల్కీ

రూల్సు స్ట్రయిక్ డవున్ చేసినప్పుడు వాంచూ కమిటీ వేసినప్పుడు, వాళ్లు రెకమెండేషన్సు చేశారు; దీనిని కాన్‌స్టిట్యూషనల్ ఆమెండ్‌మెంట్ తీసుకురాకుండా ఎట్లా దీనిని అడ్మినిస్ట్రేటివ్‌గా అమలుచేయాలి, లోకల్ పీపుల్‌కు ఎట్లా అవకాశాలు కలుగజేయాలి అనేటటువంటి వాదన వచ్చినప్పుడు ఆనాడు మేము అక్కడ మంత్రివర్గములో కూర్చొని ఎట్లయినాసరే, కాన్‌స్టిట్యూషనల్‌గా గాని. అన్‌కాన్‌స్టిట్యూషనల్‌గాగాని లోకల్ పీపుల్‌ను శాటిస్‌ఫై చేయాలి, కోర్టుకు వెళ్ళితే ఛాలెంజ్ చేస్తారు. అది ఆగదు గనుక అడ్మినిస్ట్రేటివ్‌గా పబ్లిక్ సర్వీసెస్ కమీషన్ నుంచి రిక్రూట్‌మెంట్ విత్‌డ్రా చేసి, 21 జిల్లాలలో కలెక్టర్సుకు అధికారము ఇచ్చి లోకల్ రిక్రూట్‌మెంటు కొరకు నోటి మాట చెప్పి చేయించాలి, రిటన్ ఆర్డర్సు ఇస్తే అది కోర్టులో ఆగదు కనుక ఆరకంగా అరేంజమెంటుచేయాలని ఆనాడు నిర్ణయము తీసుకొన్నాము. అది ఈ మధ్యవరకు అమలుజరుగుతున్నది. అందులో స్థానికుడు అని ఎట్లా రుజువుచేయాలి అంటే, ఆ జిల్లాలోని హైస్కూలులో చదువుకొన్నట్లు సర్టిఫికెట్టు ఉండాలి, అదిచూచి చేయండి అని నోటిమాటలలో ఆ రోజు చెప్పడం జరిగింది. ఇది కన్వీనియన్సు కోసం చెప్పిన మాట. ఈనాడు కూడ ఈ అమెండ్‌మెంటు తీసుకువచ్చి ప్రసిడెన్షియల్ ఆర్డర్ ద్వారా ఈ "లోకల్" అంటే డిస్ట్రిక్ట్‌లెవల్‌లో ఎట్లా, డివిజినల్ లెవల్‌లో ఎట్లా. స్టేట్ లెవల్ ఎట్లా అనే దానికి మనము నిర్ణయము చేసుకొని ఆవిధంగా చేస్తే కాన్‌స్టిట్యూషనల్‌గా ఉన్న ఇబ్బంది పోతుందని మనవిచేస్తున్నాను. ఇప్పుడు శ్రీరాములుగారు ఇంకా చాలామంది మిత్రులు చెప్పారు. మన తెలంగాణా రీజినల్ కమిటీ కూడ ఈ కాన్‌స్టిట్యూషనల్ అమెండ్‌మెంటుతోనె మనకు వచ్చింది అనే విషయం మరచిపోవద్దు, దానిని కూడ ఇప్పటివరకు, ఈ 15 సంవత్సరములు ఫోర్సులో పెట్టుకొని దానివల్లనే ఫంక్షన్ చేసుకొన్నాము, అది ఈ వేళ అక్కరలేదని ఈ బోర్డువేస్తున్నాము గనుక ఈ అధికారముతోనే, ఈ కన్‌స్టిట్యూషనల్ అమెండ్‌మెంటువలన ప్రసిడెంటును ఆథరైజ్‌చేస్తూ, ఈ ఆథరైజేషన్ దావరా మళ్ళీ ప్రసిడెన్షియల్ ఆర్డర్ ద్వారా సర్వీసస్ రిక్రూట్‌మెంటులో గాని, క్యాడర్ అలాట్‌మెంటులో గాని లేకపోతె ఎడ్యుకేషనల్ ఫెసిలిటీస్‌లోగాని ఏమి చేయాలి అనేటటువంటదానికి ఒక ఆర్డర్ ఇష్యూచేస్తే, కోర్టుకు వెళ్ళితే ఇది కొట్టివేయకుండా ఉండాలి అనే ఉద్దేశముతోనే కాన్‌స్టిట్యూషనల్ సేఫ్‌గార్డు ఇవ్వాలని అది చేయడం జరిగింది. ఆమధ్య స్నేహితులు అడిగారు:-మీరు కలెక్టరుకు అధికారము ఇచ్చారు కదా, ఈ వాంచూ కమిటి రెకమెండేషన్సు ప్రకారం. మరి నోటి మాటలలో చెప్పితే కలెక్టరు చేయకపోతె లేక ఎవరైనా ఛాలెంజ్ చేస్తే. మీకు లీగల్ వ్యాలిడిటీ ఏమిటి అని, అందుకోరకేచేశాము. దాని రెమిడీ కోసమే ఇవన్నీ చేస్తున్నాము. అందరికి న్యాయము చేసింది ఈగవర్నమెంటు అనేటటువంటి విశ్వాసము ప్రజలందరిలో ఏర్పడేందుకు ఈ కార్యక్రమము చేయడం జరిగింది. అందువల్ల అపోహాలకు తావు ఇవ్వకుండా, ఉద్రేకమైన ఉపన్యాసాలకు దిగకుండా, గతాన్ని మరచిపోయి అందరికి న్యాయము చేయడానికి మనము ప్రయత్నం చేద్దాము. వరంగల్ విషయంలో ఒక ఉపన్యాసము రాజారామేశ్వరరావుగారు ఉపన్యాసము జనార్దనరెడ్డిగారు కోట్ చేశారు. నేను జనార్దనరెడ్డిగారికి పురుషోత్తమరావుగారికి ఒకటే మాట చెప్పుతున్నాను. వరంగల్‌గాని, తెలంగాణాలో ఏ ప్రాంతముగాని, ముల్కీగాని, నాన్-ముల్కీగాని ఈ ఉద్యమాలు వారిని బాగుచేయలేవు. వరంగల్‌కోసం మీరు పోట్లాడదలచుకొంటే అక్కడ వాటర్ వర్క్సు తీసుకురావాలి. అక్కడనుంచి నీటి సౌకర్యము కలుగజేసిన

నాడు వరంగల్ బాగుపడుతుంది గాని, ఈ ఉద్యమాలవల్ల బాగుపడదు. మీరు కావాలంటే మళ్ళీ అక్కడ కాకతీయ ఔన్నత్యాన్ని కలిగించడానికి గవర్నమెంటుతోటి పోట్లాడండి. పెద్దఎత్తున, అలాగే లోయరు మానేరు ప్రాజెక్టుకొరకు మీ శక్తిని ఉపయోగించండి, అలాగే ఇంకా మీ దగ్గర శక్తి ఉంటే వరంగల్‌లో కాకతీయ విశ్వవిద్యాలయము పెట్టడానికి ప్రయత్నం చేయండి అప్పుడు మీరు నిజంగా వారికి సేవ చేసినవాళ్ళవుతారు. అంతేగాని శుష్క ఉపన్యాసాలవల్ల ప్రయోజనంలేదు. అది తెలంగాణాను బాగుచేయడం కాదు. అందువల్ల ఈ విషయాల గురించి నేను తిరిగి స్నేహితులకు మనవిచేసేది, పాత విషయాలను గుర్తు పెట్టుకొని ఇవన్నీకూడ మనము పాడు చేసుకోవద్దని. ఇప్పటికే మనము చాలా నష్టపడ్డామని, కేంద్రము నుంచి సహాయాన్ని తీసుకొని మన ప్రాజెక్టును కంప్లీట్ చేసుకొని బాగుపడడానికి ప్రయత్నం చేద్దామని మనవిచేస్తున్నాను. అట్లాగే విశ్వవిద్యాలయము గురించికూడ చెప్పారు. ఈ కేంద్ర విశ్వవిద్యాలయము నిజంగా మనకు అదృష్టంగా వచ్చింది. అది హైదరాబాదు దగ్గరలో పెట్టి ఇంగ్లీషు మీడియంలో పెట్టి, అవసరమైతే టెంపరరీ అకామడేషన్ ప్రొవైడ్ చేసి దానిని ఇక్కడ త్వరగా ప్రారంభం చేయాలని ఆ కమిటీవాళ్ళకు చెప్పాము. వాళ్లు కూడ సానుభూతితో మన ఇబ్బందులను గుర్తించి రెకమెండ్ చేస్తామని అన్నారు. అవసరమైతే ఢిల్లీకివెళ్ళి అక్కడ ప్రధానమంత్రి తోను, విద్యాశాఖ మంత్రితోను మాట్లాడి నెక్స్ట్ జూన్‌నుంచి, అంతా గాకపోయినా, కొంతఅయినా ప్రారంభించాలి అనేటటువంటి పట్టుదల ప్రభుత్వమునకు ఉన్నది. ఆ విశ్వవిద్యాలయము దక్షిణ దేశములో మనకు ఒక మంచి విశ్వవిద్యాలయముగా ఉండాలని, అందులో ఆంధ్రప్రదేశ్‌కు చెందినటువంటివారికి నూటికి 80 మందికి సీట్లు ఇవ్వాలని మన రాష్ట్ర ప్రభుత్వము వాళ్ళ కమిటీ ముందు పెట్టాము. దానికోసం ప్రయత్నంచేసి, ఆ విశ్వవిద్యాలయము వలన మన విద్యార్థులు బాగుపడతారని, అది మంచి తెలివిగల విద్యార్థులను బాగుచేయడానికి ఉపయోగపడుతుందని మనవిచేస్తున్నాను. తరువాత, అనేకమంది ఈ సందర్భంలో మామూలు బడ్జెటు ఉపన్యాసములోవలె వారి నియోజకవర్గము గురించి అనేక విషయాలు చెప్పారు. మొత్తానికి, మనమంతా గత చరిత్రను మరచిపోయి ఆంధ్రప్రదేశ్ గౌరవ ప్రతిష్టలు కాపాడడానికి మన అభివృద్ధి కార్యక్రమాలు పూర్తిచేసి అన్ని రాష్ట్రాలకంటే మన రాష్ట్రము చాలా బాగుపడింది, ముందుకు వెళ్ళింది అనే పేరు తెచ్చుకొందామని స్నేహితులందరికి మనవిచేస్తూ ఈ కాన్‌స్టిట్యూషనల్ అమెండ్‌మెంటును, సిక్స్ పాయింట్ ఫార్ములాను బలపరచవలసిందిగా కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎ. శ్రీరాములు :— నేషనల్ ఇంటిగ్రేషన్ కౌన్సిల్‌లో 500 రూ. లకు తక్కువగల ఉద్యోగాలను స్థానికులకు ఇచ్చేటట్లు నిర్ణయించినట్లుగా ముఖ్యమంత్రిగారు చెప్పుతున్నారు. అలాంటప్పుడు, ఈ కాన్‌స్టిట్యూషన్ అమెండుమెంటు ఆంధ్రప్రదేశ్‌కు పరిమితము చేయుటలో ఉద్దేశ్యం ఏమిటి ?

శ్రీ జె. వెంగళరావు :— సెంట్రల్ ప్రాజెక్టులలో సాధ్యమైనంతవరకు అట్లా చేయాలని చెప్పారు.

శ్రీ ఎ. శ్రీరాములు :— ఇప్పుడు ఈ అమెండుమెంటు కేవలము ప్రభుత్వోద్యోగులకు పరిమితమైందా ?

శ్రీ జె. వెంగళరావు :— ప్రభుత్వముకే, ఇండస్ట్రీసుకు కాదు.

శ్రీ ఎ. శ్రీరాములు :— ఈ సిక్స్ పాయింట్ ఫార్ములా ఆమోదించాలి అని చెప్పారు. అసలు స్థానికుడు అంటే ఏ ఫార్ములాబట్టి చెప్పగలుగుతారు, దీనిని ఎలా ఆమోదించమంటారు ?

శ్రీ జె. వెంగళరావు :— ప్రసిడెన్షియల్ ఆర్డరు వచ్చినప్పుడు, ఆ విషయం చెప్పుతాము.

శ్రీ ఎ. శ్రీరాములు :—మనం నిర్ణయం చేసుకొనే విషయాన్ని ప్రెసిడెంట్ కు అప్పగించటం ఏమిటి?

శ్రీ జె. వెంగళరావు :—ఆయనకు అర్డర్ ఇచ్చేఅధికారం ఉంది. నాకు శ్రీరాములుగారికి లేదు.

శ్రీ పి. జనార్దనరెడ్డి :— ముఖ్యమంత్రిగారు యీ ప్రభుత్వఉద్యోగాలకే పరిమితమైనదని చెప్పారు. కార్పొరేషన్ కూడ అందులో ఇన్ క్లూడ్ చేయాలని కోరుతున్నాను. రీజనలైజేషన్ ఆఫ్ సర్వీసెస్ను ఇందులో ఇన్క్లూడ్ చేయండి.

శ్రీ జె. వెంగళరావు :—సిక్స్పాయింట్ ఫార్ములా, ఇంటిగ్రేషన్కు మీరు ఒప్పుకొంటే మిగతావి నేను ఆలోచిస్తాను.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—అధ్యక్షా, "లోకల్" అన్నది మీరు యీ హావుస్లో తీసుక వచ్చినపుడు దానిని ఎక్స్ప్లయిన్ చేయండి. లోకల్ అంటే ఏమిటో క్లియర్ గా చెప్పాలి. పబ్లిక్ మీటింగ్ లో అది పాసైంది. అందరూ ఒప్పుకొన్నారంటే- మేము పల్లెటూరి ప్రజలవలె కూర్చుని ఇక్కడ లేము.

శ్రీ జె. వెంగళరావు:— పల్లెటూరి ప్రజలు ఎన్నుకొంటే మీరు వచ్చారు.

శ్రీ పి. జనార్ధన రెడ్డి :— కార్పొరేషన్ విషయం చెప్పలేదు.

శ్రీ జె. వెంగళరావు :— కార్పొరేషన్ కాదు. గవర్న మెంట్ సర్వీసెస్ మాత్రమే.

శ్రీ డి. వెంకటేశం :— సెంట్రల్ యూనివర్సిటీ ఇంగ్లీషు మీడియమ్తో ఉంటుంది అన్నారు. ఇంగ్లీషు మీడియమ్తో పెట్టబోయే యూనివర్శిటికి ఫీడర్ స్కూల్సులో ఏ మీడియమ్ మీరు పెట్టబోతున్నారు ? అవి ఏ డేట్ నుంచి పెట్టబోతున్నారు? లోకల్ అండ్ రెసిడెన్షియల్ క్వాలిఫికేషన్ డెఫినిషన్ విషయంలో దానిని పబ్లిక్ ఒపీనియన్కు పెట్టే అవకాశం ప్రభుత్వానికి ఉందా?

శ్రీ జె. వెంగళరావు :— ఫీడర్ స్కూల్సు విషయం బడ్జెట్ సెషన్ వచ్చినపుడు ఎడ్యుకేషన్ మినిస్టర్ ను అడగండి. అది వేరే సబ్జక్ట్. సెంట్రల్ యూనివర్శిటికి సంబంధం లేదు. లోకల్ డెఫినిషన్ చేసేటపుడు ఎక్కువమందికి ఆమోదయోగ్యం అయ్యేటట్లు చేయటానికి ప్రయత్నం చేద్దాము.

శ్రీ వి. శ్రీకృష్ణ :— ఈ రీజినల్ ఇంబాలెన్సెస్ మన స్టేటులోనే కాకుండా అనేక స్టేట్స్‌లో ఉన్నాయి. అన్నిచోట్ల యీ సమస్య తలనొప్పిగా తయారై అపరిష్కృతంగా ఉంది. రీజినల్ ఫీలింగ్స్‌కు, ఉద్యమాలకు కారణం అవుతున్నది. కాబట్టి మన యీ సొల్యూషన్ మొత్తం భారతదేశానికి ఒక సొల్యూషన్‌గా ఎడాప్ట్ చేయటానికి టేకప్ చేస్తారా?

శ్రీ జె. వెంగళరావు :—ముందు మన ఇల్లు చక్కబెట్టుకొన్నతర్వాత భారతదేశం సంగతి ఆలోచిద్దాము.

శ్రీ సి. వి. కె. రావు :— సెంట్రల్ యూనివర్శిటీలో డిగ్రీకోర్సులు ఉంటాయి అందరికి అందులో స్థానం ఉంటుంది అని చెప్పారు. యూనివర్శిటీ గ్రాంట్స్ కమీషన్ చైర్‌మన్ రేడియోలో మాట్లాడుతూ అందులో హైయర్ కోర్సెస్, రిసర్చి స్పెషలైజ్డ్ సబ్‌జక్ట్స్ ఉంటాయని, మామూలు ఎడ్యుకేషన్ కోర్సెస్ కొరకు ఆ యూనివర్శిటీ కాదని ఏదో నీళ్లు కారుస్తూ చెప్పిన విషయం ముఖ్యమంత్రిగారు విన్నారా? దానిమీద ఏదైనా క్లారిఫికేషన్ పొందారా? లేక, ఏదో మమ్మల్ని సంతృప్తి పర్చటానికి ఇలా ఉపన్యాసం చేస్తున్నారా?

శ్రీ జె. వెంగళరావు :— మిమ్మలను సంతృప్తిపర్చటానికి ఆచరణలో చేసి చూపించాలి. వారి మాటలు నీళ్లు కారుస్తున్నట్లు నాకు ఏమి కనబడలేదు.

శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి :— సిక్స్‌పాయింట్ ఫార్ములా ప్రధాన ఉద్దేశ్యము ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కనుక మన 5వ ప్లాన్‌లో వేసిన ఫార్ములేషన్స్‌లో యీ వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేకమైన స్ట్రెస్ లేదు గనుక ఇప్పటికైనా ఆ ఫార్ములేషన్స్ రివైజ్ చేసిగాని, ఎంఫసిస్ పెట్టి దానికి వచ్చే డబ్బుతో రాయలసీమ అటువంటి వెనుకబడిన ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి కృష్ణనీటి మళ్లింపు 5వ ప్లానులో అమలు జరిపే అవకాశం ఉన్నదా?

శ్రీ జె. వెంగళరావు :— ప్లాన్ డిసైడ్ చేసినపుడు రీజినల్ ప్లానింగ్ బోర్డులు స్టేట్ ప్లానింగ్ బోర్డ్ డిస్కస్ చేసినప్పుడు అవన్నీ ఆలోచిద్దాము. రాయలసీమ ఏమిటి తప్పకుండా అన్ని ప్రాంతాలు డెవలప్ చేయటానికి రాష్ట్రప్రభుత్వం కృతనిశ్చయమై ఉంది.

Mr. Speaker :—The question is :

"That this House ratifies the amendments to the Constitution of India falling within the purview of the proviso to clause (2) of article 368 thereof, proposed to be made by the Constituti ›n (Thirty-second Amendment) Bill, 1973, as passed by the two Houses of Parliament."

The motion was adopted.

Mr. Speaker :--The question is :

',That this House take into consideration the six-point formula

The motion was adopted.

Mr. Speaker : -The House now stands adjourned till 4 P. M. this evening.

The House then (1.05) adjourned till 4 P. M. on 5-2-74.

The House reassembled after Lunch at 4-00 p. m.

(Mr. Speaker in the Chair)

Business of the House

Sri M. Narayan Reddy :— Sir, I like to submit that recently an incident took place in which the droppings of fertilisers unloaded from the ships at various ports like Vizag, and Madras amounting to several hundred tonnes (more than 500 tonnes or so) were auctioned at much higher rate by the Food Corporation of India. As a matter of fact those droppings were due to our State. The auction and collection of droppings is irregular and undesirable.

I request the Chief Minister to take a note of this and take up the matter with the Government of India that they would not do so; and that the droppings be allotted to us and whatever quantity they have auctioned, an equivalent of that may be given to us.

Sri J. Vengal Rao:— He may pass on the information, Sir.

Sri C. V. K. Rao:—Sir, a note has been circulated to us on 15-1-72, which speaks of various allegations as pointed out by the P. W. D. Secretary. I would request the Chief Minister, through you, to place on the Table of the House, a report on the action taken by the Government, on the lapses pointed out therein by the Secretary.

(No reply)

MESSAGES FROM THE COUNCIL

Mr. Speaker :— I have to announce to the House that I have received the following messages from the Chairman of Legislative Council:

1. "In accordance with Rule 150 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Council, I return herewith the Andhra Pradesh EntertainmentsTax(Amendment) Bill, 1974, which was passed by the Andhra Pradesh Legislative Assembly at its sitting held on 31st January, 1974, and transmitted to the Legislstive Council for its recommendations, duly signed by me and to state that this House has no recommendation to make to the Andhra Pradesh Legislative Assembly in regard to the said Bill."

2. "In accordance with Rule 150 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Council I return herewith the Andhra Pradesh General Sales Tax (Amendment) Bill, 1974, which was passed by the Andhra Pradesh Legislative Assembly at its sitting held on 30th January, 1974, and transmitted to the Legislative Council for its recommendation, duly signed by me and to state that this House has no recommendation to make to the Andhra Pradesh Legislative Assembly in regard to the said Bill."

3. "In accordance with Rule 150 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Council, I return herewith the Andhra Pradesh General Sales Tax (Second Amendment) Bill, 1974, which was passed by the Andhra Pradesh Legislative Assembly at its sitting held on 30th January, 1974 and transmitted to the Legislative Council for recommendations, duly signed by me and to state that this House has no recommendations to make to the Andhra Pradesh Legislative Assembly in regard to the said Bill."

## ANNOUNCEMENTS

re : Change in the Party position of Sri Shafiur Rahman.

Mr. Speaker :—"I am to announce to this house that Sri Shafiur Rahman, a Member of the Majlis Ittehad-ul-Muslimeen has requested me that he may be considered as an Independent Member and that a seat may be allotted to him in the House accordingly."

re : Appointment of House Committee to examine Electricity due to be paid by Ferro Alloys Company etc., Garividi.

Mr. Speaker :—"As already announced by me on the Floor of the House on the 2nd regarding the appointment of a House Committee to go into the entire matter relating to electricity dues to be paid by Ferro Alloys Company and Ferro Cyllican, Garividi, I am appointing the House Committee consisting of the following Members :—

1. Sri P. Narasa Reddy.
2. Sri G. Bhupathi.
3. Sri V. Srikrishna.
4. Sri A. Narsing Rao.
5. Sri Kudipudi Prabhakar Rao.

Sri P. Narasa Reddi will be the Chairman.

I hope this Committee will give its Report, as early as possible.

## SHORT DISCUSSION

re: Enquiry Report on the Execution of Perubhotlapalem Deep-cuton Nagarjunasagar Right Canal.

శ్రీ వి. శ్రీకృష్ణ :—నేను మాట్లాడిన తరువాత దయచేసి 5 నిమిషాలు పార్టీ లీడర్సుకు యివ్వండి.

Mr. Speaker:—Many Members have informed that they have reserved seats thinking that House is going to adjourn soon. We will have the discussion for an hour and the Chief Minister will reply.

శ్రీ సి.వి.కె. రావు:—దీనికి సంబంధించిన రిలవెంట్ రికార్డ్స్ ఉంటాయి గదా? అవి కూడ అందుబాటులో పెడితే ఫెసిలిటేట్ అవుతుంది.

శ్రీ జె. వెంగళరావు:—అవి టేబిల్ మీద పెట్టాలి అన్నమాట.

Mr. Speaker:—All the material and report is there. Let us proceed with the discussion.

శ్రీ వి. శ్రీకృష్ణ:—అధ్యక్షా, దాదాపు అయిదారుగురు మినిష్టర్స్, చీఫ్ మినిష్టర్స్‌తో సహా, ఆఫీసర్స్, యింజనీర్స్ యిన్‌వాల్వ్ అయినటువంటి ఈ సమస్య చాలా కాలంగా సభ దృష్టికి, అందరి దృష్టికి వెళ్ళినటువంటి సమస్య కాబట్టి ఫైల్స్ మిస్‌ప్లేస్ కాకుండా టాంపర్ కాకుండా వెంటనే ముఖ్యమంత్రి అన్నిటిని సేఫ్ కస్టడిలోకి తీసుకోమని చెబుతున్నాను.

శ్రీ జె. వెంగళరావు:—ఇదివరకే అయిపోయింది.

శ్రీ వి. శ్రీకృష్ణ:—ఈ కేసు కమిషనర్ ఆఫ్ ఎంక్వయిరి యాక్టు క్రింద కమిషన్‌కు వెళ్ళవలసినటువంటి అతి ముఖ్యమైన సమస్య. ఈ సమస్య అసలు, ఈ నూతన శాసనసభ ఎన్నిక కావడంతోనే, నా దృష్టికి, యిటువంటిదొకటి జరిగిందని, కోటి రూపాయలు గల్లంతు జరిగిందని వచ్చినప్పుడు ఒక వ్యక్తిని డిప్యూట్ చేసి, ఆ కాంట్రాక్టు, టరమ్స్ తీసుకురమ్మంటే అతను తీసుకువచ్చాడు. దానిలో రివైజ్డ్ ఎస్టిమేషన్ కోటి రూపాయలకు ఎక్కువ ఉన్నదని, పన్నెండు లక్షల రూపాయలు, నాలుగు పర్సెంట్ ఇంటరెస్ట్ మీద, ఎడ్వాన్స్ యిచ్చారని, మూడు నాలుగు సంవత్సరాలు గనుక దాటితే 25 పర్సెంట్ ఎక్స్‌ట్రా-55 లక్షల రూపాయలు-అల్లుడికట్నంగా-చెల్లించాలని అందులో వుంది. ఈ విషయం తెలిసినప్పుడు నేను వెంటనే ప్రశ్న పంపించాను. ప్రశ్న రావడం, రిప్లయ్ తెప్పించడం ఆలస్యమవుతుందని మొట్టమొదట బడ్జెట్ స్పీచ్ లోనే దాని వివరాలు కూడా చెప్పడం జరిగింది. దాని టరమ్స్, కాంట్రాక్టు కండిషన్స్ అన్నీ కూడా చెప్పడం జరిగింది. తరువాత, దానికి సంబంధించి, ఎలైడ్ సబ్జెక్టు, గుండ్లకమ్మ ఎక్విడెట్టు గురించి వస్తే, అప్పుడు కూడా యిది వెనకబడిపోతుందని, ఆ సందర్భంలో కూడా పేరుభోట్లపాలెం డీప్‌కట్ గురించి కూడా బడ్జెట్ స్పీచ్‌లో నేను చెప్పాను. గుండ్లకమ్మ విషయం వచ్చినప్పుడు-జులై 8న మళ్ళీ దానిని ఎక్కువ చేయడం జరిగింది. డైరెక్టుగా దానికి సంబంధించిన ప్రశ్న 1972 సెప్టెంబర్ 5వ తేదీన వచ్చింది. అప్పుడు మేము అడిగితే, మంత్రిగారు సమాధానం చెబుతూ-నరసారెడ్డిగారు-వాగ్దానం కూడా చేశారు. I have asked the Secretary P. W. D. He was not in the picture when the contract was entered. Therefore, he has enquired into this. I have also seen the proceeding as to how the matter has been enquired. It has not come to a final stage. When it comes to finality, I will place it in the House.' అన్నారు. అప్పుడే నేను హెచ్చరిక చేశాను. పెద్ద ఎత్తున జరిగిన వ్యవహారం. రెండు లక్షలు స్వాహా చేసిన విషయం. ఈ గల్లంతు అయిన దానిగురించి ఎంక్వయిరి

చేయించి సభముందుకు రావాలని చెప్పాను; నవంబరు బడ్జెటు అంటారని, పబ్లిక్ ఎక్కౌంట్సు కమిటీకి ఆ వ్యవహారాన్ని గురించి తెప్పించడానికి ప్రయత్నం చేశాను. అయితే, కొన్ని చిక్కుల వలన అప్పుడది రాలేదు. ఆ విషయమై నేను ఎ. జి. ని ఎడ్రెస్ చేశాను కూడా. ఇప్పుడు, దీనివిషయంలో మేము దృష్టికి తీసుకు రావడమేగాక, మంత్రిగారు వాగ్దానం మేరకు, సెప్టెంబరు 5 న వచ్చిన దానికి, నవంబరు 15కి మొత్తం డిజైన్ చేసి పెట్టారు. వారి పాశ్రి వారు నిర్వహించారు; సెక్రటరీ వారిపాత్ర వారు నిర్వహించారు; డిటెయిల్డ్‌గా వెళ్ళి, థరోగా స్టడీచేసి-యివి స్పెసిఫిక్ ఎలిగేషన్స్, రిపోర్టు నవంబర్ 15 వ తేదీన పెట్టబడింది. 1972 నవంబరు 15 అంటె, ఇప్పుడు 74 ఫిబ్రవరిలో మా ముందుకు చర్చకు వస్తున్నది. ఈ మధ్యకాలములో గవర్నరు పరిపాలన వున్న మాట వాస్తవమే. అంతకుముందువున్న ప్రభుత్వం దాదాపు, హడావుడిగా, ఆందోళన సమస్యపై వున్నది; నెలా పదిహేనురోజుల టైము వారికి వున్నదనుకోండి; ఈ పీరియడ్ అంతా తొక్కిపట్టారు. ఇప్పుడు పాప్యులర్ గవర్నమెంటు వచ్చిన తరువాత, శాసనసభ వచ్చినతరువాత, బయటకు తీసుకురావడానికి అవకాశం కలిగింది, నేననుకుంటాను-యీాలోపల, యీ రిపోర్టు పెట్టినతరువాత, దీనికి సంబంధించిన చీఫ్ ఇంజనీర్‌గారు అకస్మాత్తుగా గుండె ఆగి చనిపోయారు. ఇదంతా నేను ఎందుకు చెబుతున్నానంటే-కాలయాపనవల్ల ఎంత నష్టం జరుగు తుందో ఉదాహరణగా దీనిని నేను మనవి చేస్తున్నాను. దీనికి కారణం ఎవరో, ఎక్యూజ్డ్‌ను నిర్ణయించడంలో, రికవరిస్ చేయవలసి వచ్చినప్పుడు దానికి బాధ్యు లను నిర్ణయించడంలో, కాలయాపన చేయకుండా వెంటనేగనుక చేసినట్లయితే అందుకు అవకాశముంటుంది. లేకపోతే, వీటివలన ఏమీ ఉపయోగం ఉండదు. అతి త్వరితంగా యిటువంటి వాటి విషయంలో జరగాలని మేము ఆదుర్దా ప్రకటించడానికి కారణం అదే. ప్రతి స్పీచ్‌లోను-రిసోర్‌సెస్ గురించి చర్చించే టప్పుడు, బడ్జెట్ పై చర్చించేటప్పుడు, ప్రతిసారీ యీ విషయాన్ని చెప్పడం జరిగింది. మొన్నకూడా, గవర్నర్ ఎడ్రెస్ సందర్భంలో చెప్పడం జరిగింది. దీనితోబాటుగా యింకా చాలా విషయాలువ్నాయి. నేను మరొక విషయం మీ దృష్టికి తీసుకువస్తాను. ఈ ఎంక్వయిరీ రిపోర్టులోనే—"It may further be observed that this was the beginning of the cases which, though important, were being processed by passing the Secretary, P. W. D., the other instances being the cases of tenders for Gundalakamma aqueduct and Perubhotlapalem deep cut." గుండ్లకమ్మ ఎక్విడెక్టు ఎంక్వయిరీలో వుంది. ఆ రిపోర్టుకూడా త్వరితంగా బయట పెట్టాలి. నేను స్వయంగా, డి. కృష్ణారెడ్డిగారనే ఒక కాంట్రాక్టరువస్తే, ఎంక్వయిరీ చేయిస్తే, ఆ కాంట్రాక్టులో లెస్సర్ కొటేషన్ పెట్టి దాదాపు అందులో లక్షా 80 వేల రూపాయలు దిగమింగడం జరిగింది. ఇటువంటివి చాలా వున్నాయి. దూపాడు చానెల్ విషయంలో రెండువేల యూనిట్సుకు ఎస్టిమేట్ వేస్తే, నాలుగువేల యూనిట్సుకు పే చేస్తే, అందులో మింగేశారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు

సంబంధించి ఒక థరో ఎంక్వయిరీ జరిపిస్తే, 50, 60 కోట్ల రూపాయలు దిగమింగేసిన ఎన్నో విషయాలు బయటపడటానికి అవకాశముంది. ఇటువంటి ఎంక్వయిరీ కమీషన్ చేయవలసిన అవసరం ఎంతయినా వున్నదని నేను మనవి చేస్తున్నాను. ఇంక, ఎస్టిమేట్సు గురించి ఒకటి, రెండు ఉదాహరణలు చెబుతాను. When estimates for the relevent scheme were not sanctioned, why in record time this was done? ఇది నిన్నటినుంచి చర్చకు వస్తున్నది. కాపర్ మైన్స్‌కు నీళ్ళు పోవాలంటే, ఏ విధంగా చేశారో ఒక్కసారి చూడండి. ప్రధానంగా మధ్యలో రెండు మైళ్ళు కాల్వ వదిలేశారు ఆ రెండు మైళ్ళు గనుక త్రవ్వివుంటే ఉపయోగకరంగా ఉండేది. 2.4 కోట్లు పెడితే పని పూర్తి అయ్యేది డీప్‌కట్స్ పూర్తి అయ్యేవి, తద్వారా 73 వ మైలువరకు సరాసరి వెళ్ళి గుండ్లకమ్మ పొటెన్షియాలిటీ పెంచడానికి అవకాశం ఉండేది. మొత్తం ఆంధ్ర ప్రాంతానికి తద్వారా దుస్థితి తప్పి వుండేది. డబ్బుఅంతా దిగమింగి, 64 వ మైలువరకు తీసుకొచ్చి పెట్టారు ఈ ఘటన ఎందుకు జరిగిందో పరిశీలించవలసి వుంది. ఇంక, దీనిలో చాలా స్ట్రిక్చర్స్ వున్నాయి. 'ది సీజ్ పెక్యూలియర్ కేస్' అని కామెంట్ చేశారు ఎంక్వయిరీ చేసిన ఆఫీసర్. సి. ఇ. గారు ఎస్టిమేట్సు ఏ విధంగా వేశారో, ఆయన టెండర్లు పిలవడానికి రెండు నెలలముందు చూపిన మొత్తం, రెండు నెలలతరువాత ఏ విధంగా డబుల్ అయిపోయిందో కూడా తమరు గమనించాలి. 69 లక్షలనుంచి కోటి 30 లక్షలకు 1-11-1971 కి పెరిగి పోయింది. రూ. 2,20,6500 లు. నాలుగు నెలలలో యింత మొత్తానికి ఎందుకు రివైజ్ చేయవలసి వచ్చింది? కోటి రూపాయలకు పైగా పెంచారు. ఇదివరకు కాంట్రాక్టరు చేసినది విత్ హోల్డ్ చేస్తూ వుంటే, మధ్యలో గవర్నమెంటునుంచి ఎమర్జెన్సీ ఆర్డరు రావడం, వారికి పూర్తిగా పేమెంట్ యిప్పించడం, పెనాల్టీ నుంచి ఎగ్జంప్టు చేయడం యివన్నీ జరిగాయి. వారు, కాంట్రాక్టరు కొల్యూడ్ అయి యీ విధంగా చేయడం జరిగింది. కోటిరూపాయలకు పైగా యీ విధంగా జరిగింది. ఇంక, ఫైల్స్ ఏ విధంగా మూవ్ అయ్యాయో ఒకసారి గమనించండి. సెక్రెటరీని ఇగ్నోర్ చేశారు. ఎందుకంటే—It was not routed through the Secretary. From the very beginning the Secretary was consistently opposing to take up the work beyond 64th mile. ఆ సెక్రెటరీని కన్సల్ట్ చేయకుండా, బై పాస్ చేసి, ఆయనవద్దకు ఫైలు పోకుండా చాలా దారుణంగా ప్రవర్తించారనేది దృష్టిలో పెట్టుకోవాలి. ఇంక, యీ ఫైలు ఎట్లా నడిచిందో చూడండి. "The time aspect deserves notice. In this case, unlike in most of the Government cases, things moved very fast at all stages. The proposal of the C.E. dated 7-9-1971 was received by the Joint Secretary P.W.D. (PW) on 7-9-1971. The processing of the case in the office was completed on 7-9-1971 itself. The note of the FA is dated 8-9-1971 and the Joint Secretary's note, recommending the proposal is also dated 8-9-1971. Minister (Irrigation) approved the proposal on 8-9-1971. మంత్రివర్గం మారిపోతూవుండగా, రెండు రోజుల్లో మొత్తం ఫైలంతా నడిచిపోయింది. అట్లా ఎన్ని జరుగుతున్నాయో? వీటిపై

ఎంక్వయిరీ జరిపితే, అనేక విషయాలు బయటకు రావడానికి అవకాశముంటుంది. ప్రతిసారీ, డబ్బులేదని, సామాన్యజనంపై పన్నులతో విరుచుకుపడుతూ వుంటారు. మరొకప్రక్కన యీ విధంగా కోట్లకుకోట్లు మింగుతూ వుంటారు. ఇటువంటి ఉదాహరణలు ఎన్నో వున్నాయి. ప్రభుత్వం వీటిపై ఎంక్వయిరీ చేయించడం అవసరమనేది దృష్టిలో పెట్టుకోవాలి. Without the approval of Government టెండర్స్ పిలవడం, యాక్సెప్టెన్సు అన్నీ చాలా త్వర త్వరగా జరిగాయి. ఎడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ లేకుండా, గవర్నమెంటు ఎప్రూవల్ లేకుండా టెండర్సు పిలిచారు. ఆ టెండర్సు ప్రాసెసింగు త్వరగా చేశారు. కాంట్రాక్టర్సు ఎవరెవరో ఇందులో స్పష్టంగా చెప్పారు. ఛీఫ్ ఇంజనీరుకు తెలుసు. నాలుగుమంది టెండర్సు పెట్టారు. ఇందులో అంతకుముందు సగం పనిచేసి మానేసినవారున్నారు. క్రొత్తగా కాంట్రాక్టు తీసుకొనేవారిలో ఆయన భాగస్థుడు. మూడు కంపెనీలకు ఒకాయనే ఉన్నాడు. Collusion between the contractors and the department was there. It is a deliberate action to bypass the Secretary and a serious ommission. ఇది సీరియస్ ఒమిషన్ అని ఆయన కామెంట్ చేశారు. ఒక కోటి రూపాయలు ఎడిషనల్‌గా టెండర్సులో వున్న రివైజ్డు ఎస్టిమేట్సులో పెంచినవి కోటి రూపాయలు, 4 పర్సంటు వడ్డీతో యిచ్చినవి 12 లక్షల రూపాయలు, కాంట్రాక్టు ఫుల్‌ఫిల్ కాకపోతే — ఇన్ టైమ్ పని జరగకపోతే ఎడిషనల్‌గా యిస్తామని కమిట్ అయిన 55 లక్షలు—25 పర్సంటు—మొత్తం ఒక కోటి 55 లక్షల రూపాయలవరకూ మొత్తం యిందులో ప్రభుత్వానికి, ప్రజలకూ దండుగ చేయడం జరిగింది. ఇదంతా గుటకాయస్వాహా చేసినట్లు తెలుస్తోంది. సస్పిషన్ నేచర్ ఉన్నదని రిపోర్టులో వ్రాశారు. కాబట్టి ప్రభుత్వం సమగ్రంగా పరిశీలన చేసి, సరయిన చర్యలు తీసుకొని, దీనినుంచి భవిష్యత్తులో అయినా గుణపాఠం తీసుకోవలసిన అవసరమున్నది. అందువల్లనే ఏదయినా ఒక విషయం ప్రభుత్వ దృష్టికి తెచ్చినప్పుడు—స్పీచస్‌లోగాని, క్వశ్చన్సులోగాని—ప్రభుత్వం దానిని సీరియస్‌గా తీసుకొని పరిశీలించాలి. డైరెక్టుగా వ్రాస్తే—మొతం ఫైల్సే మిస్ అవుతాయనే దృష్టితో నేను అప్పటినుండి యిప్పటివరకూ ప్రయత్నం చేస్తూ వున్నాను. రిపోర్టు తొందరగానే వచ్చింది. కాని సంవత్సరంన్నర మన అదుపులో లేనప్పుడు—యీ కాలం అయిపోయింది. గుండ్లకమ్మ విషయం ఉన్నది. ఇంకా అనేకం ఉన్నాయి. గోదావరీ ఎక్విడక్ట్‌లో అక్కడా 80 లక్షలు తినేశారనేది ఉన్నది. అందులో ఫైల్సు కూడా మిస్సింగు. ఇంకా అటువంటివి కొన్ని ఉన్నాయి, గరివిడి కుంభకోణం వంటివి కూడా ఉన్నాయి. ప్రభుత్వం ఎంక్వయిరీ పెట్టి పాఠింపు యాక్షను తీసుకోవాలి. ఇటువంటివి జాగ్రత్తగా చేస్తే ఆంధ్రదేశంలో ప్రజలమీద పడి అధికంగా పన్నులు వేయనక్కరలేదు. సరైన ఆఫీసరును పెట్టి ఎంక్వయిరీ చేయించాలి, ఈ డబ్బుతో పోచంపాడు, వంశధార. యింకొక్క ప్రాజెక్టు- మూడు ప్రాజెక్టులకు డబ్బు కూడా వచ్చేది—వాటిని ముగించుకోడానికి అవకాశం ఉంటే కూడా మట్టి, సిమెంటు, సున్నం అంతా మేసేసే పరిస్థితి తెచ్చారు. నర్సారావుపేట, నుండి ఏలూరు వరకూ నందికొండ

సిమెంటుఅని బజారులో అమ్మారు. సిమెంటు ప్రాజెక్టులో వేయకూండా మట్టి కలిపి వేసి యీ సిమెంటు అంతా తీసుకువెళ్ళి బజారులో బస్తా ఖరీదు 12 రూపాయలుంటే 6-7 రూపాయలకు అమ్మేవారు. 1962 నుంచి కూడా యీ ప్రాజెక్టు నిర్మాణం విషయంలో శ్రద్ధ వహించమని మేము చెబుతూవుంటే శ్రద్ధ చేయకుండా ప్రజల మీద పన్నులు వేసేకార్యక్రమానికి మాత్రం పూనుకోవడం జరిగింది. ప్రభుత్వం యీనాడు వెంటనే కమిషన్ అఫ్ ఎంక్వయిరీ యాక్టు క్రింద ఒక కమిషను వేసి ఎంక్వయిరీచేయించాలి. గుండ్ల కమ్మ వంటివి కూడా రిఫరున్సు వచ్చాయి కాబట్టి అదికూడా ఎంక్వయిరీలో చేర్చాలి. ఫైల్సు తీసుకొని.ఎంక్వయిరీ వేసి, సమగ్రమైన రిపోర్టు వచ్చే లోపల దానికి సంబంధించిన మనుష్యులను ఆ స్థానాలలో లేకుండా చేయాలి. ఎంక్వయిరీ కోసం—అదివరకు అనుభవం కలిగి, చేయగలడు, ధైర్యం వున్న వ్యక్తి అనుకున్న వారిని—హైకోర్టు జడ్జిని ఎంక్వయిరీ కమిషనుగా వేయాలి. మన స్టేటు బయటనుంచి తెచ్చి అయినా—పరాజమన్నారు గారి వంటివారినో వేసి-మంచి కమీషను వేసి ఎంక్వయిరీ చేయించాలని కోరుతూ నేను విరమిస్తున్నాను.

శ్రీ పీటర్ పాల్ (ప్రత్తిపాడు) :—అధ్యక్షా, ఈ నివేదికను పరిశీలించి చూచినట్లయితే మొట్ట మొదటి నుంచి కూడా ఒక అభిప్రాయాన్ని మనసులో పెట్టుకొని యీ అధికారి యీ నివేదికను తయారు చేసినట్లు కనిపిస్తోంది. కాని నిష్పక్షపాతంగా విచారించి పబ్లిక్ నీడ్ ఏమిటో కనుక్కొని-ప్రభుత్వంలో వున్న వారు, ప్రభుత్వ యంత్రాంగమే కాకుండా-ప్రభుత్వ సిద్ధాంతాన్ని రూపొందించే వారు చెప్పిన మాటలను పెడతోవను పెట్టించే విధంగానే-ఫండ్సు లేవనే ఒక్క మాటనే స్ట్రెస్ చేస్తూ యీ విధంగా రిపోర్టు తెచ్చారు అనిపిస్తున్నది. వారు దీనిని నిష్పక్షపాత దృష్టితో చూడలేదని మనవి చేస్తున్నాను. ఒకచోట మంత్రి గారు హామీ ఇచ్చారు. -పనంతా పూర్తిచేస్తాము. రైటు కెనాలు, లెఫ్టు కెనాలు రెండింటినీ పూర్తి చేసి తొందరగా నీళ్లు తెస్తాము అని, నాగార్జున సాగర్ వస్తోంది, త్వరగా నీళ్లు కావాలి అనేది ప్రజాభిప్రాయంగా ఉన్నది. ఆ దృష్టితో 22 ఏండ్లలోనూ కూడా తొందరగా పని పూర్తి చేయాలన్నా వెనుకబడిపోతుంది అనే దృష్టితో తొందరగా చేయాలని మంత్రిగారు చేసి వుంటారు. ఈ కార్యదర్శి గారి నివేదక ప్రకారం చూస్తే వంద ఏండ్ల వరకూ నాగార్జునసాగర్ ప్రాజెక్టు వచ్చేది కాదు. నీళ్లు యిచ్చినా పుచ్చుకోడానికి కూడా అవకాశం లేకుండా పోయేది. వారు మనసులో ఏదో పెట్టుకొని యీ నివేదికను యీ విధంగా యిచ్చారనుకుంటాను. తరువాత, అధికారులు నివేదిక సమర్పించేటప్పుడు వారిని తోసిపుచ్చి చేశారనే అభిప్రాయంతో--దురభిప్రాయంలో వుండి వీరు త్వరత్వరగా చేశారు అంటున్నారు. 8. 7. 71 న జాయింటు సెక్రటరీ ఆ ఫైలు మూవ్ చేసేటప్పుడు కార్యదర్శి ఆఫీసులో ఉన్నారా లేదా అనేది కూడా యీ నివేదికలో పొందుపరచలేదు. వారు ఉండి వుంటే ప్రొసీజరు ప్రకారం సెక్రటరీకి పోకుండా

ఫైలు వెళ్ళడానికి వీలులేదు, తప్పకుండా సెక్రెటరీకి వెళ్ళవలసిన అవసరమున్నది. కాని కొన్ని పరిస్థితులలో జాయింటు సెక్రెటరీ డైరెక్టుగానే ఫైల్సు మూవ్ చేసే అలవాటు కూడా మన ప్రభుత్వంలో యిప్పటికీకూడా నడుస్తున్నది అనేక ఫైల్సు యీ విధంగా మూవ్ అవుతున్నాయి. ఇటువంటి విషయాలలో తొందరపాటు లేకుండా నిదానంగా నిఘావేసి, నిష్పక్షపాతంగా విచారించడానికి ఒక కమిటిని ఏర్పాటు చేయవలసినదిగా కోరుతూ నేను సెలవుతీసుకొంటున్నాను.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :— అధ్యక్షా, ఈ పనికి సంబంధించిన ఛీఫ్ ఇంజనీరు మరణించినట్లుగా తెలుస్తోంది. ఆత్మహత్య చేసుకున్నాడా లేకపోతే యీ కాంట్రాక్టర్సు స్కాట్ విస్కీలో ఎండ్రిన్ కలిపేశారా అనే విచారణను కూడా యీ విచారణతోపాటు చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. ఈ కంట్రాక్టర్సు ఆంధ్ర దేశాన్ని మోనాపలైజ్ చేశారు. ఇందులో మొత్తం మామలు అల్లుళ్లు, అక్కలు, చెల్లెళ్లే ఉన్నారు. నూటికి 10-20 రూపాయలు ఆదాయం వచ్చేటట్లు చేసుకుంటే అర్థం ఉన్నది కాని నూటికి 90 పర్సెంటు ఆదాయం, పది రూపాయలు మాత్రమే పని మీద పెట్టడం- ఇటువంటిది ప్రజలు క్షమించరు. ప్రభుత్వం చూస్తూ ఊరకొని ఉండదు. లాభాల కోసమే ఎవరైనా కాంట్రాక్టు పనులు చేస్తారు. కాని దేశానికి ద్రోహం చేయడానికి యీవిధంగా తయారైతే వీరు క్షమార్హులు కారని మనవి చేస్తున్నాను. రివైజ్డు ఎస్టిమేట్సు కళ్లతో చూడకుండానే టెండర్సు కన్ఫరం చేశారంటే అంతకంటే ఘోరమైన విషయం మరొకటి ఉండబోదు. 224 లక్షలకు పెరిగిందంటే కళ్లు మూసుకొని టెండర్సు ఎప్రూవ్ చేశారని, తరువాత ఎస్టిమేట్సు వచ్చాయని మనవి చేస్తున్నాను. పైగా 22 పర్సెంటు ఎక్సెట్రా రేట్సు ఇచ్చారు. పైగా, బంధువు లందరూ కలిసి నలుగురు టెండర్సు వేస్తే అవి బినామీ టెండర్సు అని తెలిసి కూడా ఎప్రూవ్ చేయడం జరిగింది. అవి మామలు. అల్లుళ్లు, కలిపి వేసిన టెండర్సు బయటి వారువచ్చి టెండరు ఫారం కొనడానికి కూడా విలులేదని ఆదేశించినట్లు స్పష్టంగా తెలిసిన విషయమున్నది. బయటివారు అసలు కొనడానికే వీలు లేదన్నారు. మొనాపలైజు చేసిన యీ నలుగురే ఆనాడు టెండర్సు కొనే పరిస్థితి వచ్చింది. ఈ నలుగురూ కుమ్మక్కు అయినందువల్లనే యీ కథంతా యీవిధంగా నడచిపోయింది. 12 లక్షల ఎడ్వాన్సు యివ్వడం జరిగింది. టైము లిమిట్‌లో పనిచేయకపోతే యింకా ఎక్కువ రేట్సు కూడా యిస్తామని హామి యివ్వడం జరిగింది. ఇది ఘోరమైన విషయం. డిపార్టుమెంటల్ వర్క్‌గా జరిగిన పని యిన్ని చేతులు మారి ప్రభుత్వాన్ని దోపిడి చేసే విధంగా యీ కాంట్రాక్టర్సు తయారై యీ పని చేస్తూ వచ్చారు. నేను యీ సందర్భంలో మూడు ముఖ్యమైన పాయింట్సు మనవి చేస్తూన్నాను. ఇది కాంట్రాక్టర్సు కుమ్మక్కు అయి వెంకటాయపాలెం డీప్ కట్— నాగార్జునసాగర్ లెఫ్టుకెనాల్‌లో రెండుకోట్ల ఎస్టిమేటుది-యిదేపని చేసివున్నారు. ఇప్పుడు ఇక్కడ జరిగిన పనే అక్కడ కూడా జరిగిన విషయం స్పష్టంగా తెలుసు. ఈ కాంట్రాక్టర్సు నాలుగు కంపెనీల పేరుతో ఆంధ్ర ప్రదేశమంతా

వ్యాపించిపోయి దోపిడి చేస్తూన్నారని చెబుతున్నాను. మున్నేరు ఎక్విడక్ట్ విషయంలో కూడా పెద్ద గోల్ మాల్ జరిగింది. దానిని కూడా యిదే కాంట్రాక్టర్సు చేతులలో పెట్టారు. ఎక్కడ కావాలంటే అక్కడ పనులు తీసుకోవడం యీ కాంట్రాక్టర్సుకు క్రొత్త పనులు కావాలంటే వెంటనే ప్రారంభం అవుతాయి. ఇంకోక కంపెని పేరుతో అయినా అందులో వీరే వుంటారని మనవి చేస్తున్నాను. శ్రీశైలంలో పవర్ హౌసుస్ నిర్మాణానికి సరిన్ గారి రాజ్యంలో టెండర్లు పిలిచారు. లోయస్ట్ టెండరు వేసిన వ్యక్తికి ఆ పని ఇచ్చారా అని అడుగుతున్నాను. ఇవ్వలేదు. ఈ నాలుగు కంపెనీలకు సంబంధించిన వ్యక్తికే ఆ టెండరు పోయింది, లోయస్టు టెండరు వేసిన వ్యక్తిని ఉపసంహరించుకోవాలని దబాయించడం కూడా జరిగింది. అంతే కాదు. లోయస్టు టెండరు వేసిన అమాయకుణ్ని వేరే కంట్రాక్టు చేస్తున్న సందర్భంలో రెండు లక్షల రూపాయలు రికవరీ పెట్టడం కూడా జరిగింది. వారితో సహకరించి టెండరు విత్ డ్రా చేసుకోలేదని ఈ విధంగా హరాస్ చేయడం జరిగింది. దేశాన్ని ఈ విధంగా హరించే ప్రయత్నం జరుగుతుంది. గంగోపాధ్యాయగారిని కూడా ఒక ప్రశ్న అడుగవలసిఉంది. వారి కాలంలోనే వెంకటాయపాలెం డీప్ కట్. మూనేరు ఎక్విడక్టు, శ్రీశైలం పవరు హౌను పనులు జరిగాయి. వీటి విషయమై మీరు ఎందుకు ఆక్షేపణ తెలుపలేదు. వి. కె. రావు గారికి కాని శరీన్ గారికి కాని గవర్నరు గారికి కాని ఎందుకు తెలియచేసి చర్య తీసుకోలేదు అనేది వారు సంజాయిషీ చెప్పుకోవలసిన అవసరం ఉంది ఇంత గోల్మాలు జరుగుతుంటే కాబినెటు దృష్టికి గంగోపాధ్యాయ గారు తెచ్చి ఉంటే బాగుండేది. పేరుభొట్లపాలెం డీప్ కట్ విషయంలో కూడా ఎదో జాయింటు సెక్రిటరీ నుంచి నేరుగా వెళ్లిపోతున్నది కదా, తనకై టేబిలుపైన ఫైలు పెట్టినట్లు ఉంటే చూసినట్లు ఉంది కాని ఛీఫ్ సెక్రిటరీ ద్వారా కేబినెట్ దృష్టికి తీసుకురావడంలో నిర్లక్ష్యం చేసినట్లు కనపడుతోంది. వారిని నిందించడం కాదు. అభినందనీయుడు ఇంతవరకు చేసినందుకు. ఇంకా విచారణ జరుపవలసిన అవసరం ఉందని మాత్రం మనవిచేస్తున్నాను. ఈ కంపెనీలకు సంబంధించిన వ్యక్తినే సాగి సూర్యనారాయణరాజు గారు తిరుపతి దేవస్థానం బోర్డు మెంబరుగా వేసారు. అక్కడ గుడిని గోపురాన్ని సమస్తం, చివరకు మంత్రి గారిని కూడా మ్రింగివేస్తారేమో గమనంలో ఉంచుకోవాలని కోరుతూ విరమిస్తున్నాను.

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు (అమలాపురం):—అధ్యక్షా, ప్రప్రథమంగా ఈ ఎనలిటికల్ రిపోర్టును సబ్మిట్ చేసిన సెక్రటరీ గారిని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. కరప్షన్ అనేది ఆల్మోస్ట్ నేషనలైజ్ ఐపోయిన పరిస్థితులలో ఇటువంటి ఎంక్వైరీ విషయంలో ఇంత ఎనలిటికల్ రిపోర్టు ఇచ్చి తన కర్తవ్యాన్ని నిర్వర్తించినందుకు నేను వారిని మెచ్చుకుంటున్నాను. ఈ రిపోర్టులోని మెరిట్, డిమెరిట్స్‌లోనికి నేను పోవడం లేదు. గతంలో కూడా ఇటువంటి ఎంక్వైరీలు జరిగి వాటి రిపోర్టులు మన సభ ముందుకు వచ్చాయి. ఆ ఎంక్వైరీ రిపోర్టులు ఏ చర్య లేకుండా కోల్డ్ స్టోరేజిలో పడడంతో కష్టపడి ఎంక్వైరీ కండక్ట్ చేసిన ఆఫీసర్లకు నిరుత్సాహం కలగడం సహజం. మనం శ్రమపడి ఏమిచేసినా

ప్రయోజనం లేదు. చివరకు జరిగేది ఏమీ ఉండదు అనే నిస్పృహ పూరితమైన వాతావరణం సృష్టించడం గతంలో జరిగింది. ఉదాహరణ చెప్పాలంటే మూడు సంవత్సరాల క్రితం రాఫిల్ ఫండ్ వ్యవహారం సభ ముందుకు వచ్చింది. రాష్ట్రం అంతటా ఎంతో గగ్గోలు అయిపోయింది. 70-80 లక్షల ప్రజల ధనాన్ని మోసం చేసారనే విషయంపై ఒక డి. ఐ. జి చేత ఇంక్వైరీ చేయించడం జరిగింది. ఆ ఫైళ్ళు అన్నీ ప్రోబ్ చేయడానికి లారీ లోడ్ ఉంటాయి దానికి ఒక స్పెషల్ కోర్టు కాన్‌స్టిట్యూట్ చేస్తే తప్ప న్యాయం చేకూరదని అందుకు సుమారు 33 వేల రూపాయలు ఖర్చు అవుతుందని ఆ నాడు రిపోర్టు ఇస్తే ఇదే వేదికపై ఎవరైతే కమిటి వేయించి ఇంక్వైరీ చేయించారో మనమే అబ్బా, 33 వేల ప్రజా ధనం వృధా చేయడమా, అక్కరలేదని చెప్పాం. ఇండియా గవర్నమెంటు ధర్మతేజ విషయంలో ఎంత ఖర్చు చేసిందో ఆలోచించండి. ధర్మతేజ అంటే ప్రపంచంలో షిప్పింగ్ వ్యాపారంలో మన దేశానికి స్థానం కలుగచేసిన వాడు. ఐనప్పటికి ఇన్‌కం టాక్స్ ఎగగొట్టాడని ఇంగ్లండు నుంచి ఎక్స్‌ట్రాడిషన్ కోసం అక్కడ లాయర్లకు ఒకటిన్నర లక్షల రూపాయలు ఇండియా గవర్నమెంటు ఖర్చు చేసింది. అటువంటప్పుడు రాష్ట్రంలో సుమారు 70-80 లక్షల ప్రజా ధనం మోసం జరిగినప్పుడు ఇంక్వైరీ సక్రమంగా జరిపించినట్లయితే ఎవరైనా ఇనిషియేటివ్ తీసుకుని పని చేస్తారు. ఇంక్వైరీ చేసే ఆఫీసరు తన ధర్మం నిర్వర్తించాలంటే అటువంటి ఇన్‌షియేటివ్ ఉన్నప్పుడే చేయగలడు. గోదావరి బ్యారేజి నిర్మాణం అవుతుంది. అందులో అనేకమైన అక్రమాలు జరుగుతున్నాయి వేయవలసిన పాళ్లలో సిమెంటు వేయడం లేదు. ఉండవలసిన క్వాలిటి స్టఫ్ వాడడం లేదు. ఛీప్ స్టఫ్ పెడుతున్నారు. స్టీలు రాడ్స్ వేయవలసిన విధంగా వేయడంలేదు. ఇటువంటి అఫైర్ బైలుదేరినప్పుడు ఇంక్వైరీ చేయించడానికి ఒక డి. ఎస్. పి. సి. ఐ. డి. నుంచి అక్కడ వేయడం జరిగింది. ఆయనను కారణం లేకుండానే. అర్ధరాత్రి ట్రంక్ టెలిఫోన్ మీద ట్రాన్స్‌ఫర్ చేసారు. ఇది అన్యాయమని అనేక అనుమానాలకు దారి తీస్తుందని ఆ నాడే నరసారెడ్డి గారికి చెప్పాను ఇక్కడే ప్రజా ప్రతినిధుల మాటలు ఖాతరు చేయకుండా ఆ నాడు వ్యవహారం చేయడం జరిగింది. ఈ విధంగా జరుగుతుంటే ఇంక్వైరీ ఆఫీసరునకు ఇన్‌షియేటివ్ ఎక్కడ నుంచి వస్తుంది? ఇప్పుడున్న కేసులోని మెరిట్సు డిమెరిట్సు ఏమైనప్పటికి ఖచ్చితంగా ఇంక్వైరీ చేయించవలసిందే. ఒక విషయం ఫ్రాంక్‌గా చెబుతున్నాను వెంగళరావు గారు ముఖ్యమంత్రి ఐనప్పటినుంచి సంక్రాంతి కోడిపుంజు మాదిరి కేరింతలు కొడుతూ కరప్షన్ ఇరాడికేషన్ చేస్తాను అని శపథం చేస్తున్నాను అని ప్రతి చోట చెబుతున్నారు. హోం మంత్రిగా ఉన్నప్పుడు కొంత చేసారు. అప్పుడు మీరు పెట్టిన ముగ్గును తరువాత వచ్చిన వారు చెరిపివేయడం జరిగింది. ఇప్పుడు మీరే ముఖ్యమంత్రి ఐనారు. మీరే రాష్ట్రంలో పేరామౌంట్ అథార్టి ఇప్పుడు. మీరు ముందుకు వచ్చి చేయండి. ప్రజలు చెప్పిన మాటలు చేస్తారా, లేక కోల్డ్ స్టోరేజిలో వేస్తారా అని ఎదురు చూస్తున్నారు. వెంగళరావు గారి పేరు సార్థకం చేసుకుంటారని దీనిని ఒక ఛాలెంజిగా తీసుకుని ఇంక్వైరీ చేయించాలని కోరుతున్నాను.

Sri M. Narayana Reddy :—Mr. Speaker Sir, I think, this is a historic occasion on the official conduct of very high officers and political members of the Cabinet being discussed, perhaps for the first time. The report submitted by the P.W.D. Secretary does not need any further comment because we may not be able to make a stronger comment than the Secretary himself. The only point I would like to mention is that there was an unfortunate delay in taking action, that is the aspect that we have to seriously consider.

An assurance was made by the Hon. Minister and I compliment the Hon. Minister who made this assurance on 8th September, 1972. After going through the records a note was submitted to the Ministry. on 15th November when there was a popular ministry. Having regard to the then circumstances, perhaps it may not have been possible for the ministry to take action but the Adviser's regime for a period of eleven months did not touch it. There was no political interference or influence that could have prevented any action against the persons involved especially the officials. Then, what is the result ? The result is Mr. Rama Iyer, the Financial Adviser retired, the Chief Engineer against whom several charges were laid died and the several ministers who are said to be connected with this case are no more in the office. The only one man left in office is the Joint Secretary. That is how the delay has affected. If any Commission is going to be appointed as suggested by various Members, and I also feel that there is very great need for a Commission-all the facts would come out. Certain facts and interpretations were put by the P.W.D. Secretary. But the motives for taking those decisions have to be really ascertained by a Commission. And how far the Secretary who has been with this Ministry for seven years continuously, he showed a helplessness on his part as the Secretary in the day-to-day functioning that he could not have done anything that would also be looked into-whether he also failed in his duty in drawing the attention of the Chief Minister or the Chief Secretary to certan improper contract and transactions and official actions. So, to ascertain all motives of various persons involved in this case, a Commission is necessary. But, my grievance is that action was not taken in time and the matter was delayed unnecessarily without any decision for a period of fifteen months. Now, this report gives rise to several questions of administrative propriety. I would like to submit one or two things.

One is the functional relationship between the Secretary and the Minister. Whether a Minister of the Cabinet under our system of Government can overlook the Secretary continuously and if he has so overlooked whether the Secretary should not draw the attention of the Chief Minister or the Chief Secretary where the financial implications are involved, where he feels as he has mentioned that several millions of rupees will be lost to the exchequer. Is it not his duty ? If there is no existing provision in the Secretariat Business Rules, then this matter deserves to be examined and looked into by the Council of Ministers.

With regard to the acceptance of tenders. How it has happened, if you will kindly see, this would not have happened inspite of

anybody's interference but for the existing system. Even if we appoint a Commission which would find out the guilt of various persons or otherwise of it, how are you going to prevent. To my mind, this would not have happened if the tenders of this magnitude are not to be processed by single individual. Several officers are involved but every one of them has dealt with it alone based on the note and whenever a decision is taken at various stages only one man dealt with it. Now, what is the present system of accepting the tenders or forwarding it to the Government ? Sir, under the existing rules upto Rs. 5 lakhs for all P. W. D. works and other project works Superintending Engineer is the final authority, if it is within 10% of excess of normal rates. If it is above 10% then the tender has to go to the Government. Even for Rs. 5 lakhs and above in projects, the Chief Engineer can approve any tender whether it is for Rs. 50 lakhs or Rs. 1 crore or Rs. 2 crores if the tender rates are within the range of 10% over and the estimated rates. It is only when the rates are above 10% the matter goes to the Government and also in other two case — i. e., special conditions such as giving of advance with interest or without interest to contractors as was done in the past, in some cases the question of getting of machinery etc., or 25% to make changes as stipulated, in such special conditions it goes to the Government. My submission is in order to prevent we have built in safe-guards to prevent such mal-practices even by the future persons who would deal with such tenders in Nagarjunasagar, Pochampad and various other projects. And what is being done elsewhere ? I would suggest that there must be a tender committee to rely on qualitative decision and qualitative responsibility. The Tender Committee should consist of the Chief Engineer concerned and another Chief Engineer of the Government who has nothing to do with the work or the project - two Chief Enginrs, one concerned and another independent, P. W. D. Secretary and Finance Secretary or Financial Adviser who is also the Additional Secretary of the Finance department. And this Tender Committee must be entrusted to look into the tenders, analyse and then report its decision to the Government. The Chief Minister or the concerned Minister can accept it. If it is below Rs. 50 lakhs the matter should be left to them. This Committee is very much necessary.

Then if you kindly recall on 8th September, 1972 speaking on Irrigation demand I suggested that one Chief Engineer should be made the ex-officio Additional Secretary to the P. W. D. because in the present arrangement one Superintendent Engineer scrutinised the estimates submitted by the Chief Engineer. This is not proper. Some Chief Engineers have submitted representation long ago that a Chief Engineer must also be appointed as ex-officio Secretary so that he may look into the estimates and tenders and other things submitted by the Chief Engineer. That also should be done.

The other one is about the rising costs. This I spoke a few days ago on Supplementary demands, that the rising cost of Rs. 86 crores and odd on Nagarjunasagar to 350 crores of rupees and the

42 crores Pochampad Project going up to Rs. 140 crores in the Sixth Plan; this increase is not due to rise in the cost alone. I said there was some thing else which should also be looked into. How that could be avoided, I suggested. If any commission is appointed to go into this transaction we may kn w the facts. I would also suggest that all the exiitsng work above Rs. 50 lakhs should also be looked into the order to see that the propriety of allocation of amount as well as the existing rates are proper or not. Merely one case is not enough. There are several cases of pending work which are Rs. 50 lakhs and above. They should also be looked into. If the Commission is entrusted with that job, it is all right. Otherwise, a Special Committee or a technical body on behalf of the Govern nent can also look into this matter· Thank you.

శ్రీ కె. లక్ష్మణ బాపూజీ (భువనగిరి) :—అధ్యక్షా మహాశయా, ఈ సమస్య చాలా గంభీరంగా ఉన్నట్లు అందరూ గుర్తిస్తున్నారు. అయితే యిటువంటి విషయాలలో బేసిక్‌గానే అసలు జరుగకుండా తీసుకోవలసినటువంటి కొన్ని పునాది చర్యలు గవర్నమెంటు ఆలోచించాలని నేను అభిప్రాయపడుతున్నాను. పి.డబ్ల్యూ.డి. కార్పొరేషన్ అనేఒక బేసిస్ పైన ఆలోచన జరుగుతూఉంది. భారతదేశస్థాయిలో స్టేట్ స్థాయిలో కూడా గమనించడంజరిగింది. కాంట్రాక్టు సిస్టం లేకుండా చేయాలి. కార్పొరేటు బాడీ డిపార్టుమెంటల్‌గా ఎగ్జిక్యూటు చేయాలి. అందులో పీస్-మీల్ వర్కు చిన్న చిన్న పనులు మాత్రం లేబరు కాంట్రాక్టు మేస్త్రిరుగా పని యివ్వడానికి అవకాశం ఉంటుందని తద్వారా కష్టం చేసేటటువంటి కార్మికులకు కూలి కూడా ఎక్కువ గిడుతుంది దోపిడిదారులైన కంట్రాక్టర్ను దోపిడి చేసే అవకాశం తగ్గిపోతుందని దాని పైన ప్రభుత్వ వైఖరి ఏమిటో యింతవరకు ఏమి ఆలోచన చేస్తున్నారో క్లారిఫై చేస్తే బాగుంటుందని అభిప్రాయపడుతున్నాను. తరువాత అఖిల భారత స్థాయిలో అంగీకరించినటువంటి రెండు యినిస్టిట్యూషన్సు క్రియేటు చేయాలని అన్నారు. లోక్‌పాల్, లోక్ ఆయుక్త, మన ఆంధ్ర ప్రదేశ్‌లో ఏ స్టేజిలో ఉందో నాకు మాత్రం తెలియదు.

ఒకవేళ అస్థిత్వములో లేకపోతే తొందరగా ఆ ఇన్‌స్టిట్యూషన్‌ని రూపొందించే కార్యక్రమము పెట్టుకొని, నామ మాత్రముగా కాకుండా ఎఫెక్టివ్‌గా, యాక్టివ్‌గా పనిచేయడానికి వీలుగావుండేటట్లు ఆ ఇన్‌స్టిట్యూషన్‌ని అస్థిత్వములోకి తీసుకొనిరావడం చాలా ఉచితమని అభిప్రాయపడుతున్నాను. ఇటువంటివి వేరే జరిగినవని శ్రీనివాసుల రెడ్డిగారు సభ దృష్టికి తీసుకువచ్చారు. పెద్ద మొత్తాల పైన ఖర్చు పెట్టేచోట, ఆదాయము వచ్చే డిపార్టుమెంట్సులో పెద్ద మొత్తము పైననే కరప్షన్ వుందనేది అందరికి తెలిసిన విషయమే. దానిని అరికట్టడానికి స్పెషల్ మెజర్స్ ఏమి తీసుకొంటున్నారు. ముఖ్యమంత్రిగారు చేస్తున్న ప్రకటనల వల్ల ఈ కరప్షన్‌ని ఆపగలరనే ఆశ ప్రజలకు కొంత కలిగినది. దీనిని ఆపడానికి ప్రత్యేక చర్యలు ఏమి తీసుకొంటారనేది ఇంకా బయటపడలేదు. ముఖ్యమైన డిపార్టుమెంట్సులో అయినా కరప్షన్‌ని ఆపడానికి గవర్నమెంటు చర్య తీసుకోవడం

అవసరం. దానిమీద తొందరగా నిర్ణయము చేసి ప్రజలకు తెలిసేటట్లు చేయగలరని ఆశిస్తున్నాను. ధన్యవాదాలు.

Sri C.V.K.Rao:—Mr.Speaker, Sir, this report is prepared on 15th November, 1972. I am surprised why the Advisers regime has not taken urgent action. No doubt this was pointed out by the opposition in the last Budget Session. As a result of this, the entire thing, a very large scale of corruption is involved according to this report that has been made known. Why is it that the advisers regime failed to discharge their duties? It is good that it has come before this House. Now what is the decision of the Cabinet on that when this has come before this House, surely the Government should have gone in to the matter quickly and should have taken necessary disciplinary action and prosecuted the guilty. Why the Cabinet has not taken it ? Perhaps, the Chief Minister would like to tell us. The Secretary, P.W.D. charged the Government, Now, I would like to know about the five charges levelled which read like this:—

"(1) The decision to start all works on the right and left canals requiring more than three seasons and above for completion irrespecttive of the funds position. The decision was taken in June 1971 inspite of advice to the contrary by me and the Secratay, Planning;

(2) The decision to consider tender proposals without making sure about the availability of funds was bound to result in the same handicaps which help up this work in the past;

(3) The decision to give the work on contract on the basis of the first tender call, when there was no revised estimate available and when the rates were very high-much higher than even the extra claims put in by the previous contractors in March-June, 1971;"

Here, Sir, the previous contractor is related to the new contractor.

"(4) The decision to make advance to the tune of Rs. 12 lakhs to the contractors;

(5) The decision to allow 5 per cent extra rates to the contractors for the work down beyond the expiry of the agreement period".

So, these are the decisions which have violated the norms of decency, morality and legal provisions. So the Government was responsible for these things. When it was put against the Cabinet and the Minister in charge of this it is not an easy matter. What is the Government going to do in this matter? What is the action you want to take against the persons responsible in embezzling Rs. 12 lakhs and persons responsible who have got monies to the tune of 25 percent extra price? This is the crux of the problem. The Secretary further remarked:

"Even after the file came back from the Minister (Irrigation) with his orders, approving the proposal for the calling of tenders, the Joint Secretary, did not put the case to the Secretary, P. W. D. even though he knew that this was an important case involving an

expenditure of more than Rupees one crore". It is an expenditure involving more than Rs. 1 crore out of which Rs. 12 lakhs embezzlement is there and also higher rate of contract is given by 25 extra. On this, I would demand that the Government without any haste. before the next Session begins. Sir, place this matter before the Central Bureau of Investigation. I can not permit that this State Government itself should undertake this. If the Cabinet meets immediately and decide on this after going into the entire matter, it is all right. I suggest that the matter must be handed over to the Central Bureau of Investigation. A decision should be placed on the table of the House by the next Session itself.

It is good that this matter has come before the House at the first meeting. The Cabinet is serious about taking action on this thing. I am surprised to know that there are some persons from Treasury Benches still who would like to shield the guilty. When a Secretary has brought before the House a serious matter, in all seriousness with all good faith, we should pin-point. So, there are still blacksheep in this House who would like that this matter should not be dealt with as seriously as it should be. I would appeal to all of them that it is time that they would take up this matter with all seriousness and try to book the guilty. We are making a new chapter. I would request the Chief Minister, without any hesitation, without any delay, that the matter should be dealt with on highest priority. Thank you, Sir.

Sri J. Vengala Rao :-While answering the Legislative Assembly question regarding the execution of the Perubhotlapalem deep cut, Nagarjunasagar Right Canal, the then Minister for Irrigation, Sri P. Narasa Reddy gave an assurance in the House that the matter would be enquired into by the Secretary, P. W. D. and that a report would be placed before the House. In pursuance of this, the note prepared by the Secretary, P. W D. after study of the relevant files, was placed on the Table of the House on 2nd February 1974. It was therefore decided that there should be a discussion on the matter to-day, the 5th February 1974. I have listened to the speeches of the Honourable Members and I have given consideration to the views expressed by them. There is apparently a general feeling that there should be a judicial enquiry in to the matter. In view of this, I beg leave of the House to announce in the House that the Government have decided to set up a Commission of Enquiry consisting of a High Court Judge to go into this matter. A notification appointing the Commission will issue shortly. In view of the above it would not be proper to have any further discussion on the subject at this stage. As required by the commission of Enquiry Act 1952, the report of Commission will be placed before the House and the members will have an opportunity of discussing the matter at that time.

శ్రీ వంకా సత్యనారాయణ :—ముఖ్య మంత్రిగారు ఈ ప్రకటన చేసిన తరువాత నేను ఇతర విషయాలు చెప్పను. సెక్రటరి గారి రిపోర్టు ప్రకారం

మొత్తం నాలుగు కంపెనీలు మొత్తం డిపార్టుమెంటును పట్టుకున్నాయి కాబట్టి పి. డబ్ల్యు. డి. కోడ్ ప్రకారం అధిక లాభాలు సంపాదించేవారిని బ్లాక్ లిస్ట్‌లో చేర్చాలని వుంది కాబట్టి వాటిని చేర్చడానికి చర్యలు తీసుకున్నారా లేకపోతే ఇక తీసుకుంటారా?

శ్రీ జె. వెంగళరావు :—చూస్తాను.

శ్రీ కోన ప్రభాకరరావు (బాపట్ల) :—ఎంక్వయిరి కమీషన్‌కు టెరమ్స్ ఆఫ్ రిఫరెన్స్ ఇచ్చేటప్పుడు ఒక యాస్పెక్ట్ ముఖ్యమంత్రిగారు మనస్సులో పెట్టుకోవాలి. 1967-68, 68-69, 69-70 ఈ మూడు సంవత్సరాలు రైట్ కెనాల్ క్రింద మూడు, నాలుగు, మూడున్నర కోట్లు ఫండ్స్ వుండగా దీనికి కావలసిన ఏడున్నర లక్షలు ఎందుకు కేటాయించలేక పోయారు? అది చేసి వుంటే ఇది గవర్నమెంటుకు వచ్చేది కాదు కదా. దానికి కారణం కూడా విచారణ చేయించాలి.

శ్రీ వి. శ్రీకృష్ణ :—70 మైళ్ళ అవతల వుంది.

## STATISTICS FOR THE MEETINGS OF THE ASSEMBLY FROM 19TH JANUARY TO 5TH FEBRUARY, 1974.

| | | | |
|---|---|---|---|
| 1. | No. of days for which the Assembly sat | .. | 13 |
| 2. | No. of hours for which the Assembly worked | .. | 71 Hrs& 40 Mts. |
| 3. | No. of Starred Questions answered orally | .. | 165 |
| 4. | No. of Starred Questions pending in Government prior to President's Rule for which answers have been received and placed on the Table of the House. | .. | 284 |
| 5. | No. of Questions for which written answers were Placed on the Table of the House. | .. | 492 |
| 6. | No. of Short Notice Questions answered | . | 13 |
| 7. | No. of Supplementaries | .. | 938 |
| 8. | No. of speeches made by Ministers | .. | 100 |
| 9. | No. of speeches made by Members | .. | 476 |
| 10. | No. of Notices under Rule 341 admitted | .. | 12 |
| 11. | No. of Call attention notices admitted and statements made by Ministers | .. | 60 |
| 12. | No. of Bills passed | .. | 10 |

13. Composition of the House as on 5-2-1974

| | | |
|---|---|---|
| Congress | .. | 214 |
| Socialist Democratic Front | .. | 11 |
| Communist Party of India | .. | 8 |
| Andhra Pradesh Progressive Democrats | .. | 8 |
| Progressive Front | .. | 7 |
| Peoples Democrats | .. | 6 |
| Majlis Ittehad-ul-Muslimeen | .. | 2 |
| Communist Party of India (Marxist) | .. | 1 |
| Republican Party of India | .. | 1 |
| Swatantra-Telengana Praja Samithi Front | .. | 1 |
| Independents (including one nominated) | .. | 21 |
| Vacant | .. | 8 |
| Total | .. | 288 |

Mr. Speaker :—Now (5.15 p. m.) the House stands adjourned sine die.